ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ : fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
15-11-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 285, పేజీలు : 12 వెల : 6.50

## సొంత పార్టీ నుంచే రిషి సునాక్‌కు సవాళ్లు
9లో

## మధ్యప్రదేశ్‌లో 150 సీట్లు ఖాయం: రాహుల్

# బాలల ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

## ప్రతి అంగన్‌వాడీ కేంద్రానికి ఫస్ట్‌ఎయిడ్ కిట్
## సమగ్రశిశు అభివృద్ధి సేవాపథకం అమలు
## చిన్నారులకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన సిఎం జగన్



**విజయవాడ,నవంబరు14, ప్రభాతవార్తప్రతినిధి:** బాలలకు సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించడం,మంచి విద్య,వైద్యం,పోషకవిలువలతో కూడిన ఆహారాన్ని అందించడం కీలక లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందని సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు.ప్రతి అంగన్‌వాడీ కేంద్రానికి ఫస్ట్ ఎయిడ్ కిట్ అందిస్తున్నామని తెలిపారు. పిల్లల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు.గ్రామీణ స్థాయిలో గ్రంథాలయ వ్యవస్థలో అత్యంత ఆధునీకమార్పులు తీసుకుని వస్తున్నట్లు తెలిపారు.బాలల దినోత్సవం,58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా సీఎం జగన్ "ఎక్స్"(ట్వీటరు)వేదికగాను.సీఎంవో నుంచి విడుదల చేసిన ప్రకటనల్లోను శుభాకాంక్షలు తెలిపారు.చదువు,విలువలు ఇవే పిల్లలకు మనం ఇచ్చే గొప్ప ఆస్తి, సమాజ వికాసానికి వారే పట్టుకొమ్ములు, ప్రేమ, స్నేహం, సమభావంతో పిల్లలు ఎదగాలన్నారు. చిన్నారులందరికి బాలల దినోత్సవ శుభాకాంక్షలని సీఎం జగన్ ట్విటరు వేదికగా తెలిపారు.రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు ఇంటర్నెట్ సదుపాయం కల్పించనున్నట్లు సీఎం తెలిపారు.బాలల భవితవ్యం దృష్టిలో ఉంచుకుని అనేక సంస్కరణలు తీసుకుని వచ్చామన్నారు.బాలలల్లో ఆరోగ్య సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరిస్తున్నామన్నారు,వారిలో రక్తహీనత,ఇతర సమస్యల పరిష్కరించే దిశలో అంగన్‌వాడీల ద్వారా పోషకాహారం అందిస్తున్నామన్నారు.బాలలలో కంటి సమస్యలను పరిష్కరించడానికి కంటివెలుగు కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామన్నారు. చిన్నారులకు స్వల్ప ఆరోగ్యం,ఆటల సందరాభ్భల్లో చిన్నగాయాలు పడితే వారికి తక్షణ వైద్యసేవలు అందించే విధంగా సమగ్రశిశు అభివృద్ధి సేవాపథకం పరిధిలో రాష్ట్రంలోని 55,607 అంగన్ వాడీ కేంద్రాలకు ప్రాథమికచికిత్సను అందించే కిట్స్ పంపించామ ≫2

# టిడిపికి సిఐడి నోటీసులు

## 18లోగా పార్టీ ఖాతాల వివరాలు అందజేయాలని సూచన

**విజయవాడ,నవంబరు14,ప్రభాతవార్తప్రతినిధి:** స్కిల్ స్కామ్ కేసులో తెలుగుదేశం పార్టీకి ఏపీ సీఐడీ నోటీసులను జారీ చేసింది.పార్టీకి సంబంధించిన ఖాతాల వివరాలను ఈ నెల 18వ తేదిలోపుగా తమకు అందజేయాలని ఈ నోటీసుల్లో స్పష్టం చేసింది.తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి సీఐడీ కానిస్టేబుల్ వెళ్ళి కార్యాలయ కార్యదర్శి అశోక్‌బాబుకు ఈ నోటీసులు అందించారు.చంద్రబాబు స్కిల్‌స్కామ్ కేసులో కీలక నిందితునిగా ఉన్నారు.ఆయన ఈ స్కామ్‌లో నిధులను డొల్ల కంపెనీలతో పాటు,టీడీపీ ఖాతాకు జమచేయించినట్లు సీఐడీ ఆరోపిస్తోంది.ఇందుకు సంబంధించి స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో జమ అయిన నగదు వివరాలను తెలిపాలని సీఐడీ టీడీపీని కోరింది.సిఐడీ అధికారుల పార్టీ ఖాతాలకు జమ అయిన నగదు వివరాలు తెలపాలంటూ తమ వేధిస్తున్నారంటూ టీడీపీ ఇప్పటికే హైకోర్టు ను ఆశ్రయించింది.అయితే ఇంకా విచారణ పరిధికి రాలేదు.ఈ క్రమంలో సీఐడీ టీడీపీకి నోటీసులు అందజేసింది.స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబు మరి కొంత మందిపై ఆర్థిక నేరం ఆపాదించిబడింది.ఈ కేసులో 52 రోజుల పాటు చంద్రబాబు రిమాండ్‌లో ఉన్నారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యకారణాలతో మధ్యంతర బెయిల్‌పై బయటకు వచ్చారు.

ఈ బెయిల్ ఈ నెల 24 నాటికి ముగియనున్నది.ఈ క్రమంలో కేసుకు సంబంధించి టీడీపీకి కొన్ని నిధులు అందినట్లు సీఐడీ ఆరోపించింది. నేడు నోటీసులు ఇచ్చింది.

## రేపటి నుంచి రాష్ట్రంలో
# కులగణన ఆరంభం


### 5 గ్రామ, వార్డు సచివాలయాల్లో పైలట్ ప్రాతిపదికన మొదలు: మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ

**విశాఖపట్నం,నవంబర్ 14, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి తన దార్శనీకతతో ఒక మహత్తరమైన నిర్ణయానికి శ్రీకారం చుట్టారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రేపటి నుంచి సమగ్ర కులగణన కార్యక్రమం చేపట్టనుంది. దీనికి సంబంధించి ఈనెల మూడో తేదీనే కేబినెట్ సమావేశంలో మంత్రిమండలి కులగణనకు ఆమోదం తెలిపిందని మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల నిరుపేదలకు సామాజిక , సాధికారతా సురక్షనుకల్పించడమే లక్ష్యంగా సమగ్రకుల గణనకార్యక్రమాన్ని చేపడుతున్నాం.

**వెనుకబాటు వర్గాల గుర్తింపునకు ఆస్కారం:** రాష్ట్రంలో దాదాపు 139 బిసి కులాల ఆకాంక్షలు నెరవేరడానికి ఈ కార్యక్రమం దోహదపడుతోంది. సమగ్ర కుల గణన ద్వారా ఈ రాష్ట్రంలో అనేక వెనుకబాటు వర్గాల్ని గుర్తించే ఆస్కారం లభిస్తోంది అనెల 15న రాష్ట్రంలో తొలుత 5 గ్రామ వార్డు సచివాలయల పరిధిలో పైలెట్ ప్రాతిపదికన ఈ కార్యక్రమాన్ని చేపట్టి, నిర్వహణ, విధానపరమైన అంశాలను క్రోడీకరించి రాష్ట్రమంతటా ఈ బృహత్తర కార్యక్రమాన్ని అమలుచేస్తామన్నారు. కుల గణనకు సంబంధించి వివిధ కుల సంఘాలు హాజరుకానున్నాయి.ఆయా ప్రాంతాల కులాల స్థితిగతులు, వారు క్షేత్రస్థాయిలో అనుభవిస్తున్న సామాజిక అంశాలపై కులసంఘాల ప్రతినిధుల సూచనలను స్వీకరిస్తారు.

**వెనుకబాటు కులాలకు ప్రాధాన్యత కల్పించే దిశగా:** రాష్ట్రంలో వెనుకబడిన తరగతులుఎస్సీ,ఎస్టీ, మైనార్టీ వర్గాలతోపాటు అన్ని వర్గాల్లోని పేదలకు విద్య, సంక్షేమం, నివాసం వంటి అంశాల్లో ప్రాధాన్యత కల్పించే దిశగా గౌరవ ముఖ్యమంత్రి జగన్ కులగణన ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. గత ఏప్రిల్ 11వ తేదీన మహాత్మాజ్యోతిభా పూలేజయంతి సందర్భంగా 139 బిసికులలతో పాటు ఎస్సీ,ఎస్టీ, బిసి, మైనార్టీవర్గాలు, ఉన్నత వర్గాల్లో పేదరికంలో మగ్గుతున్న కులాలను గుర్తించి వారి సంక్షేమం, అభ్యున్నతి ప్రణాళికల రూపకల్పన చేపట్టేందుకు కులగణన బాధ్యతలను బిసిమంత్రిగా నాకు అప్పగించారని మంత్రి అన్నారు. ఈ కుల గణన ప్రక్రియ ఈనెల 15 నుండిపవిత్రమైన కార్తీక మాసంలో సమున్నత ఆశయంతో ప్రారంభిస్తున్నాము.

**నోడల్ అధికారులుగా జాయింట్‌కలెక్టర్లు:** ఈ కార్యక్రమానికి సీనియర్ ఐఎఎస్ అధికారిగా ఉన్న ప్రణాళిక శాఖ కార్యదర్శి ఆధ్వర్యంలో బిసి, సోషల్, మైనార్టీ, ఎస్టీ వెల్ఫేర్‌శాఖతోపాటు సచివాలయ వ్యవస్థ ప్రిన్సిపల్ సెక్రటరీలు ఇందులో భాగస్వాములను చేసామన్నారు. అధేవిధంగా ఇప్పటికే బీహార్ రాష్ట్రంలో జరిగిన కులగణన పరిశీలించేందుకు ప్రత్యేక అధికారుల బృందాన్ని ≫2



మంగళవారం మీడియా సమావేశంలో జగనన్న విద్యాకానుక కిట్‌లనుచూపుతున్న నాదెండ్ల మనోహర్

## 'జగనన్న విద్యాకానుక'లో
# రూ.120 కోట్ల అవినీతి

### ఢిల్లీలో తీగలాగితే ఎపిలో డొంక కదులుతోంది..

### బడిపిల్లలకు నాణ్యతలేని బూట్లు, బ్యాగులు ఇచ్చి మోసం: జనసేన పిఎసి చైర్మన్ నాదెండ్ల

**అమరావతి, నవంబర్ 14, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో వైఎస్సార్సీ పాలనలో జరుగుతున్న అవినీతి అంతా ఇంతా కాదని, పైకి అంతా పారదర్శకం అంటూ ప్రచారం చేసుకుని, లోలోపల మాత్రం వేలకోట్లను వైఎస్సార్సీ నేతలు జేబులో వేసుకుంటున్నారని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. ఏశాఖలో చూసినా వేల కోట్ల ప్రజాధనాన్ని పోటీపడి మరీ వైఎస్సార్సీ నేతలు ఎలా కాజేస్తున్నారో జనసేన లెక్కలు, ఆధారాలతో సహాయ బయటపెడుతుందన్నారు. ముందుగా చెప్పినట్టుగా నవంబర్ 14 నుంచి ప్రతిరోజు ప్రభుత్వంలో జరిగిన అవినీతి పాపాలను మీడియా సమక్షంలో ప్రజల ముందు బయటపెడతామని చెప్పామని అందులో భాగంగా తొలిరోజైన మంగళవారం విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు 'జగనన్న విద్యాకానుక' పేరుతో జరిగిన భారీ అవినీతిని, దోపిడీని బయటపెడుతున్నామని మనోహర్ వెల్లడించారు. మంగళవారం ఇక్కడి జనసేన కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. వైఎస్సార్సీ ప్రభుత్వం వచ్చిన దగ్గర నుంచి పేద పిల్లలకు జగనన్న విద్యాకానుక పేరుతో ప్రతి యేడాది ≫2

G20

మోదీ ప్రభుత్వం యొక్క హామీ
హక్కు ఉన్న సర్వ జనావళికి సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందించే గ్యారంటీ
గౌ॥ ప్రధాని నరేంద్ర మోదీచే
జెండా ఊపి ప్రారంభ సందర్భం
వికాస భారత సంకల్ప యాత్ర
పతాక స్థాయిలో ప్రభుత్వ పథకాలను పూర్తిగా అందించే గ్యారంటీ
దైవం బిర్సాముండా పవిత్ర భూమి నుండి
యావద్భారత దేశంలో ప్రతీ గ్రామం, ప్రతీ జిల్లాకు అన్ని పథకాల ప్రయోజనాలు చేరేటట్లుగా ప్రభుత్వ సత్వర చొరవ
ఇవి కూడా పి.ఎమ్.కిసాన్ 15వ వాయిదాగా రూ.18,000 కోట్లు బదిలీ
8 కోట్ల కంటే ఎక్కువ రైతులకు 15వ వాయిదా అందించడం | గత 14 వాయిదాలలో రూ.2.61 లక్షల కోట్లు బదిలీ
రూ.7,200 కోట్లు అభివృద్ధి ప్రాజెక్టులు జార్ఖండ్‌కు కానుకగా అందుతున్నాయి
ప్రారంభోత్సవం / జాతికి అంకితం
- జార్ఖండ్‌లో రైల్వేల యొక్క 100% విద్యుదీకరణ
రైళ్లు వేగంగా కదలిక, కార్బన్ కాలుష్యం తగ్గింపు
- హటియా-పక్రా, తల్గారియా-బొకారో మరియు జరన్గడిహ్-పత్రాటు సెక్షన్‌లకు డ్యూయల్ గేజింగ్
వందేభారత్ వంటి హైస్పీడ్ రైళ్ల రన్నింగ్, సాధ్యం చేయడానికి వీలుగా
- IIM రాంచీకి శాశ్వితంగా క్యాంపస్. IIT మరియు IIM, ధనబాద్‌కు విద్యార్థి వసతి గృహాలు
పరిసరాలలో యువత వారి నైపుణ్యాభివృద్ధికి సువర్ణ అవకాశాలు
- బొకారోలో పెట్రోలియం, ఆయిల్ మరియు లూబ్రికేంట్ (POL) డిపో
శంకుస్థాపన చేసే శుభారంభం
- NH-133 యొక్క మహాగామా-హన్సదీహా సెక్షన్‌కు నాలుగు-లేనింగ్
బాహల్ వంటి గిరిజన ప్రాంతాల యొక్క అభివృద్ధి మరియు ఖనిజాలను వేగవంతగా చేర్చే సదుపాయం
- NH-114A యొక్క బసుకినాథ్-డియోఘర్ సెక్షన్- యొక్క నాలుగు-లేనింగ్
బసుకినాథ్ మరియు బైద్యనాథ్ థామ్‌లను చేరడం మరింత సులువు అవుతుంది
- KDH పూర్ణధి బొగ్గు హ్యాండ్లింగ్ ప్లాంట్
బొగ్గు లోడింగ్ మరియు బొగ్గు రవాణా సామర్థ్యం పెంపుదల
- IIT రాంచీకి విద్యా సంబంధిత మరియు పాలనా వ్యవహారాలకు కొత్త భవనం
కుంతి, జార్ఖండ్, 15 నవంబరు ఉ॥ 11:15 గం॥
#HamaraSankalpViksitBharat
యాత్రను గురించిన మరింత సమాచారానికి QR కోడ్ స్కాన్ చేయండి
DD న్యూస్‌పై లైవ్ కార్యక్రమం వీక్షించండి
CBC 01101/13/0009/2324



మంగళవారం బాలలదినోత్సవం సందర్భంగా రాష్ట్రపతిభవన్‌లో పిల్లలతో ముచ్చటిస్తున్న రాష్ట్రపతి ముర్ము

# రేపటి నుంచి రాష్ట్రంలో కులగణన ఆరంభం

≫ పంపి అక్కడ పరిస్థితులపై సేకరించిన ఒక నివేదికను పరిగణలోకి తీసుకున్నామన్నారు. రేపటి నుంచి జాయింట్‌కలెక్టర్లు నోడల్ అధికారులుగా వ్యవహరిస్తు ఈనెల 15,16 తేదీల్లో అన్ని జిల్లా కేంద్రాల్లో వివిధ కులాలకు చెందిన పెద్దలు, మేధావులు, కుల సంఘాల ప్రతినిధులు, సంఘాల నేతలు, ప్రతినిధుల నుండి సలహాలు, సూచనలు స్వీకరిస్తారు. వీటిని కులగణన కార్యక్రమంలో పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుందన్నారు.

**ఐదు చోట్ల ప్రాంతీయ సదస్సులు:** కుల గణన కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఐదు చోట్ల ప్రాంతీయ సదస్సులు నిర్వహిస్తున్నాము. ఈనెల 17వతేదీన రాజమహేంద్రవరం, కర్నూలులో 20వ తేదీన విశాఖపట్నం, విజయవాడలో , 24వ తేదీన తిరుపతిలో ఈ సదస్సులు జరుగుతాయన్నారు.

**సామాజిక న్యాయానికి చిరునామాగా ఎపి:** రాష్ట్రప్రభుత్వం ఇప్పటికే అమలుచేస్తున్న నవరత్నాల ప్రాధాన్యతా కార్యక్రమాలతో పేదలకు ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహనరెడ్డి భాంధవుడిగా నిలిచారన్నారు. ప్రస్తుతం చేపట్టిన కులగణన సమాచారంతో రాష్ట్రంలోని ఎసీ ్స, ఎస్టీ, బిసి, మైనార్టీ వర్గాలతోపాటు ఉన్నత వర్గాల్లోని పేదరికం అనుభవిస్తున్న కులాలకు కూడా సంక్షేమ ఫలాలను అందించేందుకు వీలుకానుంది. అన్ని కులాల సమతా స్థాయిని సాధించి, సామాజిక న్యాయానికి ఆంధ్రప్రదేశ్ చిరునామాగా నిలువబోతుంది. బిసి సంక్షేమ మంత్రిగా నేను, గౌరవ ముఖ్యమంత్రి జగన్ ఆశయసాధనలో ఆయన వెంట నడుస్తూ ఇలాంటి మహత్తరమైన చారిత్రాత్మక ఘట్టంలో పాల్గొనడం తన అదృష్టం అన్నారు. సమగ్ర కులగణన కార్యక్రమంలో అన్ని కులాల, వర్గాల ప్రజలు చైతన్యవంతంగా పాల్గొని ఆదర్శసమసమాజ సాధనలో భాగస్వాములు కావాలని మనవి చేసుకుంటున్నానని మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ తెలిపారు.

## వ్యవసాయ వృద్ధిరేటులో దేశంలోనే ఆరవ స్థానంలో ఎపి : ఎంపీ విజయసాయి రెడ్డి

**విశాఖపట్నం, నవంబర్ 14, ప్రభాతవార్త ప్రతినిధి:** చంద్రబాబు పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం -6.5శాతం ప్రతికూల వ్యవసాయాభివృద్ధి రేటు నమోదు చేస్తే జగన్ మోహన్ రెడ్డి పాలనలో 8.2 శాతం పెరుగుదల నమోదు చేసిందని రాజ్యసభ సభ్యులు వి.విజయసాయి రెడ్డి చెప్పారు. ఈ మేరకు మంగళవారం సోషల్ మీడియా వేదికగా ఆయన పలు అంశాలను ప్రస్తావించారు. చంద్రబాబు హయాంలో 2018-19 సంవత్సరంలో వ్యవసాయ వృద్ధిరేటులో దేశంలో 27వ స్థానంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం 2012-22 లో సీఎం జగన్ పాలనలో ఏకంగా ఆరవ స్థానానికి ఏగబాకిందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జగన్ ఎందుకు కావాలన్న ప్రశ్నకు ఇదో సమాధానమన్నారు. కరువడేట 145వ పోలింగ్ బూత్ లో బీజేపీకి పడిన ఆరు ఓట్లలో ఆపోట్ల అధ్యక్షురాలు పురందేశ్వరి ఓటు ఉందా అన్న అనుమానం వ్యక్తమవుతోందన్నారు. ఆమె పార్టీకి చెందని అభ్యర్థికి ఓటు వేయలేదేమోనని అనిపిస్తోందన్నారు. బావ పక్షాన పక్షపాతికావడంతో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ఆమెకు కంటగింపు అయిపోయిందన్నారు.బీజేపీ లాంటి సిద్ధాంతం ఉన్న పార్టీలో సిద్ధాంతాలు గాలికొదిలేసి ఆమె ఎన్ని రోజులు ఉంటారని ప్రశ్నించారు.గట్టిగా మాట్లాడితే తన ఓటు అక్కడ లేదని, వైజాగ్‌లోనే ,రాజంపేటలోనో ఉండిపోయిందని అబద్దాలు చెప్పి తప్పించుకోగల నేర్పరి పురందేశ్వరి అని అన్నారు. బాలలే దేశానికి భవిష్యత్తు అని విజయసాయి రెడ్డి అన్నారు. విద్యార్థులు నమోదు శాతం పెంచారన్నారు. బలమైన ఆహారం అందిస్తున్నారని, లెర్నింగ్ మెథడ్స్ బలోపేతం చేయడంతోపాటు అనేక చర్యలు చేపట్టారని ఆయన తెలిపారు.

# బాలల ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

≫ న్నారు.వీటిలో గతంలో అందించిన ఫస్ట్ కిట్స్‌లో కంటే అధి కంగా మందులుంటాయి. కొద్దిపాటి జలుబు, చిన్నపాటి అనా రోగ్యాలు గమనిస్తే కిట్‌లో మందులు అందిస్తారు.ఈ కిట్లో పారా సిటమాల్ సిరప్, ఐరన్ ట్యాబెట్లు, ఆయోడిన్, సిల్వర్ సల్ఫాడైజిన్, క్లోరో ఫినరామిన్, మాలియాట్, పురాకోలిడిన్, హ్యాండ్ శానిటైజరు, రోలర్ బ్యాండేజీ, నియోమైసిన్ ఆయింట్మెంట్, కాటన్, సిప్రో ఫ్లాక్సిన్ చుక్కల మందు,బెంజాయిల్ బెంజోయేట్‌తో పాటు ఇతర సిరపలు కొన్ని ఉంటాయి. వీటన్నింటిని ఎఎన్ ఎంలు,ఆశావర్కరులు పర్యవేక్షణలో పిల్లల ఆరోగ్యస్థితిని బట్టి అందిస్తారు. అత్యంత ఖరీదైన విద్య ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా లభిస్తోందన్నారు. ఏ కార్పొరేట్ పాఠశాలల్లోను లేని సదుపాయాలు ప్రభుత్వ స్కూళ్లలోకి అందుబాటులోకి వస్తాయని తెలిపారు.ప్రతి పాఠశాలల్లో అన్ని తరగతుల్లో డిజిటల్ పద్ధతిలో విద్యాబోధన కోసం టీవీలు ఏర్పాటు చేస్తామన్నారు.దశల వారిగా అన్ని పాఠశాలల తరగతి గదుల్లో డిజిటల్ స్క్రీన్‌లు అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు. నాడు,నేడు కింద పనులు పూర్తి చేసుకున్న స్కూళ్ళలో నిర్వహణ వచ్చే ఏడాది విద్యాకానుక ఏప్రిల్ నాటికి అందించాలన్నారు.8వ తరగతి విద్యార్థులకు ట్యాబులు అందిస్తామన్నారు.విద్యార్థులకు ట్యాబులను వెంటనే ప్రోక్యూర్ చేసేలా చర్యలు తీసుకోవా లన్నారు.పాఠశాలల నిర్వహణకు ఒక ప్రత్యేక అధికారికి బాధ్యతలు అప్పగిస్తామన్నారు. ఇవి సత్ఫలితాలు సాధించే దిశలో ఉపాధ్యాయులను సేవలను అందిపుచ్చుకోవాలన్నారు. మన ప్రభుత్వ పాఠశాలల్లో గమనిస్తే ఉపాధ్యాయుల్లో ఉన్నత విద్యావంతులున్నారన్నారు. వారి సేవలను సరిగ్గా వినియోగించుకుంటే నాణ్యమై విద్యను సాధించగలమన్నారు.నూతన విద్యా విధానానికి అనుగుణంగా పాఠశాలల మ్యాపింగ్ పూర్తి కావాలన్నారు.ఎస్ఈఆర్‌టీ నిబంధనలకు అనుగుణంగా ప్రధానో పాధ్యాయులు తరచు సమావేశాలు నిర్వహించకుండా నెలకు ఒక్కటి మాత్రమే ఏర్పాటు చేయాలని ఆదేశించారు.విద్యార్థుల సంఖ్యను అనుసరించి ఉపాధ్యాయ నిష్పత్తిఉండాలన్నారు.పాఠ్యంశాల వారిగా ఉపాధ్యాయుల బోధన ఉండే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.వచ్చే విద్యా సంవత్సరం నాటికి నూతన విద్యా విధానం అమలులోకి రావాలన్నారు.నాడు,నేడు కార్యక్రమం ద్వారా ఇంత డబ్బు ఖర్చు పెట్టిన తరువాత నిర్వాహణ బాగుండాలన్నారు.అలా లేకుంటే మళ్ళీ పరిస్థతి మొదటికి వస్తోందన్నారు.

పాఠశాలల నిర్వాహణ విషయంలో ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు,విదా ్యక మిటీలు శ్రద్ధ చూపించాలన్నారు.పాఠశాలల నిర్వాహణ కీలక బాధ్యత కావాలన్నారు. పాఠశాలల్లో ఎటువంటి మరమ్మత్తులు వచ్చినా, ఏదైనా సమస్యలు వచి ్చనా వెంటనే పరిష్కరించుకోవడానికి కంటిజెన్సీ ఫండ్‌ను ఏర్పాటు చేసుకోవాలన్నారు.ప్రతి పాఠశాలల్లోను విధిగా ఈ ఫండ్ ఉండాలన్నారు.దీనిపై ఎస్ఓపీలను తయారు చేసుకోవాలన్నారు.నూతన విద్యావిధానం అమలుపై అన్ని రకాలుగా సిద్ధం కావాలని,ఆ దిశగా అడుగులు ముందుకేయాలన్నారు,పాఠ్యపుస్తకాల ముద్రణ నాణ్యతను పెంచడంతో పాటు,కనీసం మూడో తరగతి నుంచి పాఠ్యంశాల వారిగా ఉపాధ్యాయులు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సీబీఎస్ఈ అఫిలియేషన్‌పై ముఖ్యమంత్రి జగన్‌కు అధికారులు వివరించారు,ముందుగా 1000 స్కూల్స్‌ను అఫిలియేషన్ ఉండేలా చర్యలు తీసుకోవాలని,ఐసీఎస్ ఈ అఫిలియేషన్ మీద కుడా దృష్టి పెట్టాలని అధికారులకు సీఎం సూచించారు.ప్రభుత్వం పూర్వప్రాథమిక విద్య,ప్రాథమిక విదా ్యస్థాయి నుంచే విద్యతో పాటు సామాజిక అవగాహన కలిగించే దిశలో పాఠ్య ప్రణాళికను రూపొందించి విద్యను అందించేందుకు కార్యచరణను చేపట్టిందన్నారు. వైఎస్సా ఆర్ ప్రీప్రైమరీ(పూర్వప్రాథమిక). ప్రైమరీ(ప్రాథమిక) స్కూల్స్ ద్వారా చిన్నతనం నుంచే విద్యార్థుల్లో తెలుగుతో పాటుగా ఆంగ్ల పరిజ్ఞానం వృద్ధి చెందాల్సి న అవసరం ఉందని సీఎం జగన్ అన్నారు. పీపీ-1,పీపీ-2, ప్రిపరేటరీ,1వ తరగతి,2వ తరగతి ఫౌండేషన్ స్కూళ్ళు, స్థానిక ప్రాథమిక పాఠశాలల్లో,దీనికి అనుకుని ఉన్న అంగన్‌వాడీ కేంద్రాన్ని విలీనం చేస్తున్నారు.ఆ విధంగా ఫౌండేషన్ స్కూళ్ళను ప్రారంభిస్తు న్నామన్నారు.నూతన విద్యావిధానం వల్ల ఉపాధ్యాయులకు, పిల్లలకు మేలు కలుగుతుందనే విషయాన్ని గుర్తించాలని ఆయా సందర్భాల్లో సీఎం జగన్ అధికారులతో ప్రస్తావించడంతో పాటుగా ఎప్పటికప్పుడు అధికారుల నుంచి ఫీడ్ బ్యాక్‌ను నివేదికల రూపంలో తీసుకుంటున్నారు. గ్రంథాలయాలను డిజిటలైజెషన్ చేయడంతో పాటు ఇంటర్నెట్ సదుపాయాన్ని కల్పిస్తున్నామన్నారు. బాలలు సంక్షేమం కోసం భారత తొలి ప్రధాని తన జన్మదినాన్ని చిల్డ్రన్స్ డేగా నిర్వహించాలని నిర్ణయించారన్నారు. ఆయన జయంతి సందర్భంగాను సీఎం జగన్ నివాళిని అర్పించారు.



పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా
మంగళవారం న్యూఢిల్లీలోని శాంతివనం వద్ద నివాళులర్పిస్తున్న సోనియా గాంధీ, ఖర్గే

# రూ.120 కోట్ల అవినీతి

≫ పాఠశాలల ఆరంభ సమయంలో బూట్లు, యూనిఫామ్, బ్యాగ్ వంటి వస్తువలుతో కూడిన ఓ కిట్‌ను ఇస్తున్నామని ఓస్కీమ్‌ను మొదలు పెట్టారన్నారు. దీని వల్ల పిల్లలు క్రమం తప్పకుండా స్కూలుకువస్తారని,ప్రైవేటుస్కూళ్లకుధీటుగా 'విద్యాకానుక' వస్తువులు ఉపయోగపడతాయని చెప్పారని పేర్కొన్నారు.తీరా ఆపథకంలో ప్రాథమిక అంచనామేరకు రూ.120కోట్ల స్కామ్‌కు పాల్పడ్డారని ఆరోపించారు.

**యూపీ, ఢిల్లీలో ఇడీ దాడులతో..** తాజాగా ఈడీ కేసు నమోదుచేసిందని, ఈ పథకానికి సంబంధించి బూట్లు, బ్యాగులు సరఫరా చేస్తున్న 5 కంపెనీలపై ఇటీవల ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఢిల్లీతో సహా ఇతరచోట్ల దాడులు జరిపినట్టు తెలిపారు. ప్రాథమిక అంచనా ప్రకారం రూ.120 కోట్ల మేర అవకతవకలు గుర్తించారన్నారు. దీనిపై కేసు నమోదు చేసి, ఈడీ దర్యాప్తు చేస్తోందని నాదెండ్ల వివరించారు. ఢిల్లీలో తీగ లాగితే ఏపిలో దాని డొంక కదులుతోందని వ్యాఖ్యానించారు.. ఉత్తరాంధ్ర నుంచి తాడేపల్లి వరకు ఆడొంకలో ఉన్నవారి జాబితా ఇడీ వద్ద ఉందన్నారు. పిల్లలకు నాసిరకం బూట్లు, చిరిగిపోయిన బ్యాగులు సరఫరా చేయటమే కాకుండా, కమీషన్ల కక్కుర్తితో నాసిరకం సామగ్రిని పేద విద్యార్థులకు అందించారని నాదెండ్ల పేర్కొన్నారు. పేద విద్యార్థులను గ్లోబల్ సిటిజన్స్‌గా మారుస్తామని చెబుతున్న జగన్ మామయ్య పేదల విద్యార్థుల ముసుగులో వందలాది కోట్లు ఎలా కొల్లగొడుతున్నారో బయట పడిందన్నారు. ఎడమకాలికి మూడో నెంబర్, కుడికాలుకి అయిదో నెంబర్ బూట్లు ఇచ్చారని, ఇదీ జగన్ చిత్తశుద్ధి అని నాదెండ్ల ఎద్దేవా చేశారు.

**5కంపెనీలు.. రూ.2,400 కోట్లు:** వైఎస్సార్సీ ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి అమలు చేసిన 'జగనన్న విద్యా కానుక' టెండర్లలో 5 కంపెనీలు మాత్రమే ఎపుడూ పాల్గొనేవని, ఈ 5 కంపెనీలు ఢిల్లీ, ఉత్తం ప్రదేశ్‌కు చెందిన కంపెనీలుగా చెప్పారు. మొత్తం 4ఏళ్ల పాలనలో రూ.2400 కోట్ల టెండర్లును ఈ 5 కంపెనీలు సిండికేట్‌గా మారి కొట్టేశాయన్నారు. ఇంకెవరు టెండరు ప్రక్రియలోకి రాకుండా వీరు చూసుకునేవారని అన్నారు. దీనికి ప్రభుత్వం వత్తాసు పలికిందన్నారు. ఇపుడు ఈ కంపెనీలపైనే ఈడీ దాడులు చేసిందన్నారు. రూ.120 కోట్లు దారి మళ్లినట్టు గుర్తించిందని నాదెండ్ల తెలిపారు. మొత్తం రూ.2400 కోట్లను వస్తువుల కొనుగోళ్ల కోసం ఖర్చుచేశారని, రాష్ట్రవ్యాప్తంగా 42 లక్షల మంది విద్యార్థుల కోసం కొనుగోళ్ల ఆర్డరు ఇచ్చారన్నారు. వాస్తవంగా ఆంధ్రప్రదేశ్‌లోని ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నది 35 లక్షల మంది విద్యార్థులే అని, మరి మిగిలిన ఆర్డర్లు ఎవరి కోసం పెట్టినట్టు అనేది ప్రశ్నార్థకంగా ఉందన్నారు.క్వాలిటీకంట్రోల్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో క్వాలిటీవాల్ అని ఏర్పాటు చేశామని అధికారులు చెబుతున్నారని, అసలు ఏంటి క్వాలిటీ వాల్ అని ఆరాతీస్తే.. కొత్తగా తీసుకొచ్చిన 'విద్యా కానుక' వస్తువలును ఓగోడపై ఉంచి నాణ్యతచూపిస్తారట అని దీనివల్ల అన్నీ వస్తువులు బాగున్నాయని అని విద్యార్థులుఅనుకోవాలన్నారు.గోడపైన ఉన్నసామగ్రిని చూపించి విద్యార్థులను మోసం చేశారని అన్నారు.

**ఆధారాలతో సహా మాట్లాడుతున్నాం:సిఎం స్పందించాలి:** మేం ప్రభుత్వం మీద బురద జల్లేందుకో, విమర్శలకోసమో మాట్లాడటం లేదని, వైకాపా ప్రభుత్వ హయాంలో జరుగుతున్న అవినీతి తతంగాన్ని లెక్కలతో, ఆధారాలతో బయటపెడుతున్నామని నాదెండ్ల పేర్కొన్నారు.దాదాపు అన్నిశాఖల్లోనూ ఆకాశమంత అవినీతి దాగుందని, పాల వెల్లువ, ఐబీ విధానం, టోఫెల్ మీద మేం మాట్లాడిన ప్రతిమాటకు కట్టుబడిఉన్నామని మనోహర్ స్పష్టం చేశారు.క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లి జరుగుతున్న అవినీతి భాగోతాన్ని బయటపెడతామని సవాల్ కూడా చేశామని నాదెండ్ల మనోహర్ అన్నారు.

పారదర్శకతలో వైకాపా ప్రభుత్వం ముందు ఉందనిచెప్పుకునే సిఎం దీనిపై స్పందించి, విచారణకు ఆదేశించాలని నాదెండ్ల మనోహర్ డిమాండ్ చేశారు. పేదల పిల్లలకు మామయ్య పేరుతో కళ్లకు గంతలు కట్టి చేస్తున్న అవినీతి తతంగాలను ప్రజలకు వివరించాలన్నదే మా ఉద్దేశ్యమన్నారు. కచ్చితంగా జనసేన కార్యాలయం సాక్షిగా రోజుకో అవినీతి బండారం బయటపెడతామన్నారు. సమావేశంలో పార్టీ ప్రధాన కార్యదర ఇశ బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, ఉమ్మడి గుంటూరు,కృష్ణా జిల్లాల పార్టీ అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, బండ్రెడ్డి రామకృష్ణ, విజయవాడ, గుంటూరు నగరాల పార్టీ అధ్యక్షులు పోతిన వెంకట మహేష్, నేరెళ్ల సురేష్, పార్టీ నేతలు చిల్లపల్లి శ్రీనివాసరావు, డి.వరప్రసాద్, అక్కల రామ్మోహనరావు, అమ్మిశెట్టి వాసు, వఢ్రాణం మార్కండేయబాబు, బేతపూడి విజయ్ శేఖర్ తదితరులున్నారు.

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:14/11/23

| DAY - SINGAM SERIES Dr No:213 | DAY - KUIL SERIES Dr No:213 |
|---|---|
| 1st Prize Rs.100000/- 269249 | 1st Prize Rs.100000/- 925781 |
| 2nd Prize Rs.7000/- 41113 | 2nd Prize Rs.7000/- 13025 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00985 09695 09811 36266 43007 | 18524 21088 32326 42668 62779 |
| 52139 68181 79539 82696 98599 | 66650 69796 78426 96943 98550 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2086 2904 3106 4516 4832 6038 6421 | 0918 4174 4708 4743 6931 7103 8616 |
| 7386 7455 8182 | 8810 9077 9807 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1482 3175 3249 3655 4267 4573 5531 | 0754 0997 1825 3982 6718 7911 8042 |
| 6972 6981 8065 | 8112 8442 8468 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0137 1266 2895 5111 6533 7945 8969 | 0188 1833 3293 4335 5970 7344 9055 |
| 0297 1584 2928 5264 6926 7964 9073 | 0192 1910 3349 4344 6003 7383 9191 |
| 0358 1661 3220 5412 7011 8032 9115 | 0268 2032 3550 4567 6091 7456 9237 |
| 0369 1852 3240 5416 7098 8154 9214 | 0356 2046 3576 4575 6225 7512 9370 |
| 0402 1894 3312 5498 7162 8212 9343 | 0516 2267 3601 4623 6268 7679 9471 |
| 0455 1969 3410 5523 7166 8247 9408 | 0528 2286 3636 4897 6390 7899 9536 |
| 0475 2093 3443 5642 7267 8266 9595 | 0573 2382 3862 4939 6412 7980 9656 |
| 0555 2120 3449 5686 7271 8313 9720 | 0591 2447 3949 4963 6567 8130 9775 |
| 0725 2196 3803 5882 7286 8348 9963 | 0719 2543 4035 5041 6703 8559 9795 |
| 0756 2229 4076 5916 7310 8359 9995 | 0776 2669 4048 5559 6756 8671 9924 |
| 0775 2230 4406 6077 7364 8421 | 0939 2689 4070 5714 6796 8780 |
| 0778 2363 4449 6153 7436 8566 | 1154 2695 4072 5746 6904 8803 |
| 0807 2468 4463 6219 7530 8669 | 1182 2702 4086 5756 7113 8848 |
| 0950 2482 4663 6357 7536 8828 | 1642 2769 4220 5796 7257 8899 |
| 1132 2776 4712 6414 7543 8919 | 1761 3019 4295 5879 7339 9004 |

ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:14/11/23

| DAY - ROSA SERIES Dr No:213 | DAY - DEAR SERIES Dr No:213 |
|---|---|
| 1st Prize Rs.100000/- 195137 | 1st Prize Rs.100000/- 386792 |
| 2nd Prize Rs.7000/- 61315 | 2nd Prize Rs.7000/- 51061 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 02137 06787 10002 11896 26887 | 18731 19862 27903 33520 38628 |
| 46358 84905 94126 99372 99877 | 47979 55955 88140 91005 95965 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0418 0957 1670 4499 6678 6949 7108 | 0233 1438 2572 3870 5857 5973 6684 |
| 7629 8424 9900 | 8250 8640 9960 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0003 0755 1147 1685 1911 2616 3676 | 0249 0732 1217 1446 2991 4860 6604 |
| 6896 7659 8167 | 7189 7931 9987 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0025 1919 3363 4917 6171 7386 8888 | 0034 1965 3455 4682 6182 7617 9263 |
| 0460 2024 3424 4924 6203 7420 8968 | 0175 2000 3674 4690 6202 7657 9287 |
| 0568 2075 3447 5054 6213 7559 9097 | 0187 2081 3782 4764 6232 8376 9305 |
| 0846 2107 3533 5216 6370 7696 9453 | 0428 2104 3807 5031 6235 8389 9355 |
| 0905 2174 3566 5245 6389 7761 9610 | 0560 2279 3833 5348 6252 8455 9461 |
| 1039 2371 3904 5263 6400 7860 9780 | 0644 2463 3988 5491 6302 8556 9474 |
| 1048 2435 3959 5275 6423 7994 9794 | 1218 2563 3992 5529 6310 8615 9523 |
| 1157 2670 4009 5387 6477 8274 9797 | 1229 2570 4133 5535 6366 8739 9745 |
| 1181 2727 4032 5606 6797 8309 9902 | 1439 2695 4162 5677 6681 8770 9755 |
| 1221 2755 4133 5629 6911 8374 9906 | 1620 2820 4214 5696 6884 8792 9878 |
| 1259 2801 4368 5850 6988 8399 | 1628 2844 4224 5702 7055 8853 |
| 1414 3096 4387 5878 7079 8401 | 1645 3067 4352 5745 7155 8886 |
| 1635 3182 4482 5951 7144 8703 | 1649 3115 4438 5919 7257 9037 |
| 1641 3314 4622 6036 7283 8799 | 1772 3237 4454 5978 7325 9168 |
| 1664 3337 4770 6134 7286 8839 | 1801 3391 4557 6070 7434 9255 |

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:14/11/23

| DAY - THANGAM SERIES Dr No:213 | DAY - VAIRAM SERIES Dr No:72 |
|---|---|
| 1st Prize Rs.100000/- 436344 | 1st Prize Rs.50000/- 574876 |
| 2nd Prize Rs.7000/- 76344 | 2nd Prize Rs.7000/- 01040 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 11141 31090 38912 41463 73516 | 05605 23010 42924 54932 64718 |
| 75297 87012 91437 93846 95891 | 89044 90859 95487 96735 98191 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0183 3276 3447 3655 4156 4559 7288 | 0526 1761 1953 5765 6509 6663 7339 |
| 7762 8317 8922 | 8168 8768 9368 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0635 2208 2716 3668 4184 6441 7264 | 0832 1605 4074 4571 4620 5997 6469 |
| 8032 8396 8670 | 7265 8867 9669 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0194 1321 2839 4991 5880 7099 8894 | 0037 1689 3797 5480 6861 8106 9197 |
| 0366 1399 3018 5110 6014 7246 9006 | 0296 1804 3822 5544 6968 8285 9240 |
| 0521 1489 3261 5159 6072 7413 9048 | 0326 2114 3840 5584 6976 8324 9280 |
| 0554 1615 3564 5164 6075 7493 9070 | 0359 2118 3876 5590 7367 8338 9369 |
| 0618 1804 3568 5264 6184 7520 9244 | 0405 2229 3879 5764 7420 8496 9721 |
| 0739 1835 3856 5284 6401 7757 9286 | 0541 2545 4069 5810 7477 8506 9841 |
| 0789 1864 3949 5296 6405 7904 9427 | 0627 2659 4362 6114 7561 8539 9863 |
| 0859 1913 4136 5403 6452 8025 9438 | 0891 2666 4572 6169 7598 8550 9892 |
| 0870 1964 4253 5429 6525 8286 9677 | 0948 3183 4953 6233 7723 8594 9912 |
| 1010 1976 4391 5435 6654 8292 9865 | 0974 3217 5000 6241 7824 8665 9974 |
| 1015 2199 4527 5467 6846 8543 | 1039 3250 5009 6274 7829 8742 |
| 1046 2486 4540 5520 6877 8652 | 1071 3277 5019 6640 7846 8822 |
| 1080 2603 4646 5527 6982 8702 | 1115 3345 5156 6711 7887 8860 |
| 1119 2621 4659 5530 7024 8761 | 1119 3686 5300 6749 7892 8949 |
| 1184 2737 4784 5646 7091 8800 | 1549 3727 5465 6831 8073 8995 |

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:14/11/23

| DAY - NALLANERAM SERIES Dr No:213 | DAY - MANI SERIES Dr No:72 |
|---|---|
| 1st Prize Rs.50000/- 198638 | 1st Prize Rs.50000/- 139359 |
| 2nd Prize Rs.7000/- 13198 | 2nd Prize Rs.7000/- 72861 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 04815 15111 39071 58481 59268 | 22623 23420 33615 34698 66413 |
| 73417 75060 85590 90278 96634 | 66645 68463 82768 91613 93590 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0087 0464 1998 3711 3812 5778 6153 | 1884 3340 4899 6363 6424 7205 8330 |
| 6389 6422 9962 | 8810 9086 9590 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0835 1662 3806 4018 5671 7426 8754 | 0568 1847 2849 3487 3760 4753 7116 |
| 8921 9768 9994 | 7297 8103 8589 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0057 1418 2990 4336 5576 6520 8669 | 0028 1653 3131 4504 5527 6865 9278 |
| 0225 1428 3028 4481 5643 6573 8678 | 0209 1726 3180 4604 5537 7193 9313 |
| 0302 1728 3095 4487 5678 6651 8757 | 0467 1833 3248 4732 5549 7722 9399 |
| 0332 1736 3112 4547 5746 6799 9388 | 0515 2073 3440 4756 5591 7779 9430 |
| 0435 2013 3125 4551 5915 7147 9449 | 0598 2096 3507 4759 5704 7798 9494 |
| 0445 2042 3350 4589 5998 7160 9666 | 0613 2151 3735 4995 5773 8210 9561 |
| 0473 2172 3432 4773 6007 7268 9678 | 0649 2164 3816 5086 5862 8473 9645 |
| 0750 2244 3536 4916 6067 7316 9884 | 0651 2347 4070 5122 6128 8480 9807 |
| 0774 2425 3629 4949 6116 7434 9946 | 0696 2385 4099 5137 6163 8556 9897 |
| 0808 2440 3773 5081 6189 7912 9997 | 0983 2477 4102 5305 6197 8609 9962 |
| 0947 2503 3985 5208 6320 7959 | 0989 2481 4132 5333 6207 8891 |
| 1001 2751 4134 5231 6432 7967 | 1164 2526 4320 5354 6224 8941 |
| 1082 2753 4140 5341 6467 8103 | 1215 2571 4333 5364 6452 8944 |
| 1341 2862 4159 5513 6473 8191 | 1230 3014 4443 5486 6767 9045 |
| 1348 2902 4259 5528 6513 8391 | 1584 3120 4469 5499 6838 9117 |

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:14/11/23

| DAY - KUMARAN SERIES Dr No:213 | DAY - VISHNU SERIES Dr No:213 |
|---|---|
| 1st Prize Rs.50000/- 427491 | 1st Prize Rs.50000/- 637374 |
| 2nd Prize Rs.7000/- 75534 | 2nd Prize Rs.7000/- 45939 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 13043 13861 17100 18601 21303 | 00641 03917 06988 25129 44570 |
| 39080 41416 62837 65181 99456 | 45192 72347 80890 83720 88851 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0037 0533 1220 2024 4700 5800 7377 | 0545 1323 2879 3457 5111 5804 5856 |
| 7571 7932 9112 | 7754 8291 9245 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0641 2600 3036 3105 3559 4081 4667 | 1869 4980 5035 6220 6415 7013 8320 |
| 5431 6512 7981 | 8351 9271 9407 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0179 1229 2948 4572 6156 7892 9297 | 0210 1779 4126 5886 7077 8073 9405 |
| 0183 1294 2985 4658 6379 7898 9307 | 0250 1817 4158 6017 7154 8095 9437 |
| 0338 1451 3122 4704 6390 7984 9321 | 0282 1852 4215 6038 7163 8150 9587 |
| 0508 1490 3124 5046 6639 8238 9360 | 0383 2151 4228 6072 7281 8251 9607 |
| 0510 1531 3492 5116 6659 8444 9484 | 0482 2438 4297 6192 7578 8453 9622 |
| 0525 1670 3508 5124 6662 8486 9564 | 0537 2485 4756 6315 7626 8460 9702 |
| 0598 1755 3572 5228 6900 8661 9822 | 0593 2720 4890 6355 7659 8522 9803 |
| 0668 1828 3778 5426 6910 8694 9896 | 0688 2869 4954 6440 7692 8559 9831 |
| 0746 1996 4159 5485 6988 8818 9916 | 0692 2924 5178 6494 7779 8615 9869 |
| 0821 2138 4213 5796 7326 8826 9930 | 0829 3140 5372 6507 7829 8998 9933 |
| 0890 2151 4285 5918 7386 8977 | 1032 3321 5583 6556 7851 9072 |
| 0966 2318 4298 5946 7489 9075 | 1083 3394 5594 6592 7931 9101 |
| 1008 2560 4311 5997 7502 9121 | 1130 3603 5616 6847 7972 9169 |
| 1206 2672 4378 6001 7536 9173 | 1153 3786 5719 6900 7978 9199 |
| 1213 2890 4546 6125 7589 9249 | 1197 4112 5754 6975 8034 9281 |

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:14/11/23

| SWARNALAXMI SERIES Dr No:213 | DAY - LION SERIES Dr No:72 |
|---|---|
| 1st Prize Rs.50000/- 929749 | 1st Prize Rs.50000/- 863942 |
| 2nd Prize Rs.7000/- 31726 | 2nd Prize Rs.7000/- 52999 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 14886 24343 39689 46567 46947 | 15328 24697 34470 43999 54356 |
| 51385 67890 75869 83550 95788 | 61547 75738 89354 89412 94573 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0371 0803 2779 2835 4757 4854 7218 | 0014 2330 2988 3767 5144 5284 7416 |
| 7982 8316 8432 | 7752 8628 9980 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0532 1150 3737 4934 8360 8421 8512 | 0027 0752 2125 2409 2755 2963 3609 |
| 9325 9685 9974 | 4136 7939 8629 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0043 1357 3210 4187 6297 7489 9230 | 0029 1516 2623 3815 4735 6537 8521 |
| 0164 1388 3420 4229 6362 7563 9233 | 0041 1539 2652 3953 4946 6830 8667 |
| 0214 1883 3522 4774 6364 7614 9468 | 0107 1700 2801 3990 4997 6858 8829 |
| 0241 1885 3633 4966 6385 7669 9593 | 0153 1780 2881 4033 5164 7176 9329 |
| 0258 2044 3678 5386 6462 7766 9787 | 0281 1786 2952 4080 5205 7180 9399 |
| 0319 2103 3684 5479 6522 8194 9817 | 0303 1797 3137 4092 5261 7257 9730 |
| 0373 2127 3859 5537 6573 8267 9915 | 0493 1852 3225 4187 5270 7356 9750 |
| 0402 2290 3874 5546 6738 8535 9945 | 0529 1898 3291 4246 5300 7392 9819 |
| 0423 2308 3879 5570 6813 8588 9954 | 0732 2001 3337 4255 5321 7434 9835 |
| 0549 2446 4025 5836 6823 8593 9955 | 0740 2054 3390 4312 5431 7555 9943 |
| 0701 2521 4036 5958 7043 8695 | 0877 2232 3502 4327 5680 7685 |
| 0995 2735 4092 6004 7224 8828 | 1234 2283 3622 4397 5719 7860 |
| 1217 2911 4105 6111 7288 8905 | 1427 2332 3641 4469 6216 8121 |
| 1263 3013 4116 6115 7456 9090 | 1468 2542 3690 4478 6256 8128 |
| 1274 3201 4173 6202 7481 9219 | 1492 2610 3758 4534 6265 8273 |

## బంగాళా ఖాతంలో ఉపరితల ఆవర్తనం రెండు రోజుల పాటు వానలు

**విజయవాడ,నవంబరు14,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో రాగాల రెండు రోజుల పాటు మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయి.ఈ వర్షాలు యకోస్తాంధ్ర,రాయలసీమ ప్రాంతాల్లో కురుస్తాయని వాతావరణశాఖ తెలిపింది. మంగళవారం రాష్ట్రంలో అక్కడక్కడ చిన్నపాటి వానలు కురిసాయి.బంగాళా ఖాతంలో దక్షిణ అండమాన్ ప్రాంతంలో ఉపరితల ఆవర్తనం ఏర్పడింది. విజయవాడ(అమరావతి) వాతావరణ కేంద్రం అధికారులు ఈ విషయాన్ని ఒక ప్రకటన ద్వారా వెల్లడించారు.ఈ ఉపరితల ఆవర్తన ప్రభావంతో ఆగ్నేయ బంగాళా ఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని తెలిపారు.ఇది పశ్చిమ మధ్య బంగాళా ఖాతంలో ఈ నెల 16 నాటికి వాయుగుండంగా బలపడనుందని తెలిపారు.నైరుతి బంగాళా ఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం కొనసాగుతుందన్నారు.దీని వల్ల నేడు,రేపు దక్షిణ,కోస్తా,రాయలసీమలోని కొన్ని ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు,.పలుచోట్ల తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందన్నారు.ఈ రోజు సాయంత్రానికకి శ్రీపొట్టి శ్రీరాములు,నెల్లూరు, తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు.నేడు రాష్ట్రంలో అక్కడక్కడ మధ్యాహ్న సమయంలో ఆకాశ మేఘావృతంగా మారి,జల్లు వానలు కురిసాయి.

## 'ఆరోగ్యశ్రీ' బకాయిలు వెంటనే విడుదల చేయండి: లోకేష్ విజ్ఞప్తి

**అమరావతి, నవంబర్ 14, ప్రభాతవార్త ప్రతినిధి:** ' ఆరోగ్యశ్రీ' నెట్‌వర్క్ హాస్పిటల్స్‌కు గత 6 నెలలుగా జగన్ సర్కారు రూ.1000 కోట్ల బకాయిలు పెట్టినందున ఈనెల 27వ తేదీ నుంచి వైద్యసేవలు నిలిపివేస్తామని ఎపి స్పెషాలిటీ హాస్పిటల్స్ అసోసియేసన్ ప్రభుత్వానికి లేఖ రాయటం రాష్ట్రంలో నెలకొన్న దుస్థితికి అద్దంపడుతోందని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొనానరు.. కరోనా విపత్తు సమయంలో సాక్షాస్తూ సిఎం సొంత జిల్లా కడపలో ఆరోగ్యశ్రీ కింద వైద్యసేవలు అందించబడవని బోర్డులు పెట్టినపుడే జగన్‌రెడ్డి పనితనం ఏంటో రాష్ట్రప్రజలకు అర్థమైందన్నారు. చేతగాని పాలనతో ఖజానాను దివాళా తీయించిన సిఎం ముఖం చూసి కాంట్రాక్టర్లు పారారుకావటం చూశామన్నారు.. స్కూలు పిల్లలకు ఇంటర్నల్ ఎగ్జామ్స్ నిర్వహించటానికి పేపర్లకు దిక్కులేక వాట్సాప్‌లో ప్రశ్నాపత్రాలను పంపించిన విచిత్రమైన పరిస్థితిని కూడా చూశామన్నారు. నాలుగున్నరేళ్లుగా అస్తవ్యస్థమైన ఆర్థిక విధానాలతో ట్రిపుల్ ఎప్లస్‌గా ఉన్న రాష్ట్ర పరపతిని ట్రిపుల్ బిప్లస్‌కు దిగజార్చారని పేర్కొన్నారు. ఇపుడు ఆరోగ్యశ్రీ పథకానికి నిధులు కేటాయిం చకుండా లక్షలాది నిరుపేదల ప్రాణాలతో చెలగాట మాడుతున్నారని లోకేష్ విమర్శించారు. నెట్‌వర్క్ ఆసుపత్రులకు చెల్లించాల్సి న బకాయిలను తక్షణమే విడుదల చేసి పేదలకు ఆరోగ్యశ్రీ సేవలు కొన సాగేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తున్నానని లోకేష్ ప్రకటన చేశారు.

## రైతుల ఖాతాల్లో నేటి నుంచి 'పిఎం కిసాన్' డబ్బు జార్ఖండ్‌లో విడుదల చేయనున్న ప్రధాని మోడీ

**హైదరాబాద్, నవంబరు 14 ప్రభాతవార్త:** రైతులకు పెట్టుబడి సహాయం కోసం అందిస్తున్న ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి (పిఎం కిసాన్ ) పథకం డబ్బులు బుధవారం నుంచి రైతుల ఖాతాల్లో జమకానున్నాయి. 15 వ విడత కింద అర్హులైన దాదాపు 8 కోట్ల మంది రైతులకు రూ. 2 వేలు కేంద్ర ప్రభుత్వం జమ చేస్తుంది. ఝూర్కండ్‌లోని ఖుంటిలో జరిగే బుధవారం ఉదయం 11.30 గంటలకు జరిగే ఒక కార్యక్రమంలో ప్రధాన మంత్రి నరేంద్రమోడీ నిధులు విడుదల చేస్తారు.

## పెన్షన్ విధాన నిర్ణయం రాష్ట్ర ప్రభుత్వానిదే

### ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్,జస్టిస్ రావు రఘునందన్‌రావు ధర్మాసనం స్పష్టీకరణ

**విజయవాడ,నవంబరు14,ప్రభాతవార్తప్రతినిధి:** కుటుంబంలో బహుళ పెన్షన్లు చెల్లింపు విషయంలో ఏపీ ప్రభుత్వ నిబంధనలను సవాల్ చేస్తూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని(పీఎల్‌సీ)ను ఏపీ హైకోర్టు కొట్టివేసింది.హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, న్యాయమూర్తి జస్టిస్ రావు రఘునందన్‌రావు ధర్మాసనం ఈ అంశానికి సంబంధించి తీర్పును వెలువరించింది. రాష్ట్ర ప్రభుత్వం వైఎస్సార్ పెన్షన్ పేరిట వృద్ధులకు సామాజిక పెన్షన్‌నుఅందజేస్తోంది.ఇందుకు సంబంధించి 2019 డిసెంబర్‌లో జీవో 174 జారీ చేసింది. కుటుంబంలో బహుళ పెన్షన్లు చెల్లింపు విషయంలో కొన్నినిబంధనలను తీసుకుని వచ్చింది.ఈ విధానాలను సవాల్ చేస్తూ తాండవ యోగేష్ 2022లో హైకోర్టులో సవాల్ చేసారు.హైకోర్టు ఆదేశాలను అనుసరించి పంచాయతీరాజ్,గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శి,సెర్ప్ సీఈవో.గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శిలను కౌంటర్ దాఖలు చేయాలని హైకోర్టు ఆదేశించింది,.ఈ పిటిషన్‌పై విచారించిన ధర్మాసనం పేదరిక నిర్మూలన కోసం ప్రభుత్వం అందజేస్తున్న పెన్షన్లు వ్యవహారం పూర్తిగా ప్రభుత్వ ఆర్థికపరమని విధాన నిర్ణయం వ్యాఖ్యానించింది. పిటిషన్‌ను కొట్టివేసింది.

## వారం - వర్జ్యం

తేది : 15-11-2023, బుధవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
కార్తీక మాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్లపక్షం
విదియ మ.1.47, జ్యేష్ఠ రా.3.00
వ.ఉ.8.54-10.29
దు.ఉ.11.29-12.14
శుభసమయం ఉ.6.00-6.40,
స్వాతి కార్తె
రాహుకాలం మ.12.00-1.30 వరకు

## వార్తాఫలం

**మేషం:** ప్రశాంతమైన మనస్సుతో ఆలోచించి విషయాలను అవగతం చేసుకోవడం మంచిది.

**వృషభం:** మంచి ఆశయంతో నూతన కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. సంతాన పురోభివృద్ధి బాగుంటుంది.

**మిథునం:** అగ్రిమెంట్స్ వాయిదా పడతాయి. నూతన బాధ్యతలను స్వీకరించవలసి వస్తుంది.

**కర్కాటకం:** వృత్తి, ఉద్యోగాల పరంగా బాధ్యతలను సక్రమంగా నిర్వహించగలుగుతారు.

**సింహం:** న్యాయ వ్యవహారాలు, కోర్టు తీర్పులు అనుకూలంగా ఉంటాయి. రుణాలు తీరుస్తారు.

**కన్య:** మీ ఆలోచనలు మెరుగ్గా, చురుగ్గా ఉంటాయి. అవకాశవాదులతోటి జాగ్రత్తగా మెలగండి.

**తుల:** వ్యక్తిగత విషయాలలో గోప్యతను పాటించి లాభపడగలుగుతారు. ధనలాభం.

**వృశ్చికం:** కొన్ని వాయిదాలతో ముఖ్యమైన కార్యక్రమాలకు తేదీలను ఖరారు చేసుకుంటారు.

**ధనుస్సు:** వ్యాపార పరంగా మీ వ్యూహాలు, అంచనాలు ఊహలకు అనుగుణంగా ఉంటాయి.

**మకరం:** పనిభారం అధికంగా ఉంటుంది. మీ వైఖరికి భిన్నంగా వ్యవహరిస్తారు. వాహనయోగం.

**కుంభం:** యోగాపైన ఆసక్తిని కనబరుస్తారు. మీ మేధస్సు పలువురి ప్రశంసలను అందుకుంటుంది.

**మీనం:** ఇష్టంలేని వారికి దూరంగా ఉంటారే తప్ప వివాదాలకు పోరు. ధనలాభం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# బాలల విద్యకు బలమైన పునాదులు వేసిన జవహర్‌లాల్‌నెహ్రూ

## - గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్




నెహ్రూచిత్ర పటానికి నివాళులర్పిస్తున్న గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్

**విజయవాడ,నవంబర్14,ప్రభాతవార్తప్రతినిధి:** బాలల విద్యకు బలమైన పునాదులు వేసిన మహనీయుడు భారతదేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ అని ఏపీ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ శ్లాఘించారు.తమ ప్రభుత్వం కుడా బాలల సంక్షేమానికి పలు చర్యలు తీసుకుందన్నారు. పండిట్ నెహ్రూ 134వ జయంతి సందర్భంగా రాజ్‌భవన్‌లోని దర్బార్ హాలులోని నెహ్రూ చిత్రపటానికి గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ పూలమాల వేసి నివాళిని అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెహ్రూ చిన్నారులే దేశ భవిష్యత్తుకు కీలకమని విశ్వసించారన్నారు. వారి సంక్షేమం కోసం అనేక సంస్కరణలు చేసారన్నారు. ఆశించినట్లుగానే ఆయన జయంతి రోజును బాలల దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. ఆయనకు గులాబీలు,పిల్లలంటే ఎంతో ఇష్టమన్నారు.పిల్లలు తోటలోని మొగ్గలాంటి వారని,వారిని జాగ్రత్తగా, ప్రేమగా పెంచి పోషించాలని చెబుతూ ఉండేవారన్నారు.దేశ విద్యారంగాన్ని రూపొం దించడంలో పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ పాత్ర ఎంచదగినదన్నారు. దేశ, విద్యారంగాన్ని రూపొం దించడంలో పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ రూపొందించడంలో జవహర్‌లాల్ పాత్ర ఎంచదగినదన్నారు.ఆధునిక భారతదేశ దేవాలయాలుగా పండిట్ నెహ్రూ భారీ నీటి పారుదల ప్రాజెక్టులు.

వైజ్ఞానిక పరిశోధనా సంస్థలు, స్టీల్ ప్లాంట్లు, విద్యుదుత్పత్తి కేంద్రాలు, ఉన్నత విద్యాసంస్థలు. స్టీల్ ప్లాంట్లు,విద్యుత్తు ఉత్పత్తి కేంద్రాలను అభివర్ధించే వారని గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ అన్నారు. నేటి సమాజాన్ని అత్యంత విలువలతో ఉంచడంతో పాటుగా, పర్యావరణ పరిరక్షించాల్సిన బాధ్యత బాలలు, రేపటి తరం పౌరులపై ఉందన్నారు. విద్యార్థులు నెహ్రూ జయంతి సందర్భంగా మొక్కలు నాటా లన్నారు.


**టిబి బ్యాడ్జిల విక్రయాన్ని ప్రారంభించిన గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్**

క్షయవ్యాధి నివారణోత్సవంలో భాగంగా విక్రయించే టీబీ బ్యాడ్జిలు(సీల్స్) అమ్మకాన్ని మంగళవారం రాజ్‌భవన్‌లో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ లాంఛనంగా ప్రారంభించారు.టీబీ నియంత్రణ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ క్షయ వ్యాధిని మందులు.కొద్దిపాటి జాగ్రత్తలతో నివారించబడే వా ్యధి అన్నారు.ఈ విషయాన్ని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. టీబీ వ్యాధిగ్రస్తులను గుర్తిస్తే వారికి అండగా నిలవాలన్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విషయంలో చేపట్టిన కార్యక్రమాలు అందరికి తెలియాలన్నారు. రాష్ట్ర క్షయనియంత్ర సంస్థ జాతీయ స్థాయిలో కుశిరామ్ అవార్డు అందుకోవడం ప్రశంసనీయమన్నారు.టిబి అసోషియేషన్ గౌరవ ప్రధాన కార్యదర్శి డాక్టర్ పి.జయకర్‌బాబు ఇతర అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కార్తీకశోభ, నదుల్లో పుణ్యస్నానాలు, శివాలయ సందర్శనాలు

**విజయవాడ,నవంబరు14,ప్రభాతవార్త** ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ జిల్లాల్లో కార్తీక మాసం ఆరంభం రోజు వేకువ సమయంలో దీపశోభ నెలకుంది.దీపావళి ముగిసి కార్తీక మాసం గడియలు రావడంతో పెద్ద ఎత్తున భక్తులు పరమేశ్వరుని దర్శనానికి పోటెత్తారు. శైవాలయాలన్ని తెలవారు జామునుంచే సందడిగా కన్పించాయి. శ్రీశైలం, కాళహస్తి సహా ప్రముఖ పుణ్యక్షేత్రాలు,ఆలయాలకు వేకువజాము నుండే పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. విజయవాడలోని శ్రీదుర్గామల్లేశ్వరస్వామివారి ఆలయానికి,గుంటూరు.కృష్ణా,కర్నూలు,ఉభయగోదావరి జిల్లాలతో పాటుగా పలు జిల్లాల్లోని ప్రసిద్ధ ఆలయాలన్నింట భక్తులు స్వామివారి అభిషేకసేవలకు,పూజలకు తరలివచ్చారు.పలు ప్రాంతాల్లోని నదుల్లో పుణ్య స్నానాలు ఆచరించిన అనంతరం భక్తి శ్రద్ధలతో ఆయా శైవాలయాల్లోని స్వామివారిని దర్శించుకున్నారు. భారీగా భక్తుల రాకతో శైవ క్షేత్రాలు శివ నామస్మరణతో మార్మోగాయి. పొన్నూరు.ముక్త్యాల తదితర ప్రాంతాల్లోని కోటిలింగాల క్షేత్రాల్లోను భక్తులు విశేష పూజలు చేసారు.విజయవాడ వద్ద కృష్ణానదిలో భక్తులు నేటి వేకవ జాముకే చేరుకుని పుణ్యస్నానాలు ఆచరించారు.మహిళా భక్తులు నదిలో దీపాలను వదిలిపెట్టారు.కృష్ణవేణి నదికి కొందరు పూజలు చేసారు.రాజమండ్రిలో గోదావరి నదిలో భక్తులు పుణ్యస్నానాలు చేసారు.ఈ ఏడాది దీపావళిని ఆయా ఆచారాలను అనుసరించి భక్తులు ఆదివారం, సోమవారం జరుపుకున్నారు.ఈ క్రమంలో కొందరు భక్తులు తొలి కార్తీక సోమవారం ఆరాధనలను ఆయా శివాలయాల్లో నిన్ననే నిర వ్యహించి, స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. కార్తీక మాసం సందర్భంగా శైవ క్షేత్రాలకు ఆర్టీసీ ప్రత్యేక బస్సు సర్వీసులు ఏర్పాటు చేసింది.

## శిధిలమైన బ్రిడ్జిపై ప్రయాణం ప్రశ్నార్థకం



**బొబ్బిలి:నవంబర్14ప్రభాతవార్త:** విజయనగరంజిల్లా బొబ్బిలి నియోజకవర్గంలో పారిది జాయితీయ రహాదారిపై మద్యలో ఉన్న వేగావతి నదిపై ఉన్న బ్రిడ్జి శిధిలపై కూలడానికి సిద్దంగాంగా ఉన్న ప్రత్నామయ ఏర్పాటు చేయడం పత్ప బ్రిడ్జి నిర్మాణకు ముందుకు రాక పోవడంతో ఏక్షణానైనా ప్రమాధం పొంచిఉంది.బ్రిడ్జి నిర్మంచి సుమరు 85సంవత్సరాలు కావస్తుంది . అయన ఇంతవరకు బ్రిడ్జి నిర్మాణాకి గతప్రభుత్వంలో 12 కోట్లు రూపాయిలుతో నిర్మించడానికి అప్పటి మంత్రి ఆర్‌వి సుజయ్‌కృష్ణారంగారావు భూమిపూజ చేసి నిధులు మంజూరి చేసారు .తరువాత ప్రభుత్వం వైఎస్‌ఆర్ వచ్చి రివర్స్ టెండరింగ్ పేరుతో 10.9కోట్లు మంజూరి చేసారు. టెండర్లుకూడా అయ్యియి. అయన గుత్తేదారు పనులు ప్రారంభించలేదు. ఇటీవలే ఆబ్రిడ్జిమద్యలోఉన్న పేట్లు విరిగి పోవడంతో ఆరోడ్డువెంబడి ప్రయాణం నిషేదించారు. ఇది రెండు రాష్ట్రాలను కలిపే బ్రిడ్జి కావడంతో ఈమార్గం గుండా ప్రయానించే భారీవాహానాలు నిలుపుదల చేసారు. ఈమార్గానికి ప్రత్యేన్మయ మార్గం గొల్ల ్లపల్లిమీదుగా కారాడ తెర్లాం వెల ్లవలసిందే ఇలా వెళ్ళడంతో కారాడ తెర్లాం రోడ్లు పూర్తిగా సిదిలమై రోజుకో ప్రమాదం సంబవిస్తుంది . ఈలా రవాణా వ్యవస్థపై అధికార్లు పట్టించుకోకపోవడంతో ప్రజా ధనం వృదా అవ్వంతో ప్రాణ నష్టం జరగే అవకాశంలేక పోలేదు. రోడ్లు పూర్తిశిదిలమై గ్రోత్ సెంటర్ నుంచి పారాది వెళ్ళు మార్గంలో రోజుకో ప్రమాధం ప్రాణ నష్టం వాటిల్లుతుంది. ఈదీనిపై స్థానిక ఎమ్మెల్యే మర్మత్తు చేసిన ప్రమాదాలు తప్పడంలేదు. జిల్లా ఉన్నత అధికార్లు దృష్టి సారించి బ్రిడ్జి నిర్మాణంత్వోరగా చేపట్టకపోతే పెద్ద ప్రమాధం చవిచూడవలసి వస్తుందని ప్రాంత వాసులు క్షణం క్షణం భయంతో ప్రయాణం సాగిస్తున్నారు.

## రంగులు మార్చే నైపుణ్యం పురందేశ్వరి సొంతం

### ఎంపి విజయసాయిరెడ్డి

**విశాఖపట్నం, నవంబర్ 14, ప్రభాతవార్త** ఎన్టీఆర్ పెద్ద కూతురిగా పుట్టి ఆయన్నే వెన్నుపోటు పొడిచి, ఆయన వ్యతిరేక కాంగ్రెస్ పార్టీలో మంత్రి పదవి అనుభవించి అనంతరం కాంగ్రెస్ కు అధికారం దక్కదని బీజేపీలో చేరి, ఆ పార్టీకి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షురాలి పదవి చేపట్టిన పురంధేశ్వరి రాజకీయ రంగులు మార్చడంలో తన నైపుణ్యాన్ని ప్రదర్శిస్తున్నారని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయ సాయిరెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ట్విట్టర్ వేదికగా మంగళవారం పలు అంశాలపై ఆయన తనదైన శైలిలో స్పందించారు. టీడీపీ అధ్యక్షుడైన తన మరిది చంద్రబాబు కోసం, అది కూడా తెలంగాణలో కాంగ్రెస్‌తో జతకట్టిన బావ సారూప్య పార్టీ (తెదేపా) కోసం ఆమె ఏపీ బీజేపీ అధ్యక్షురాలిగా కొమ్ముకాస్తున్నారని ఇన్ని రంగులు మార్చగల ఆమె నూపుణ్యాన్ని ఏమని పిలవాలో తెలియడం లేదన్నారు.

**బిజెపిలో ఎన్నాళ్లు ఉంటారో చెప్పగలరా పురందేశ్వరి?**

ప్రస్తుత బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి గతంలో టీడీపీలో ఎన్నాళ్లు ఉన్నారో, కాంగ్రెస్‌కు ఎందుకు వెళ్లారో, కాంగ్రెస్ నుంచి బయటకు ఎందుకు వచ్చారో, బీజేపీలో ఎందుకు చేరారో అన్న ఏ ఒక్క ప్రశ్నకూ ఆమె వద్ద సమాధానం చెప్పలేకపోయారని, కనీసం ఇప్పుడున్న బీజేపీలో నైనా ఎంతకాలం ఉంటారో ధైర్యంగా చెప్పగలరా అని విజయసాయిరెడ్డి ప్రశ్నించారు. సెలెక్టివ్ అటెన్షన్ అనే మానసిక భ్రాంతిలో ఉన్న పురందేశ్వరి: పురందేశ్వరి సెలెక్టివ్ అటెన్షన్ అనే మానసిక భ్రాంతిలో ఉన్నట్లు అనిపిస్తోందని, తనకు కావాల్సిన వాటినే నమ్ముతున్నారని కళ్లముందు వాస్తవం స్పష్టంగా కనిపిస్తున్నా పట్టించుకోవడం లేదని విజయసాయిరెడ్డి అన్నారు. ఆమె ధృష్టంగా బావ సారూప్య పార్టీ, తన కుటుంబానికి మేలు చేయడం మీదనేనని అన్నారు. పచ్చ పార్టీ చేస్తున్న ఆరోపణలు నిర్ధారించుకోకుండా రిపీట్ చేయడం సెలెక్టివ్ అటెన్షన్ లక్షణమేనని అన్నారు. చంద్రబాబుపై లిక్కర్ స్కాం ఆధారాలు పురందేశ్వరి సిఐడికి అందజేయాలి... చంద్రబాబు ఏ-3గా కేసు నమోదైన లిక్కర్ స్కాంపై తన దగ్గర ఉన్నాయంటున్న ఆధారాలను పురందేశ్వరి దర్యాప్తు సంస్థ సిఐడికి అందజేయాలని విజయసాయిరెడ్డి డిమాండ్ చేశారు. ప్రజల దృష్టిని మళ్లించడానికి తప్పుడు సమాచారంతో తమపై బురద జల్లడం సరికాదని అన్నారు. వాస్తవాలు బయటపడాలంటే సాక్షిగా తన వాంగ్మూలం ఇచ్చి నిందితులకు శిక్ష పడేలా చేయాలని అన్నారు.

**దీనమైన స్థితిలో టీడీపీ:** అనుకూల మీడియా పెద్దలు, సొంత సామాజిక వర్గ హితులు, ఇతర పార్టీల్లోని స్లీపర్ సెల్స్ ప్రయోజనాల కోసమే తెలంగాణలో టీడీపీ పోటీ నుంచి తప్పుకుందని విజయసాయిరెడ్డి అన్నారు. ఈ విధానాన్ని జెండా పీకేయడం అని ఎందుకు అనకూడదో బాకా మీడియా క్లారిటీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. మరోవైపు ఏపీలో కూడా మిత్రపక్షాలకు సీట్లు పంచాల్సి ఉండ డంతో టీడీపీ 100 స్థానాల్లో కూడా పోటీ2 చేసే పరిస్థితి కనిపించలేదన్నారు.

## జి.ఒ.114 విధివిధానాలకు లోబడి కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ

### - టిటిడి శాశ్వత ఉద్యోగులకు రూ.14వేలు, కాంట్రాక్టు ఉద్యోగులకు రూ.6,850 బ్రహ్మోత్సవ బహుమానం - నడకదారుల్లో భక్తుల భద్రతకు రూ.3.50కోట్లతో సిసి కెమెరాలు



**తిరుమల,నవంబర్ 14ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానంలో పలు విభాగాల్లో అంకితభావసేవలందిస్తున్న కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ ప్రభుత్వ జిఒ నంబర్ 114 విధివిధానాలకు లోబడి అమలుచేయడానికి ధర్మకర్తలమండలి నిర్ణయం తీసుకుంది. ఇందుకు సీనియార్టీ,అర్హత ప్రాతిపదికన ఈ జాబితా తయారుచేసి ఉద్యోగులను శాశ్వత టిటిడి ఉద్యోగులుగా పరిగణించేందుకు ఆమోదించారు. రానున్న బోర్డు సమావేశంలో ఎంతమంది కాంట్రాక్టు ఉద్యోగులు అర్హులనే వివరాలు వెల్లడించేందుకు బోర్డు సిద్ధమవుతోంది. ఈ కార్యాచరణను వీలైనంత త్వరగా అమలుచేసేందుకు కసరత్తుమొదలుపెట్టనుంది. శ్రీవేంకటేశ్వరునికి ఈ ఏడాది అధికమాసం రావడంతో సాలకట్ల, నవరాత్రి బ్రహ్మోత్సవాలు విజయవంతంగా నిర్వహించారు. లక్షలాదిమంది భక్తులకు ఇతోధిక సేవలందించడంతో బ్రహ్మోత్సవ బహుమానంగా శాశ్వత ఉద్యోగులకు 14వేల రూపాయలు, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు 6,850 రూపాయలు చెల్లించేందుకు నిర్ణయించారు. తిరుమలకొండకు ప్రధాన కాలినడక మార్గాలైన అలిపిరి, శ్రీవారిమెట్టుమార్గాల్లో భక్తుల భద్రతకు 3.50కోట్ల రూపాయలతో డిజిటల్ సిసికెమెరాలు ఏర్పాటుకు ఆమోదించారు. మంగళవారం అన్నమయ్యభవనంలో టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి అధ్యక్షతన ధర్మకర్తలమండలి సమావేశం జరిగింది. టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, రాష్ట్రదేవాదాయశాఖ కమిషనర్ సత్యనారాయణ, జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, బోర్డు సభ్యులు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, శిద్దావీరవెంకట సుధీర్‌కుమార్, సిద్దవటం యానాదయ్య, వై.సీతారామిరెడ్డి తదితరులతో కలిసి మూడు గంటలపాటు సమావేశమై పలు అంశాలపై చర్చించి ఆమోదించారు. ఈ వివరాలను ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి మీడియా ప్రతినిధులకు వెల్లడించారు. తిరుపతి అలిపిరి సప్తగిరిగోప్రదక్షిణ మందిరంలో శ్రీనివాస దివ్యానుగ్రహ విశేషహోమం ఈనెల 23వతేదీ నుండి ప్రారంభించేందుకు ఆమోదించారు. తొలుత కొద్దిమంది గృహస్థ భక్తులతో మొదలుపెట్టే ఈ హోమంలో పాల్గొనేందుకు వెయ్యిరూపాయలు టిక్కెట్‌గా నిర్ణయించారు. ఆన్‌లైన్‌తోబాటు ఆఫ్‌లైన్‌లో టిక్కెట్లు జారీచేస్తారు. భక్తులు ప్రత్యక్షంగా, వర్చువల్‌గా పాల్గొనే అవకాశం కల్పించారు. టిటిడిలో మ్యాన్‌పవర్ సర్దుబాటులో భాగంగా టైపిస్ట్, టెలెక్స్ ఆపరేటర్, టెలిఫోన్ ఆపరేటర్ గ్రేడ్ 1 హోదాల్లో ఉన్న ఉద్యోగులను జూనియర్ అసిస్టెంట్ క్యాడర్‌గా మార్పుచేసేందుకు ఆమోదం తెలిపారు. తిరుమలలోని టిటిడి అన్నప్రసాదం విభాగంలో భక్తులకు మరింత మెరుగైన సేవలందించడానికి ఆలభారత ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్ సంస్థ తరపున క్లీనింగ్, సర్వింగ్, లోడింగ్, అన్‌లోడింగ్ సేవలు అందిస్తున్న 528మంది కార్మికులను మరో మూడునెలలపాటు కొనసాగించేందుకు 2.40కోట్లు రూపాయలు మంజూరు చేశారు. తిరుమలేశుని ఆలయం, ఇతర అనుబంధ ఆలయాల్లో నైవేద్యప్రసాదాలు, అన్నప్రసాదాలు తయారీకి అవసరమైన ముడిపదార్థాలు నిల్వఉంచేందుకు అలిపిరి వద్ద నూతన గోదాము నిర్మాణానికి11.05కోట్లతో టెండర్లు బోర్డు ఆమోదించారు. తిరుమలకు వచ్చే వెంకన్న భక్తులకు ట్రాఫిక్ సమస్యలు ఇబ్బందులు లేకుండా రేణిగుంటరోడ్డులోని హీరోహోండా షోరూమ్ నుండి తిరుచానూరు గ్రాండ్‌రిడ్జ్ హోటల్ వరకు 1.135కిలోమీటర్ల రోడ్డు నిర్మాణానికి 3.11కోట్ల రూపాయలతో టెండర్లను ఆమోదించారు. తిరుపతిలోని రుయా ఆస్పత్రిలో టిబి రోగులకు మంచి సదుపాయాలతో నూతన వార్డు నిర్మాణానికి 1.79కోట్లరూపాయలతో టెం దరు ఆమోదం తెలిపారు. స్విమ్స్ ఆస్పత్రిలో నూతన కార్డియో న్యూరోబ్లాక్ నిర్మాణానికి 74.24కోట్ల రూపాయలతో టెండరు ఖరారు చేశారు. తెలంగాణారాష్ట్రం కరీంనగర్‌లో పద్మావతి సమేత వేంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి 15.54కోట్ల రూపాయలతో టెండర్లు ఆమోదం.

## న్యాయవాదిపై దాడి అంటే.. న్యాయంపై దాడి జరిగినట్టే

### - టిడిపి లీగల్‌సెల్ రాష్ట్ర అధ్యక్షుడు పోసాని వెంకటేశ్వర్లు

**అమరావతి, నవంబర్ 14, ప్రభాతవార్త ప్రతినిధి:** నంద్యాల జిల్లా కొలిమిగుండ్లలో దళిత న్యాయవాది మంద విజయ్‌కుమార్‌పై జరిగిన దాడి న్యాయంపై జరిగిన దాడిగా జ్యూడిషియల్ వ్యవస్థ భావిస్తోందని టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు పోసాని వెంకటేశ్వర్లు ప్రకటన చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న న్యాయవాదులు, న్యాయమూర్తులు ఈ దాడిని తీవ్రంగా పరిగణించాలన్నారు.. జగన్‌రెడ్డి నిరంకుశ విధానాలు తన పార్టీ కార్యకర్తలను కూడ ఆదేబాటలో నడిపిస్తున్నాయనటానికి విజయ్‌కుమార్‌పై దాడి నిలువుటద్దంగా నిలుస్తోందన్నారు.. వైకాపా కు చెందిన వ్యక్తులు తమ నిరంకుశ విధానాలను నిలదీసిన వారిపై ,అడ్డుకున్నవారిపై దాడులకు తెగబడుతున్నారని అన్నారు.. ఇవి జగన్‌మోహన్‌రెడ్డి కొంత మంది ప్రభుత్వ పెద్దల వెనకుండి, ప్రోత్సహిస్తూ రాష్ట్రప్రజలను భయభ్రాంతులకు గురిచేయాలని చూస్తున్నారని పేర్కొన్నారు. జగన్‌రెడి పాలనలో పేదల భూములకు రక్షణ లేకుండా పోయిందన్నారు. పేదవాళ్ల భూముల కబ్జాకు గురైతే, ఆ కబ్జాదారులపై న్యాయపరమైన పోరాటంచేస్తున్న దళిత న్యాయవాది అడ్డువెళ్లి తన తల్లిపైనా, వైకాపా సైకోలు దాడిచేయటం హేయమైన చర్యగా పేర్కొన్నారు. నిందితులే ఫిర్యాదు చేస్తే కేసులు నమోదుచేయటం పోలీసు వ్యవస్థకు మాయని మచ్చ అని పేర్కొన్నారు.. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా నశించాయనటానికి ఇదే నిదర్శనం అన్నారు.

# తిరుమల సమాచారం



## మోహినీ అలంకారంలో జగన్మాత

### - రాత్రి గజవాహనంపై గజలక్ష్మి

**తిరుపతి,నవంబర్ 14ప్రభాతవార్తప్రతినిధి:** ఆధ్యాత్మికక్షేత్రం తిరుచానూరులోని పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల్లో మంగళవారం రాత్రి అత్యంత ప్రాధాన్యత ఉన్న గజవాహనసేవ జరిగింది. సాక్షాత్తు పద్మావతిఅమ్మవారికి గజాలు వాహనంగా ఉన్నాయి.ఆలయంలో సన్నిధికి ముందు ద్వారానికి ఇరువైపులా ఏనుగుల ప్రతిమలు ఉన్నాయి. ఇలా ఎంతో విశిష్టత ఉన్న గజవాహనంపై గజలక్ష్మిగా పద్మావతిఅమ్మవారు లక్ష్మీకాసుల హారం ధరించి భక్తులకు దర్శనమిచ్చారు. ఈ వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి జెఇఒ వీరబ్రహ్మం దంపతులు, ఆలయ డిప్యూటీ ఇఒ గోవిందరాజులు, విఎస్‌ఒ బాలిరెడ్డి, పాంచరాత్ర ఆగమ సలహాదారుడు శ్రీనివాసాచార్యులు, కంకణభట్టార్ మణికంఠస్వామి, అర్చకులు బాబుస్వామి, వేంపల్లి శ్రీనుస్వామి ,భక్తులు పాల్గొన్నారు. కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీనివాసుడి పట్టపురాణి మంగళవారం ఉదయం మోహినీ అలంకారంలో పల్లకిపై భక్తులను అనుగ్రహించారు. అమ్మవారి మోహినీ అవతారం భౌతికంగా జగన్మోహక త్వాన్ని, ఆధ్యాత్మికంగా మాయాతీతశుద్ధ సాక్షాత్కా రాన్ని ఏక సమయంలోనే సిద్ధింపజేస్తోంది. భక్తులు కర్పూర హారతులిచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. సాయంత్రం అమ్మవారి వసంతోత్సవం వేడుకగా నిర్వహించారు.

## శ్రీవారి నుండి దేవేరికి లక్ష్మీకాసులహారం

### - గజవాహనంలో శోభాయమానంగా దర్శనం

**తిరుమల,నవంబర్ 14ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలోని తిరు



చానూరు శ్రీపద్మావతిఅమ్మవారి ఆలయంలో జరుగుతున్న కార్తీకమాస బ్రహ్మోత్సవాల్లో మంగళవారం రాత్రి జరిగిన గజవాహనంసేవలో అమ్మవారికి లక్ష్మీకాసుల హారం అలంకరించారు. ఈ కాసులహారంతో పద్మావతిఅమ్మవారు శోభాయమానంగా దర్శనమిచ్చారు. దేవదేవుడికి అలంకరించే ఆభరణాల్లో లక్ష్మీకాసులహారానికి ఎంతో విశిష్టత ఉంది. ఈ హారాన్ని మంగళవారం ఉదయం తిరుమల గోవిందుని ఆలయం నుండి శోభాయాత్రగా మంగళవాయిద్యాల నడుమ తిరుచానూరుకు పంపారు. స్వామివారి పాదాలచెంత ఉంచి పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ మాఢవీధుల్లో ఊరేగించారు. స్వయంగా టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి దంపతులు భక్తితో తలపై పెట్టుకుని లక్ష్మీకాసుల హారాన్ని ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాధం, విఎస్‌ఒ నందకిశోర్, పేష్కార్ శ్రీహరి తిరుచానూరు అర్చకులకు అందించారు. అనంతరం ఊరేగింపుగా తిరుపతి అలిపిరి మీదుగా తిరుచానూరుకు చేరుకుంది. టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, అమ్మవారి ఆలయడిప్యూటీ ఇఒ గోవిందరాజన్, అర్చకులకు అందజేశారు. కర్పూర హారతులిచ్చి ఈ కాసుల హారాన్ని అలంకరించారు.

## పద్మావతికి కల్యాణవెంకన్న పట్టువస్త్రాలు



**తిరుపతి,నవంబర్ 14ప్రభాతవార్తప్రతినిధి:** ఆధ్యాత్మికక్షేత్రం తిరుచానూరులో కొలువైన పద్మావతి అమ్మవారి కార్తీకబ్రహ్మోత్సవాల్లో మంగళవారం రాత్రి జరిగిన గజవాహనసేవకు అమ్మవారికి అలంకరించేందుకు అవసరమైన పట్టువస్త్రాలను తిరుపతి రూరల్ కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయం నుండి అందించారు. ఆ ఆలయ ధర్మకర్త,చంద్రగిరి ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి దంపతులు ఈ సారేను మంగళవారం ఉదయం మంగళవాయిద్యాల నడుమ భక్తిశ్రద్ధలతో కాలినడకన ఊరేగింపుగా తిరుచానూరుకు తీసుకువచ్చారు. ఇక్కడ ఆలయ మాఢవీధుల్లో ప్రదక్షిణ చేసి ఆలయంలోపలకు తీసుకెళ్ళారు. ఆలయంలో డిప్యూటీ ఇఒ గోవిందరాజన్, అర్చకులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికి సారేను అందుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే దంపతులకు అమ్మవారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనేక సంవత్సరాలుగా అమ్మవారికి కార్తీక బ్రహ్మోత్సవాల్లో సారేను తీసుకువచ్చి సమర్పించే భాగ్యం కలగడం తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నట్లు డాక్టర్ చెవిరెడ్డి తెలిపారు.

## సుబ్రహ్మణ్యస్వామికి ప్రత్యేక అభిషేకాలు

**శ్రీకాళహస్తి,నవంబర్ 14 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి దివ్యక్షేత్రం మంగళవారం ధార్మిక చింతన, ఆధ్యాత్మిక భావంతో పునీతమైంది. పట్టణంలోని నాలుగుమాడావీధుల్లో గత ఆలయాలు కిట కిట



లాడాయి.భక్తి భావంతో భక్తులు మొక్కులు సమర్పించి తరించారు.పట్టణంలోని తేరువీధిలో వెలసిన షణ్ముఖ స్వామి ఆలయం ఉదయం నుంచి వేలాది మంది భక్తులు పాలు,పెరుగు,చక్కెర, బెల్లం, పన్నీరు, గంధం, తేనే,టెంకాయనీళ్ళు, విభూతిని సమర్పించారు. పట్టణంలోని శివసాయి టెక్స్‌టైల్స్ యజమాని వందలాది మంది భక్తులకు ప్రసాదాలు అందించారు.కాగా శ్రీకాళహస్తీశ్వరాలయానికి లోపల వెలసిన చెంగల్వరాయునికి విశేష పూజలు నిర్వహించారు.ఆలయంలో పూజా కార్యక్రమాలను ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు,ఇఓ కె వి సాగర్‌బాబులు పర్యవేక్షించారు. పట్టణానికి ఓ వైపు దుర్గంబా కొండ మరో వైపు సుబ్రమణ్యం స్వామి ఆలయం కుమారస్వామి తిప్పగా వెలసి భక్తుల కొంగుబంగారంగా విరాలజిల్లుతుంది.మంగళవారం పట్టణంలోని సుబ్రమణ్యం స్వామి ఆలయాలు భక్తులతో కిట కిట లాడుతున్నాయి.ఈ నేపధ్యంలో శ్రీకాళహస్తి పట్టణంలోని తేరువీధిలో వెలసిన షణ్ముఖ స్వామి ఆలయం అలాగే శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న కుమారస్వామి కొండపై వెలసిన సుబ్రమణ్యం స్వామి ఆలయం,శ్రీకాళహస్తీశ్వరాలయంలో రంగుల గోపురం పక్కన వెలసిన స్వామి,ఆలయంలోని చెంగల్వరాయస్వామి ఆలయంలో విశేషాభిషేకాలు నిర్వహించారు. ముఖ్యంగా తేరువీధిలో వెలసిన షణ్ముఖ స్వామి' ఆలయంలో స్వామికి షోడషాభిషేకాలు నిర్వహించారు. వందలాది లీటర్ల పాలు, పెరుగు, తేనే, విభూది, గంధం, కుంకుమ, పసుపు, సకల సుగంధ ద్రవ్యాలతో పూజలు అభిషేకాలు నిర్వహించారు. చూపరులను ఇట్టు ఆకట్టుకునే రీతిలో అర్చకులు ప్రసాద్, మురళిలు తీర్చి దిద్దుతున్నారు. శ్రీకాళహస్తి పట్టణంలోనూ, ఆలయంలో పలు సుబ్రమణ్యం స్వామి ఆలయాలున్నాయి. అయితే తేరువీధిలో ఆలయ ప్రధానార్చకులు స్వర్గీయ బాబు గురుకుల్స్‌కు చెందిన ఆలయం షణ్ముఖ స్వామి ఆలయం.

వార్త

గురువులేని బడి, దేవుడు లేని గుడి, మనసు లేని మనిషి సమానం.

- సత్యసాయి బాబా

# ప్రాణాలు తీస్తున్న నిర్లక్ష్యం!

హైదరాబాద్‌లో మరో అగ్నిప్రమాదం చోటుచేసుకున్నది. అగ్నికీలలు మృత్యువు రూపంలో దూసుకువెళ్లి తొమ్మిది మంది అమాయకుల ప్రాణాలను కబళించాయి. మరోపది మందివరకు గాయపడగా అందులో ముగ్గురు పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. మాటలకు అందని ఈ విషాదం దీపావళి పండుగ మరుసటిరోజు సోమవారం ఉదయం హైదరాబాద్ నాంపల్లిలో నిత్యం జనసంచారంతో కళకళలాడే బజార్‌ఘాట్‌లో ఒక అపార్ట్‌మెంట్‌లో ఈ దారుణం చోటుచేసుకున్నది. గ్రౌండ్‌ఫ్లోర్‌లో నిల్వ ఉంచిన రసాయన డ్రమ్ములపై మంటలు వ్యాపించడంతో ప్రమాదం సంభవించింది. మృతుల్లో ఒకే కుటుంబానికి చెందిన ఏడుగురు ఉండడం మరింత విషాదకరం. ఒక కుటుంబానికి చెందిన భార్యాభర్తలు ఇద్దరూ మృతిచెందగా వారి కుమారుడు డెబ్భైశాతంపైగా గాయాలతో ఆస్పత్రిలో మృత్యువుతోపోరాడుతున్నాడు. అపార్ట్‌మెంట్ యజమాని సినిమా షూటింగ్‌ల్లో పేలుళ్లకు ఉపయోగించే ఎఫ్‌ఆర్‌పి (ఫైబర్ గ్లాస్ రీయిన్‌ఫోర్స్‌డ్ ప్లాస్టిక్ )కెమికల్స్, ప్లాస్టిక్ తయారీకి ఉపయోగించే ముడిరసాయనికాలు గ్రౌండ్ ఫ్లోర్‌లో పెద్దఎత్తున నిల్వచేశారు. గత రెండు దశాబ్దాలుగా ఈ గ్రౌండ్‌ఫ్లోర్‌ను గోదాములుగా మార్చి ముడిసరుకులను నిల్వ చేసి సరఫరా చేస్తున్నారు. మిగిలిన నాలుగు అంతస్తుల్లో తొమ్మిది కుటుంబాలకు అద్దెకిచ్చారు. సోమవారం ఉదయం సమయంలో విద్యుత్‌షాక్ సంభవించడంతో నిప్పురవ్వలు రేగి మంటలు వ్యాపించాయి. రసాయనిక డ్రమ్ములు పక్కన ఉండడంతో భారీ పేలుడు సంభవించి మంటలు క్షణాల్లోనే పై అంతస్తులకు వ్యాపించాయి. మంటలతోపాటు దట్టమైన పొగ వ్యాపించడంతో శ్వాస ఆడక కొందరు మరణించారు. ఆదివారం దీపావళి సంబరాల్లో మునిగిన నగర ప్రజలు సోమవారం ఉదయం ఈఅగ్నిప్రమాదం విషయం తెలుసుకొని ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. అగ్నిమాపక సిబ్బంది యుద్ధప్రాతిపదికపై చర్యలు చేపట్టి దాదాపు ఇరవై మందిని కాపాడారు. ముఖ్యమంత్రితోసహా పలువురు నేతలు దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. తెలంగాణ ప్రభుత్వం మృతులకు ఐదు లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. గతంలో శివారు ప్రాంతాల్లో పారిశ్రామిక వాడల్లో జరిగే అగ్నిప్రమాదాలు ఇటీవల కాలంలో జనవాసాల్లో అక్రమంగా ఏర్పాటు చేసుకున్న గోదాముల్లో జరుగుతున్నాయి. ఇవి రానురాను పెరిగిపోతుండడం ఆందోళన కలిగించే అంశం. ప్రమాదాలు జరిగినప్పుడు భవిష్యత్తులో పునరావృతంకాకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటామని నిబంధనలకు విరుద్ధంగా ఎవరు వ్యవహరించినా చర్యలు తప్పవని హెచ్చరికలే తప్ప ఆచరణ లేకుండాపోవడంతో ఈ ప్రమాదాలకు అంతే లేకుండాపోతున్నది. చట్టవ్యతిరేకంగా సాగుతున్న వాణిజ్యసంస్థలు, చిన్నాచితక గోదాములు, నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్నాయి. వీటిగురించి పోలీసులు, మున్సిపల్ అధికారులు అగ్నిమాపక అధికారులు పట్టించుకున్నట్లు కన్పించడం లేదు. ఫలితంగా తరచుగా చోటుచేసుకుంటూ అమాయకుల ప్రాణాలను బలిగొంటున్నాయి. ఈ యేడాది చివరిలో రామ్‌గోపాల్‌పేటలోని ఓ ఆరు అంతస్తుల భవనంలో సంభవించిన అగ్నిప్రమాదం భారీ నష్టాన్ని చేకూర్చింది. చుట్టుపక్కల ఉన్న ప్రజలను ఉన్నపళంగా ఖాళీ చేయించి మంటలను ఆర్పేందుకు అగ్నిమాపకదళం జంటనగరాల్లోని అన్ని ఫైర్ ఇంజన్లను సమీకరించి దాదాపు ముప్పైగంటలకుపైగా శ్రమించాల్సి వచ్చింది. మళ్లీ మార్చినెలలో సికింద్రాబాద్‌లో స్వప్నలోక్ కాంప్లెక్స్‌లో జరిగిన మరొక భారీ ప్రమాదం ఆ ప్రాంత ప్రజల్లో కలవరం రేపింది. ఈ ప్రమాదంలో ఆరుగురు నిరుద్యోగ యువకులు మరణించగా మరో అరడజను మందికిపైగా గాయపడ్డారు. గతయేడాది మార్చి నెలలో సికింద్రాబాద్‌లోని బోయిగూడ వద్ద ఒక టింబర్ డిపోలో జరిగిన అగ్నిప్రమాదంలో ఏకంగా పదకొండు మంది మరణించారు. వీరంతా పొట్టకూటికోసం బీహార్ నుంచి హైదరాబాద్‌కు వచ్చిన వలస కూలీలు. ఈ 11 మంది సజీవదహనం కావడంతో దేశవ్యాప్తంగాసంచలనం రేగింది. గతయేడాది సెప్టెంబర్ సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో సమీపంలోని ఒక హోటల్‌లో సంభవించిన ప్రమాదంలో ఎనిమిది మంది దుర్మరణం పాలయ్యారు. ఆ తర్వాత రామ్‌గోపాల్‌పేటలో జరిగిన మరో ప్రమాదం లో ముగ్గురు కాలిబూడిదైపోయారు. తాజాగాసోమవారం జరిగిన ప్రమాదానికి కారణాలపై దర్యాప్తునకు ఆదేశిస్తున్నట్లు అధికారవర్గాలు తెలిపాయి. యథాప్రకారం ఇలాంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు ప్రకటించారు. వాస్తవంగా చూస్తే జంటనగరాల శివార్లలోని కొన్ని పరిశ్రమల్లో ఈ ప్రమాదాలు గతంలో ఎక్కువగా సంభవించేవి. నేడు పారిశ్రామికవాడలతోపాటు స్క్రాప్ గోదాములు, ప్లాస్టిక్ వస్తువుల గోదాములు, టింబర్‌డిపోలు, హోటళ్లు, వాణిజ్య సంస్థలతోపాటు అపార్ట్‌మెంట్లలోని సెల్లార్లలో ఉన్నబట్టల నిల్వలు, రసాయనికాలు ప్రమాదాలకు కారణాలవుతున్నాయి. ఇలా జనావాసాల మధ్యలో టింబర్‌డిపోలను పేలుడుకు ఆస్కారాలున్న రసాయనికాలను శివారు ప్రాంతాలకు తరలించాల్సిన అవసరం ఎంతైనా ఉందనేది పాలకులకు తెలియందికాదు. అయినా ఆ వైపు దృష్టిసారించలేకపోతున్నారు. నాంపల్లి బజార్‌ఘాట్‌లో జరిగిన ప్రమాదానికి కారణమైన రసాయనికాల నిల్వల విషయంలో అధికారులకు ఫిర్యాదు చేసినట్లు కూడా ఆ ప్రాంత ప్రజలు చెబుతున్నారు. అయినా పట్టించుకున్న దాఖలాలు లేవు. ఇప్పటికైనా పాలకులు రాజకీయ ఒత్తిడిలకు లొంగకుండా అమాయకుల ప్రాణాలు తీస్తూ నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసుకుంటున్న ఈ గోదాములు, రసాయనిక నిల్వల కేంద్రాలు శివారు ప్రాంతాలకు తరలించాల్సిన అవసరం ఉంది.



మనిషి మనసులో మెరుస్తున్న లక్షణాలు అనేకం ఉన్నాయి. వాటిలో విచక్షణ కన్నా ఉపయోగకరమైంది మరొకటి లేదు.

ఎడిసన్



వస్త్రధారణ మనసును తెలిపేదిగా ఉండాలి. అంటే వస్త్రాలను బట్టి మనసు శుభ్రతను అర్థం చేసుకోగలగాలి.

గాంధీజీ

## ప్రజావాక్కు



### రిజర్వేషన్ బిల్లును అమలు చేయాలి

లోక్‌సభ, రాష్ట్రాల శాసనసభల్లో 33 శాతం సీట్లు మహిళలకు రిజర్వేషన్ కల్పిస్తూ బిల్లు పాస్‌కావడం హర్షణీయం. అయితే ఈ రిజర్వేషన్లు మరో ఆరేళ్ల తర్వాత మాత్రమే అమల్లోకి వస్తాయని రాజ్యాంగ సవరణ బిల్లులో పేర్కొనడం జరిగింది. దీనికి కారణాలు ఏమైనా కాంగ్రెస్‌తోసహా అన్ని ప్రతిపక్ష పార్టీలు బాధ్యతగా మెలగాలి. మహిళా రిజర్వేషన్లను మరో ఆరేళ్ల తర్వాత కాకుండా తక్షణమే అమలు చేయాలని ఇతర రాజకీయ పార్టీలు డిమాండ్ చేస్తున్నాయి. సుదీర్ఘకాలం ఎదురు చూసిన తర్వాత దాని ఫలితాలు మన మహిళలు అనుభవించబోతున్నారు. ఈలోగా అన్ని రాజకీయ పార్టీలు తక్షణం జరగబోయే ఎన్నికల్లో 33శాతం సీట్లను మహిళా అభ్యర్థులకు స్వచ్ఛందంగా కేటాయించి ఆదర్శంగా నిలవాలి. డిమాండ్ చేయడం ప్రాధాన్యంకాదు. రాజ్యాంగ సవరణ బిల్లుతో ప్రమేయం లేకుండా ఎన్నికల్లో మహిళలకు సీట్లు కేటాయించి రాజకీయ పార్టీలు తమ నిబద్ధత చాటుకోవాలి.

-జి.అశోక్, గోదూర్, జగిత్యాలజిల్లా

### కారుణ్య నియామకాలు చేపట్టాలి

కొవిడ్ కారణంగా మరణించిన ఆదర్శపాఠశాలల ఉపాధ్యాయుల కుటుంబాలకు మానవతా కారణాలతో కుటుంబంలో అర్హత గల వ్యక్తికి కారుణ్య నియామకాల అవకాశం ఇవ్వాలనే విజ్ఞప్తిని పరిశీలించాలి. ఈయేడాది జులైలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సాధారణ పరిపాలనశాఖ వారి ఉత్తర్వులు 1473ప్రకారం మరణించిన ఉద్యోగులకుటుంబాలలో అర్హతగల వారికి గ్రామ, వార్డు సచివాలయంలో కారుణ్య నియామకాలు ఇచ్చేందుకు అవకాశం ప్రభుత్వం కల్పించింది. కాని ఆదర్శ పాఠశాలలకు వర్తింపచేయడంలో సాంకేతికకారణాల అడ్డుతగులుతున్నాయి. తగు సవరణలు ద్వారా ఆదర్శ పాఠశాలల ఉపాధ్యాయుల కుటుంబాలకు కూడా కారుణ్య నియామకాలు వర్తింపచేసే అవకాశాన్ని ప్రభుత్వం ఇవ్వాలి. 164 ఆదర్శ పాఠశాలలు ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ఆధీనంలోనే నడుస్తున్నాయి.

-బి.సురేష్, శ్రీకాకుళం జిల్లా

### విలువలు నేర్పాలి

పాఠశాలల్లో సిలబస్ కేవలం మార్కుల కోసమే కాదు, సమకాలీన సమాజంలో జీవించడానికి ఉపయోగపడాలి. ఆరోగ్యం, సాధారణంగా వచ్చేవ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఎథిక్స్, నలుగురితో ఎలా మాట్లాడాలి. ఎలా మెలగాలి, నలుగురికి సహాయం ఎలా చేయాలి, ప్రాథమిక హక్కులు, విధులు వగైరా సిలబస్‌లో ఉండాలి.

- వి.కనకమ్మ, విశాఖపట్నం

### ఉచితాలతో ఖజానా ఖాళీ

ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారు. చీరెలు, ధోవతులు, రెండు రూపాయలకు కిలో బియ్యం, పప్పులు ఉప్పులు ఇచ్చి ప్రభుత్వ ఖజానాలో పైసా లేకుండా చేశారు. ఇప్పుడు కెసిఆర్ కూడా ఎన్టీఆర్‌లానే చేస్తున్నారు. మహిళలకు షాదీ ముబారక్ పేరుతో డబ్బులు ఇస్తున్నారు. చీరెలు మెట్టలు, మంగళసూత్రాలు వస్తు సామాగ్రి ఉచితంగా ఇస్తున్నారు. అన్ని వయసుల వారికి పెన్షన్ ఇస్తున్నారు. ఇవికాక రైతుబంధు, దళితబంధు, మహిళాబంధు ఆ బంధు ఈ బంధుఅని చెప్పి వారి బ్యాంకు ఖాతాల్లో డబ్బులు వేస్తున్నారు. ఓట్లకోసం అధికారం కోసం ఏమేమో చేస్తున్నారు. ఏమైనా అంటేరాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నాం, సంక్షేమ పథకాలు అందిస్తున్నాం అంటారు. టిఆర్‌ఎస్ ప్రభుత్వమే కాదు గతంలో పనిచేసిన కాంగ్రెస్ అంతకన్న ముందు తెలుగుదేశం పార్టీలు కూడా పెద్దఎత్తున సంక్షేమ పథకాలు అందించాయి. అయితే వీరిలాగే ఇంత భారీ ఎత్తున ఉచితాల జోలికి పోలేదు.

-రాశి, హైదరాబాద్

### మౌలిక సదుపాయాలు కల్పించాలి

తెలంగాణ రాష్ట్రంలో ఈ నెల30వ తేదీన శాసనసభకు ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో చాలా పాఠశాలలను పోలింగ్ కేంద్రాలుగా గుర్తిస్తారు. ఈపోలింగ్ కేంద్రాలలో మౌలిక సదుపాయాల రూపకల్పన జరగాలి. పోలింగ్ కేంద్రాలలో సరైన వెలుతురు ఉండేవిధంగా చూడాలి. అక్కడ ఉండే సిబ్బందికి మౌలిక సదుపాయాలు కల్పించాలి. వయోవృద్ధులు, వికలాంగులు ఓటు హక్కు వినియోగించుకోవడానికి ప్రత్యేక సదుపాయాలు కల్పించాలి. వసతులు లేని పోలింగ్ కేంద్రాలను గుర్తించి, ఈ పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతుల రూపకల్పన చేయడానికి సంబంధిత అధికారులు చర్యలుతీసుకోవాలి. వసతులు లేని పోలింగ్ కేంద్రాలపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

### పేదరికం పోగొట్టండి!

మనదేశం వేదభూమి, కర్మభూమిసింగపూర్, మలేషియాలు ఎందుకు. సాగునీరు, తాగునీరు ఇస్తే సరిపోతుంది. మన దేశంవ్యవసాయక దేశం. కట్టడాల వలన ప్రయోజనమేమి. దేవాలయాలు కట్టిస్తే దేశంలో పేదరికం పోదు. ప్రజలకు అన్నంపెట్టె ఉపాయం చూడాలి. దేశంలో ఇంకా కొన్ని చోట్ల ఆకలి, దారిద్ర్యం, నిరుద్యోగ సమస్య, పేదరికం పెరిగిపోతుంది. ఏ ప్రభుత్వాలు అధికారం లోకి వచ్చినా ముందు ప్రజల సంగతి చూడాలి.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేట

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఓటర్లను ప్రభావితం చేసే పార్టీల 'డిక్లరేషన్లు'!

**రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్నటు వంటి ఎన్నికల్లో బిసిలకు ఎక్కువ సీట్లు ఇచ్చిన పార్టీగా, బిసి ముఖ్యమంత్రి అభ్యర్థి ప్రకటన లాంటి సానుకూల అంశాలు బిజెపిలో ఉన్నప్పటికీ బలమైన బిసి అభ్యర్థులను పోటీకి దించడంలో కొంత వెనుకబడి ఉంది. అదేవిధంగా కాంగ్రెస్‌పార్టీ బిసిలకు తక్కువ సీట్లు ఇచ్చినప్పటికీ వారు ప్రకటించినటువంటి ప్రధానమైనటువంటి అంశాలు బిసిలకు ఎక్కువగా ఉపయోగపడే విధంగా ఉన్నాయనే చెప్పవచ్చు. ఈ ఎన్నికల్లో బిసిలకు సంబంధించినటు వంటి ఓటు బ్యాంకు కీలకంగా మారుతున్నటువంటి పరిణామంలో బిసిల అభివృద్ధికి, సంక్షేమానికి పలు పార్టీలు ప్రకటించినటువంటి డిక్లరేషన్లు కూడా ఓటర్లను ప్రభావితం చేస్తాయని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదు.**

డాక్టర్ కందగట్ల శ్రవణ్ కుమార్

తెలంగాణలో ఎన్నికల సమరంలో బిసిలు కీలకంగా ఉన్న ఈ తరుణంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి సభలో విడుదల చేసినటువంటి బిసి డిక్లరేషన్ ప్రకటన ఇతర పార్టీలో ప్రకటించినటువంటి డిక్లరేషన్ కంటే కొంత మెరుగైన స్థితలో ఉందని అర్థమవుతుంది. ఎందుకంటే ప్రస్తుత అధికారం పార్టీ బిసిలకు చేసినటువంటి పలు సంక్షేమ పథకాలకు భిన్నంగా, బిజెపి పార్టీ బిసిలకు ప్రకటించినటువంటి పలు అంశాలు, బిసి ముఖ్యమంత్రి అభ్యర్థి లాంటి పలు ప్రకటనలు చేశారు. అయితే కాంగ్రెస్ పార్టీ బిసిల కోసం ఒక ప్రత్యేకమైనటువంటి బిసి డిక్లరేషన్ ప్రకటించడం ఆహ్వానించదగ్గ విషయం. ఈ డిక్లరేషన్‌లో ఉన్నటువంటి సాధ్యాసాధ్యాలు కూడా మనం లోతుగా అధ్యయనం చేయాల్సిన అవసరం ఉంది. కాంగ్రెస్ ప్రకటించినటువంటి బిసి డిక్లరేషన్ ప్రభుత్వం ఏర్పాటు చేసినటువంటి ఆరు నెలల్లోనే కులగణన చేస్తామని దాని ఆధారంగా రిజర్వేషన్లు కూడా పెంచుతామని ప్రకటించింది. ప్రస్తుత కాలంలో కులగణన దేశంలో అత్యంత అవసరమైనటువంటి ఒక గుణాత్మక ప్రక్రియ దేశవ్యాప్తంగా పలుపార్టీలు, సంస్థలు కులగణనపై ప్రస్తుత కేంద్ర ప్రభుత్వంపై పలు విధాలుగా ఒత్తిడి చేస్తున్నాయి. కర్ణాటక రాష్ట్రంలో కూడా కులగణన చేస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. ఇప్పుడు తెలంగాణలో కూడా కులగణన చేస్తామని ప్రకటించింది. ప్రస్తుత రాష్ట్రప్రభుత్వం కులగణన చేయాలని గతంలోనే అసెంబ్లీలో సూత్రప్రాయంగా ప్రతిపాదించినా అది అమలు కాలేదు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే కులగణన చేస్తామని చెప్పడం కూడా స్వాగతించాల్సిన విషయమే ఒకరకంగా ఇది కాంగ్రెస్ పార్టీ ఎక్కువ సీట్లని గెలవడానికి దోహదపడే అంశం. బిసి డిక్లరేషన్‌లో పేర్కొన్న బిసి యువకులకు వడ్డీలేకుండా పది లక్షల లోన్ ఇవ్వడం వల్ల కూడా బీసిలు ముఖ్యంగా యువత ఆర్థికంగా కొంత అభివృద్ధి చెందే అవకాశం ఉంటుంది. ఎందుకంటే యువతలో ఎక్కువ శాతం యువత బిసి వర్గాలకు చెందినవారే. అదేవిధంగా గౌడ్లకు 25శాతం కోట వైన్‌షాపుల్లో కేటాయించడం, బిసి ఎలోకి ముదిరాజు, ముత్రాసి, తెనుగు, సామాజిక వర్గాలను మారుస్తామని చెప్పడం, వృత్తి బజార్ పేరుతో షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేస్తామని బ్రాహ్మణులు, వడ్రంగులు, రజకులు, కమ్మరి, స్వర్ణకారులు వంటి చేతివృత్తుల వారికి కూడా ఉచితంగా షాపింగ్ కాంప్లెక్స్‌లు కేటాయిస్తామని, గీత, చేనేత కార్మికులకు 50 యేళ్ల వృద్ధాప్య పింఛను వర్తింపచేశామని, బిసి కార్పొరేషన్లు ఫెడరేషన్ల కింద నమోదు అయిన ప్రతి సొసైటీకి పది లక్షల రూపాయలు ఆర్థికసాయం అందచేసి వాటికి క్రమం తప్పకుండా ఎన్నికలు నిర్వహిస్తామని కూడా పేర్కొనడం జరిగింది. బిసిసంక్షేమానికి ఐదేళ్లలో లక్ష కోట్ల రూపాయలు కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. అందులోప్రతి





సంవత్సరం 20వేల కోట్లను అందచేస్తామని ప్రకటించడం జరిగింది. బిసిల అభివృద్ధికి కొంతవరకు ఇవి ఉపయోగపడినప్పటికి, ఈ డిక్లరేషన్‌లో పేర్కొన్నటువంటి అంశాలు పూర్తిస్థాయిలో అమలు చేస్తేనే బిసిల సామాజికంగా ఆర్థికంగా ఎదగడానికి దోహదపడతాయి. ప్రస్తుం స్థానిక సంస్థల్లో అమలు చేస్తున్నటువంటి 23 శాతం రిజర్వేషన్లు ఉండగా వాటిని 42శాతం పెంచుతామని, దీనిద్వారా 23,973 మంది బిసిలకు రాజకీయ ప్రాతినిధ్యం కూడా దక్కుతుందని వారు పేర్కొన్నారు. ఓ రకంగా ఇది స్థానికసంస్థల్లో బిసిలను రాజకీయంగా ప్రాతినిధ్యం చేయడానికి రాజకీయ సాధికారతకు కూడా ఉపయోగపడుతుంది. అదేవిధంగా విద్యారంగంలో ప్రతి మండలానికి ఒక గురుకులం, జిల్లాకు ఒక డిగ్రీ కళాశాల ప్రకటించడం కూడా మంచి విషయమే. ప్రధానంగా బిసి విద్యార్థులు నేడు ఎక్కువగా ఎదుర్కొంటున్నటువంటి సమస్య ఉన్నత విద్యలో పూర్తిస్థాయి ఉపకార వేతనాలు రాకపోవడం, కాంగ్రెస్ పార్టీ ప్రకటించిటువంటి డిక్లరేషన్‌లో గొప్ప అంశం లక్షల రూపాయల ఆదాయం పరిమితి ఉన్న ప్రతి బిసి విద్యార్థికి ఎటువంటి ర్యాంకు నిబంధన లేకుండా పూర్తిస్థాయి ఫీజు రీయింబర్స్‌మెంట్ ప్రకటిస్తామని పేర్కొనడం ఆహ్వానించదగ్గ విషయం. ఎందుకంటే ఇప్పుడు కేవలం పదివేల ర్యాంకులోపు ఉన్నటువంటి బిసి విద్యార్థులకు మాత్రమే పూర్తిస్థాయి ఫీజు రీయింబర్స్‌మెంట్ వస్తుంది. అదేవిధంగా ఇతర రాష్ట్రాల్లో చదువుతున్నటువంటి బిసి విద్యార్థులకు కూడా ఆర్థిక సాయం అందినప్పటికీ ఎక్కువ మంది మన రాష్ట్రంలో పలు ప్రొఫెషనల్ వృత్తి విద్య కోర్సులను చదువుతున్నారు. వారందరికీ పూర్తిస్థాయి ఫీజు రీయింబర్స్‌మెంట్ రావడం లేదు. ర్యాంకు నిబంధన లేకుండా పూర్తిస్థాయి ఫీజులను చెల్లిస్తే బిసి విద్యార్థులు ఉన్నత విద్యలో మెరుగైన ఫలితాలనుసాధిస్తారు. అదే విధంగా మహాత్మా జ్యోతిరావుఫూలే విదేశీ నిధుల కింద సంవత్సరానికి కేవలం వందల సంఖ్యలోనే బిసి విద్యార్థులు విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారు. ఈపథకం కింద ఎక్కువ మంది విద్యార్థులు విదేశాలకు వెళ్లే విధంగా కాంగ్రెస్ పార్టీ పొందుపరిస్తే బావుండు. చివరగా బిసి డిక్లరేషన్‌కు సంబంధించినటువంటి అంశాలన్నీ బాగున్నప్పటికీ సంచార, అత్యంత వెనుకబడిన వర్గాలకు సంబంధించినటువంటి ప్రత్యేకమైనటువంటి హామీలు కూడా పొందుపరచాల్సింది. ఏదిఏమైనప్పటికీ బిసిలకు కావలసింది సామాజిక, ఆర్థిక, రాజకీయ సాధికారత కానీ బిసి ఆత్మగౌరవ భవనాలు కాదు. మన రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్నటువంటి ఎన్నికల్లో బిసిలకు ఎక్కువ సీట్లు ఇచ్చిన పార్టీగా, బిసి ముఖ్యమంత్రి అభ్యర్థి ప్రకటన లాంటి సానుకూల అంశాలు బిజెపిలో ఉన్నప్పటికీ బలమైన బిసి అభ్యర్థులను పోటీకి దించడంలో కొంత వెనుకబడి ఉంది. అదే విధంగా కాంగ్రెస్ పార్టీ బిసిలకు తక్కువ సీట్లు ఇచ్చినప్పటికీ వారు ప్రకటించినటువంటి ప్రధానమైనటువంటి అంశాలు బిసిలకు ఎక్కువగా ఉపయోగపడే విధంగా ఉన్నాయనే చెప్పవచ్చు. ఈ ఎన్నికల్లో బిసిలకు సంబంధించినటు వంటి ఓటు బ్యాంకు కీలకంగా మారుతున్నటువంటి పరిణామంలో బిసిల అభివృద్ధికి, సంక్షేమానికి పలు పార్టీలు ప్రకటించినటువంటి డిక్లరేషన్లు కూడా ఓటర్లను ప్రభావితం చేస్తాయని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదు. ●

# ఎన్నికల్లో సాంకేతికత ఫలించేనా?

పూసాల సత్యనారాయణ

ఎన్నికల సంఘం వినియోగించే ఆధునిక సాంకేతికత రాజకీయ నాయకుల ఆగడాలకు కళ్లెం వేసేనా! ఓటు హక్కు ఉన్న వారికి దిక్సూచి అయ్యేనా! అయితే ప్రజాస్వామ్యంలో ఓటింగ్ పద్ధతి గాడిలో పడినట్టే. ఎన్నికల నియమాలకు తిలోదకాలిచ్చి ఇష్టారాజ్యంగా వ్యవహరించే నాయకులకు సీ విజిల్ యాప్‌తో ముక్కుతాడు వేసినట్లే. ఓటర్లను ప్రలోభాలకు గురి చేసినా నిబంధనను పాటించకపోయినా దానికి సంబంధించిన వీడియోలను, చిత్రాలను యాప్‌లో నమోదు చేస్తే రెండు గంటల వ్యవధిలోనే చర్యలు తీసుకునే వెసులుబాటు కల్పించడం గొప్ప విషయం అయినా దీని గురించి ప్రజలలో అవగాహన లేదు. పబ్లిసిటీ అంతకన్నా లేదు. అనుమతులు లేకుండా సభలు సమావేశాలు జరిపినవారిపై ప్రభుత్వం చర్యలు తీసుకున్న దాఖలాలు కనబడవు. ప్రధాన ఎన్నికల అధికారి నిర్లక్ష్యం వహించిన అధికార పార్టీ ఒత్తిడికి లొంగిపోయినా ఫలితాలు శూన్యం. కొత్తగా వచ్చిన సువిధ యాప్‌తో ఎన్నికలబరిలో దిగిన వారు కార్యాలయానికి వెళ్లకుండానే సభలు నిర్వహించడానికి అనుమతులకు అవకాశం కల్పించింది. 48 గంటల ముందు ఈ యాప్‌లో నమోదు చేయవలసి ఉంటుంది. పోలీసు రెవెన్యూ ఎన్నికల సంఘం అధికారులకు సువిధ యాప్‌లో లాగిన్ సౌకర్యం కూడా కల్పించబడినది. నిబంధనలు నియమావళికి అనుగుణంగా ఉంటేనే అనుమతులు మంజూరు చేయడం జరుగుతుంది. విరుద్ధంగా ఉంటే తిరస్కరించడం జరుగుతుంది. కారణాలు సైతం చెప్పడం ద్వారా కొత్త విధానానికి నాంది పలికింది. ఎన్నికల సంఘం తీసుకొంటున్న చర్యలు అద్భుతంగా ఉన్నా అమలుకు నోచుకుంటాయా అన్నదే అనుమానం. ఓటును ఎలా సద్వినియోగం చేయాలి. దాని విలువ ఏంటి మొదలైన విషయాల గురించి ప్రజలలో అవగాహన కల్పించాలి. 'ఓటు పిచ్చివాడి చేతిలో రాయి' అయితే ప్రజాస్వామ్యం కుప్పకూలిపోతుంది. దీనిని తీవ్రంగా పరిగణించి ఆచితూచి సమర్థవంతమైన అభ్యర్థికి ఓటు వేయవలసిన అవసరం ఉంది. అభ్యర్థి నేరచరిత్ర ఆస్తుల వివరాలు తెలుసుకోవడానికి ఎన్నికల సంఘం మరో అడుగు ముందుకు వేసి 'నో యువర్ కాండిడేట్ కె.వైసి' ప్రత్యేక వెబ్ సైట్‌ను రూపొందించడం ముదావహం. నామినేషన్ సందర్భంగా దాఖలు చేసిన ప్రమాణ పత్రాలను ఇట్టి వెబ్‌సైట్‌లో చూసే సౌకర్యం కల్పించారు. ఇది కాకుండా నలభైశాతంపైగా





వైఫల్యం ఉన్నవారికి ఎనభైఏళ్లకుపైబడిన వారికి ఇంటి వద్ద నుండే ఓటింగ్‌లో పాల్గొనడానికి ఈసి మొదటిసారి అవకాశం కల్పించడం గమనించదగిన విషయం. సెల్‌ఫోన్‌లో యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని మొబైల్ సహాయంతో రిజిస్టర్ చేసుకొని ఓటిపి ఆధారంగా పాస్‌వర్డ్ క్రియేట్ చేసుకోవచ్చు. పోటీచేసే అభ్యర్థులకు వాహనాల వాడకం కూడా కట్టుదిట్టం చేయడం శుభపరిణామం. యాప్ ద్వారా మాత్రమే అనుమతులు తీసుకోవాలి. రెండు వాహనాల కన్న ఎక్కువ వాడుకోదల్చుకుంటే అనుమతి తప్పనిసరి. లేనియెడల వాహనాలు సీజ్ చేయబడతాయి. ఎలక్షన్‌లలో దొరికే నగదు, మద్యం, డ్రగ్స్, బహుమతులు ఎప్పటికప్పుడు ఆయా సంస్థలకు అప్పగించడానికి డబ్బును బ్యాంక్‌లో డిపాజిట్ చేయడంతోపాటు ఐటి శాఖను సకాలంలో అప్రమత్తం చేయడానికి ఎలక్షన్ సీజర్ మేనేజ్‌మెంట్ సిస్టంఅనే యాప్‌ను తీసుకొని రావడంతో అభ్యర్థి ఆటలు సాగనివ్వకుండా చేయడం ప్రాధాన్యత సంతరించుకొంది. దీనితోపాటు ఎలక్ట్రానికల్లీ ట్రాన్స్మిటెడ్‌పోస్టల్ బ్యాలెట్ సిస్టం' ప్రవేశపెట్టడంతో పోస్టల్ బ్యాలెట్ జారీ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించవచ్చు. ఓటర్లకు సహాయకారిగా ఉండేందుకు మై ఓటర్ హెల్ప్ లైన యాప్‌ను కూడా ప్రవేశపెట్టి ప్రత్యేకతను చాటుకున్నారు. సెల్‌ఫోన్‌లో డౌన్‌లోడ్ చేసుకొని ఓటర్ కార్డు నంబర్ నమోదు చేస్తే ఏ పోలింగ్ కేంద్రంలో ఓటు వేసే అవకాశం ఉందో వివరాలు తెలుసుకోవచ్చు. జాబితాలో పేర్లు ఉన్నాయాలేదా అన్న విషయం తెలుసుకోవచ్చు. ఎన్నికల దీపావళిలో నోట్ల కట్టలను గుట్టలుగా వెదజల్లే అవకాశం లేకపోవచ్చు. ఎన్నికల సంఘం మొదటిసారిగా ఫైనాన్షియల్ ఇంటెలిజెన్స్‌యూనిట్స్ ఏర్పాటు చేయడంతో ఆర్థిక అవకతవకలను అరికట్టవచ్చు. అభ్యర్థి ఆస్తులు ఆదాయం అప్పుల చిత్రాల విశ్లేషణ ప్రక్రియ కూడా చేపట్టడంతో అభ్యర్థి ఆగడాలకు కళ్లెం వేసినట్లే అవుతుంది. ఐటివారిని రంగంలోకి దించి ఎన్నికల ఖర్చు కేసులు ఆస్తులపై డేగ కన్ను వేసింది. ఎన్నికల కమిషన్ గట్టినిఘా ఏర్పాటు చేయడంతో అభ్యర్థుల్లో ఆందోళన ప్రారంభమైంది. నగదు వస్తురూపేణా పంపకాలు చేయాలంటే జంకుతున్నారు. గత ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని పకడ్బందీ చర్యలు చేపట్టడంతో ఎన్నికలు సక్రమంగా జరిగే అవకాశాలు కనబడుతున్నాయి. ఏదిఏమైనా ఓటర్లలో నీతి నిజాయితీ ఉండి ఓటును సద్వినియోగం చేసినప్పుడే ప్రజాస్వామ్యం బతికిబట్టకడుతుంది. చట్టాలు నిబంధనలు కఠినతరం చేసినప్పటికీ ఫలితం శూన్యమే. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వంలో అవినీతి పెచ్చు పెరిగితే ఆకలి కేకలు అంబరాన్ని అంటితే పాలకులతోపాటు ఓటు వేసినవారిది కూడా తప్పే. ఎందుకంటే అగ్నికి ఆజ్యం పోసింది ఓటర్లే కావడం విశేషం. ఓటు మన భవితకు పునాది. ఇప్పటికైనా ఓటు హక్కు గలవారు ఆధునిక సాంకేతికతను ఉపయోగించి ఓటును సద్వినియోగం చేసుకోవాలి. ●

# దళిత, గిరిజన మహిళల ఓట్లు కీలకమే

డాక్టర్ ఆసయ్య ఐఐఎస్

భారత పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థకు సాధారణ ఎన్నికలు ముఖ్యం. ఇప్పటికి 17సార్లు ఎన్నికలు జరిగాయి. 18వ సారి ఎన్నికలకు భారత్ సమాయత్తం అవుతుంది. ఎన్నికలలో భారత్ మొత్తం మీద 96 కోట్లపైగా యోజన ఓటర్లు ఉన్నారు. వీరిలో 43కోట్లమంది మహిళా ఓటర్లు ఉన్నారు. 96 కోట్ల ఓటర్లలో ఎప్పుడు అందరూ ఓటింగ్‌లో పాల్గొనలేదు. మొత్తం ఓట్లలో కేవలం 63 శాతం నుండి 68 శాతం వరకు మాత్రమే పోలైనాయి. అన్ని ఎన్నికల కమిషన్ లెక్కలు తెలుపుతున్నాయి. గెలిచిన నాయకులు కాని, ప్రధానులు, మంత్రులు గాని 50 శాతం కంటే ఎక్కువ ఓట్లు పొందలేదు. అంటే ఆ ఎన్నికలలో పోలైన ఓట్లలో మెజారిటీ ఓట్లను పొంది గెలుపును సాధించిన వారే. ప్రపంచంలో సజావుగా ఐదు ఏళ్లకు ఒకసారి ఎన్నికలు సజావుగా జరుగుతున్న దేశాలలో భారతదేశం ఒకటి. అతిపెద్ద ప్రజాస్వామిక దేశమైన అమెరికా ఈ రెండు దేశాలలో ఎన్నికలలో కాలమానం ప్రకారం ఖచ్చితంగా ఎన్నికలు జరగడంకద్దూ. భారతదేశంలో మహిళల ప్రాతినిధ్యం చాలా తక్కువ. కారణం మన సంస్కృతి, సంప్రదాయాలు అడ్డువస్తుంటాయి. భారతదేశంలోనున్న 96కోట్ల మంది ఓటర్లలో సగం మంది 48 కోట్ల మంది మహిళలే. మహిళల్లో ఎక్కువ మంది ఓటింగ్‌లో పాల్గొనేది బడుగు, బలహీనవర్గాల వారే. అంటే ఆ మహిళలు తక్కువ ఆదాయ వర్గాల వారు. ఒంటరి మహిళలు ఎక్కువగా ఎన్నికల ఓటింగ్‌లో పాల్గొంటారు. దిగువ తరగతి మహిళలు ఎక్కువ మంది నిరక్షరాస్యులే ఎక్కువ. వీరి పార్టనర్స్ ఎక్కువగా ఎన్నికల పండుగలో పాల్గొంటారు. వారితోపాటు ఈ మహిళలు కూడా ఊరేగింపులు, బహిరంగ సభలలో పాల్గొనడంతోపాటు ఆయా పార్టీలకు తమ మద్దతును బహిరంగంగా తెలుపుతారు. మగవారితోపాటు సమానంగా 'ఆడవారు' కూడా ఎలక్ట్రరల్ పాలిటిక్స్‌లో పాల్గొంటుంటారు. 2011 తరువాత గ్రామపంచాయతీ రాజ్ చట్టంను అనుసరించి ప్రాతినిధ్యం చట్టం అమలులోకి వచ్చింది. అందువలన ఎంపిలుగా, ఎమ్మెల్యేలుగా జెడ్‌పి ఛైర్మన్లు, సభ్యులు మండల ఛైర్మన్, సభ్యులుగా మహిళలకు 33 శాతం రిజర్వేషన్లను సీట్లు అనధికారికంగాను, మహిళలకు సర్వీసుల్లోను, చట్టసభల్లోను అమలు చేయడం జరుగుతుంది. జాతీయ, రాష్ట్రస్థాయిలో మహిళా కాండిడేట్స్ పోటీ చేయడానికి తగినంత మంది మహిళా నాయకులు ముందుకు రావడం లేదు. అందుకే పార్లమెంటులో లోక్‌సభ ఎన్నికలలో పోటీచేయడానికి మహిళా సభ్యులు దొరకరు. పాలకపక్షం తరపున మహిళా అభ్యర్థులుంటారు. కాని ప్రతిపక్ష పార్టీకి మహిళా అభ్యర్థులు దొరకరు. కారణం తమ అభ్యర్థులు దొరకరు. 1952లో లోక్‌సభకు ఎన్నికయిన మహిళా సభ్యులు 18మంది మహిళలు ఎన్నికైతే 1957లో 22 మంది ఎంపిలు మహిళలు ఎన్నికయ్యారు. 1962లో 31 మంది 1967లలో 29 మంది మహిళా ఎంపిలు ఎన్నియ్యారు. 1971లో 21 మంది మహిళా ఎంపిలు ఇందులో ఇందిరాగాంధీ కూడా ఉన్నారు.



1977లో 19 మంది, 1980లో 28 మంది, 1985లో 43 మంది, 1989లో 29 మంది, 1992లో 38మంది అలా మహిళల సంఖ్య పెరుగుతూ 2014లో 62 మంది, 2019లో 63మంది ఎన్నికయ్యారు. వీరిలో బిజెపివారే ఎక్కువ మంది ఉన్నారు. ఎన్నికైన మహిళలందరూ ఉన్నత కులాల మహిళలేనని చెప్పవచ్చు. బడుగు, బలహీన, దళితులు, గిరిజన మహిళల ఓటర్లే ఎక్కువగా ఓటింగ్‌లో పాల్గొన్నారు. కాని వారు ప్రభుత్వంలో పనులు చాలా సులభంగా చేయించుకుంటారు. వారికి ప్రభుత్వంలో పలుకుబడి వారి వారి కుటుంబాలను బట్టి ఉంటుంది. పేద మహిళా ఓటర్లు దళిత, గిరిజన మహిళా ఓటర్లు సాధారణ ఎన్నికల కార్యకలాపాల ఊరేగింపులు, ఎన్నికల ప్రచారం తదితర విషయాలలో పాల్గొంటారు. ఈ మహిళలకు పార్టీల వారు ఆర్థిక సహాయాన్ని అందించుతారు. ప్రతి ఐదు సంవత్సరాలకు వచ్చే ఎన్నికలలో మహిళల సంఖ్య పెరుగుతూ వచ్చింది. 1980 తరువాత మహిళల ప్రాతినిధ్యం పెరుగుకుంటూ వచ్చింది. మహిళలకు టిక్కెట్లు ఇచ్చిన పార్టీలు జాతీయపార్టీలే. స్థానిక ప్రాంతీయంగా ఎన్నికలలో పాల్గొనే అవసరతను 1993, 1994 చట్టాలు కల్పించాయి. అదే విధంగా గిరిజన మహిళలు ఎన్నికలలో పాల్గొనే చట్టం పెసా చట్టం కల్పించింది. 1993, 1994 పంచాయతీ, మున్సిపాలిటీ చట్టాల ద్వారా మహిళా ప్రతినిధులు పంచాయతీరాజ్ చట్టంలో ప్రత్యక్షంగా ఎన్నుకోబడే గ్రామపంచాయతీ ప్రసిడెంట్, మండల ప్రసిడెంట్లు, జిల్లాపరిషత్ ఛైర్మన్లలలో మహిళలు 33శాతం రిజర్వేషన్ల అమలు కావాలి. లేని యెడల కేంద్రం పంచాయతీ సంస్థలకు ఇచ్చే నిధులు అందవు. అంటే మహిళల ప్రాతినిధ్యం తప్పనిసరిగా ఉండాలి. అదే రీతి కేంద్రప్రభుత్వం ఆర్థికశాఖ ద్వారా అందే నిధులు ముఖ్యంగా ఫైనాన్స్ కమిషన్ ఇచ్చే నిధుల విడుదలలో మహిళల ప్రాతినిధ్యం పాటించాలి. ప్రాంతీయంగా స్థానిక సంస్థలకు జరిగే ఎన్నికలలో మహిళలకు ప్రాతినిధ్యం ఆర్థిక గ్రాంట్లు, నిధులు పొందడానికి కల్పిస్తున్నారు. అలాగే రాష్ట్రస్థాయిలో జరిగే ఎమ్మెల్యే, ఎంపిలు, ఎమ్మెల్సీ ఎన్నికలలోకూడా ప్రాతినిధ్య మహిళల కల్పించితే వారి సమస్యలకు పరిష్కారం సూచించుతారు. భారత్ పురుషాధిక్యత సమాజం కనుక రాజ్యసభలో కాని, రాష్ట్ర కౌన్సిల్‌లలో కాని మహిళలకు ప్రాతినిధ్యం ఉండుటలేదు. కనుక ఇటీవల కాలంలో బిజెపి కేంద్ర ప్రభుత్వం తనకున్న పార్లమెంటరీ మెజారిటీతో 2024ప్రాతినిధ్య చట్టాన్ని తెచ్చారు. ఆ చట్టం ద్వారా మహిళలకు 2026సంవత్సరం తారువాతనే చట్ట సభలలో ప్రాతినిధ్యం లభిస్తుంది. ఈ చట్టం యుపిఎ ప్రభుత్వ హయాంలో రాజ్యసభలో ఆమోదించగా 24 సంవత్సరాలుగా పెండింగ్‌లో పడిపోయింది. కాని 2024 ఎన్నికలను దృష్టిలో ఉంచుకొనిఈ మహిళా రిప్రజెంటేషన్ బిల్లు 2023ను ఆమోదింపచేశారు. ఆమోదించిన వెంటనే మహిళలకు ప్రాతినిధ్యం లభించకుండా 2026 తరువాతనే అమవుతుందని షరతులు విధించడం సబబుగాలేదు. ఏదిఏమైనా కాలయాపన జరిగిన 25సంవత్సరాలతర్వాత బిల్లుపాసైంది. కాని మహిళా రిప్రజెంటేషన్ చట్టం 2023లో కూడా కొన్ని లొసుగులు ఉన్నాయి. ఎస్సీ, ఎస్టీలకు బిసి మహిళలకు వారి నిష్పత్తి ప్రకారం ప్రాతినిధ్యం లభించవలసి ఉంది. తద్వారా దిగువ తరగతి మహిళలు కూడా పార్లమెంటులోను, రాష్ట్ర శాసన సభలలోను ప్రాతినిధ్యం పొందే వెసులుబాటు కలుగుతుంది. రాష్ట్రాలఎన్నికలైన, కేంద్రంలో సాధారణ ఎన్నికలైనా 'జెండర్ ఈక్వాలిటీ' ఉండాలని చట్టం పేర్కొంటుంది. కనుక బడుగు, బలహీనవర్గ మహిళలు కేవలం ఓటర్లుగానే ఉండిపోకుండా చట్టసభలలో ప్రాతినిధ్యం పొందే అవకాశాలు 2026 తర్వాత మెరుగవుతాయి. ●

## 17న బస్సుయాత్రను జయప్రదం చేయండి

నందిగామ, నవంబరు 14, ప్రభాతవార్త : 17 సాయంత్రం 4 గంటలకు తలపెట్టిన సామాజిక సాధికార బస్సు యాత్ర నిర్వహిస్తున్నామని ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్‌కుమార్ మంగళవారం మీడియాకు తెలిపారు. ఆ క్రమంలో ఆయన మాట్లాడుతూ ఈ యాత్ర నందిగామ చరిత్రలో



నిలిచిపోయేలా పదివేల మందితో సభ నిర్వహించనున్నట్లు ఎమ్మెల్సీ పేర్కొన్నారు. ఈ బస్సు యాత్రలో ప్రతి ఒక్క వైసిపి కార్యకర్తలు నాయకులు ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీ అనుబంధ సంఘాల వారు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసినదిగా కోరారు. కార్యక్రమంలో బొల్లినేని శ్రీనివాసరావు బండారు వెంకటరావు, వేమా సురేష్, మార్త శ్రీనివాసరావు, అద్దంకి మనిబాబు తదితర వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా నెహ్రూ జయంతి

కంచికచర్ల, నవంబరు 14, ప్రభాతవార్త : భారత మాజీ ప్రదాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి బాలలు దినోత్సవం సందర్భంగా కంచికచర్ల నెహ్రూ సెంటర్‌లో జవహర్‌లాల్ నెహ్రూ విగ్రహానికి ఎన్‌టిఆర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మందా వజ్రయ్య, వేల్పుల శివకృష్ణ,




కూచిపూడి మోహన్‌రావు, సూదుల పూర్ణచంద్రరావు తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆ క్రమంలో మందా వజ్రయ్య మాట్లాడుతూ భారతదేశ మొదటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ చేసిన సేవలను కొనియడారు. బాలబాలికలను నెహ్రూ ఎంతో ఇష్టపడిన కారణంగా ఆయన పుట్టిన రోజును బాలల దినోత్సవంగా జరుపుకుంటున్నామని, ఏడు దశాబ్దాలుగా బాలల మదిలో పదిలంగా ఇంకా నిలిచిపోయారన్నారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మందా వజ్రయ్య, ఎన్‌టిఆర్ జిల్లా కాంగ్రేస్ పార్టీ కార్యదర్శులు వేల్పుల శివకృష్ణ, కూచిపూడి మోహన్‌రావు, సూదుల పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ సీఓపిడి దినోత్సవంపై అవగాహన

విజయవాడ, నవంబర్ 14, ప్రభాతవార్త :భారతదేశం యొక్క. ఆత్మీయ ఆరోగ్య విధానంలో 2025 నాటికి దీర్ఘకాలిక శ్వాసకోశ, సహజంగా సంక్రమించని వ్యాధుల వల్ల కలిగే మరణాలని 25శాతం తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకుంది. క్రానిక్ అబ్స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్ అనేది ఒక ప్రధాన సమస్య కాగా, సీవోపిడి నిర్ధారణచేయబడిన రోగులలో 54శాతం మందికి ఈ వ్యాధి గురించి ఏటువంటి అవగాహన లేదని ఇటీవలి అద్యయనంలో వెల్లడించింది. ప్రపంచ సీఓపిడి దినోత్సవం సందర్భంగా వ్యాధి నియంత్రణ, జీవన నాణ్యత ఆయుర్దాయం మెరుగు పర్చటంలో వ్యాధి అవగాహన యొక్క ప్రదానపాత్రను హైలైట్‌చేస్తూ శ్వాస అనేది జీవితం, ముందుగా చర్య తీసుకోండి అనే ప్రపంచ థీమ్‌తో దేశవ్యాప్తంగా వైద్య నిపుణులు ఏకమయ్యారని విజయవాడ సీఓపీడీ పల్మనాలజిస్ట్ అండ్ ఇంటేన్సి విస్ట్ డాక్టర్ కె.అనిల్‌కుమార్ పేర్కొన్నారు.

## గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభం

ఎ కొండూరు, నవంబరు 14, ప్రభాతవార్త : ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండల శాఖ గ్రంధాలయంలో 56వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలను గ్రంధాలయ అధికారి పి.సత్యప్రసన్న కుమారి ఆధ్వర్యంలో స్ధానిక పాఠశాల హెడ్మాస్టర్ దుర్గారావు చేతుల మీదుగా ఘనంగా మంగళవారం ప్రారంభించారు. ఈ నెల 14 నుండి 20 వరకు ఈ గ్రంధాలయ వారోత్సవాల్లో భాగంగా 15న పుస్తక ప్రదర్శన 16న ప్రముఖుల ఉపన్యాసం, 17న కవి సమ్మేళనం, 18న చిత్రలేఖనం, క్విజ్, వ్యాసరచన దేశభక్తి పోటీలు నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. 19న ముగ్గుల పోటీలు 20న వారోత్సవాల ముగింపు కార్యక్రమం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో పాల్గొని గెలుపొందిన వారికి బహుమతులు అందచేయనున్నట్లు సత్యప్రసన్నకుమారి తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో గ్రంధ పాఠకులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. చాచా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.



## క్షతగాత్రునికి ఆర్థికసాయం

ఎ కొండూరు, నవంబరు 14, ప్రభాతవార్త: ఎ కొండూరు మండలం గొల్లమందల తండా గ్రామానికి చెందిన బాణావతు పంచాలి అనే గిరిజన లంబాడా వ్యక్తి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి చేరుకున్న ప్రమాద బాధితుడు పంచాలికి రూ.5వేలు ఆర్థిక సాయం అందించిన తన ఉదార స్వభావాన్ని ఎ కొండూరు ఎంపిపి కాలసాని నాగలక్ష్మి భర్త మండల వైసిపి యూత్ అధ్యక్షుడు కాలసాని చెన్నారావు (రాడ్) చాటుకున్నారు. మండల పరిధిలోని 21 గ్రామ పంచాయతీల్లో ఏ ఒక్కరికి ఆపద వచ్చినా లేక వివిధ కారణాల వల్ల ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న అనేక మంది బాధాతప్త హృదయులకు కుల మత వర్గ విచక్షణ లేకుండా పార్టీలు జెండాలు చూడకుండా తన ఉదార స్వభావంతో తనకు తోచిన విధంగా ఆర్థిక సాకారం అందిస్తూ వారికి చేయూత నందించడం చెన్నారావు (రాడ్) మానవతా విలువలకు దర్పంగా నిలవడం పట్ల ఎస్సీ, ఎస్టీ బిసి ముస్లీం మైనార్టీ వర్గాల ప్రజలు, వివిధ రంగాల్లో క్రీడాకారులు మహిళలు, యువతీ యువకులు ఆయన సేవాభావాన్ని అభినందించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మెంబర్ పి.మల్లేశ్వరరావు, చిమట రామకృష్ణ (రేజా), వైస్ ప్రెసిడెంట్ ధారవతు విజయ్ తదితరులు పాల్గొన్నారు.



## గిరిజన సంక్షేమ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం



ఎ కొండూరు, నవంబరు 14, ప్రభాతవార్త : ఎ కొండూరు మండలం చైతన్య నగర్ అడ్డరోడ్డు వద్ద ఉన్న గిరిజన సంక్షేమ పాఠశాలలో హెడ్ మిస్ట్రెస్ జి.కవిత నవంబర్ 14 జవహర్‌లాల్ నెహ్రూ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చాచా నెహ్రూకు పిల్లలంటే ఎంతో ఇష్టమని అందువల్లే ప్రతి ఏడాది నవంబర్ 14వ తేదిని బాలల దినోత్సవంగా జరుపుకుంటామని హెడ్ మిస్ట్రెస్ కవిత తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎంపిపి కాలసాని నాగలక్ష్మి మండల వైసిపి యూత్ అధ్యక్షుడు కాలసాని చెన్నారావు (రాడ్) ఎంపిటిసి మెంబర్ సిద్ధం పద్మ, వెంకటేశ్వరరావు మండల గృహ సారధుల కన్వీనర్ మాజీ సర్పంచ్ దాసరి సతీష్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు. పండిట్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

# అమరావతి వార్త



## ఎయిర్‌పోర్టు కారిడార్ బ్యూటిఫికేషన్‌ను పెంచండి : వీఎంసి కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విజయవాడ కార్పొరేషన్,నవంబరు 14,ప్రభాతవార్త: ఎయిర్‌పోర్టు కారిడార్ బ్యూటిఫికేషన్‌ను పెంచమని మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్,స్పెషల్ ఛీఫ్ సెక్రటరీ వై.శ్రీలక్ష్మి ఆదేశించారు. రామవరప్పాడు రింగ్ నుండి గన్నవరం వరకు జరుగుతున్న కారిడార్ పనుల్లో నూతనంగా మోడల్‌గా నిర్మించిన గ్రిల్స్ బ్యూటిఫికేషన్ చూసి విజయవాడ అందాలను పెంచడానికి



గ్రిల్స్ పెంచమని ఆదేశించడమ ఏ కాక,దారి వెంట నున్న ఎలక్ట్రికల్ పోల్స్ మల్టీ కలర్స్‌తో పెయింటింగ్‌ను వేయమన్నారు. రామవరప్పాడు రింగ్ వద్ద నుండి గన్నవరం వరకు జరుగుతున్న ఎయిర్‌పోర్ట్ కారిడార్ నిర్మాణ పనులు విజయవాడ నగర అందాలను కూడ విరజిమ్మే విధంగా ఎంతో సుందరంగా రూపుదిద్దుకుందన్నారు. ఈ పర్యటనలో అడిషనల్ కమీషనర్ ప్రాజెక్ట్స్ కెవి సత్యవతి,చీఫ్ ఇంజనీర్ ప్రభాకర్,చీఫ్ మెడికల్ ఆఫీసర్ రత్నావళి,జుబిన్ సిరన్ రాయ్,అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్ఎన్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు సిఎం పర్యటనకు విస్తృత ఏర్పాట్లు

మాచర్ల, నవంబర్ 14 ప్రభాతవార్త: పల్నాడు ప్రజల ఏడు దశాబ్ధాల కల నెరవేర్చేందుకు మాచర్లకు వస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి ఘన స్వాగతం పలికేందుకు ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఆయన సోదరుడు వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకట్రామిరెడ్డిల నేతృత్వంలో అట్టహాసంగా ఏర్పాట్లు చేస్తున్నారు. అడుగడుగునా స్వాగత ఫ్లెక్సీలు ఏర్పాటయ్యాయి. రహదారులు తమ రూపు రేఖలు మార్చుకొని ఎంతో సుందరంగా దర్శనమిస్తున్నాయి. ఫ్లెక్సీల జోరు మరింత ఊపందుకుంది. పట్టణమంతా పండుగ వాతావరణం నెలకొంది. ఎటువంటి అవాంఛనీయ



సంఘటనలు తలెత్తకుండా ఉండేందుకు అధికారులు పటిష్ట చర్యల్లో నిమగ్నమయ్యారు. వేలాదిగా తరలివచ్చే ప్రజలు ఇబ్బంది పడకుండా ఉండేందుకు అన్ని చర్యలు తీసుకున్నారు. మంచినీరు, విద్యుత్ తదితర సదుపాయాలను నిరంతరాయంగా అందేలా చూస్తున్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్, జిల్లా ఎస్పీ కలిసి సెయింట్ ఆన్స్ పాఠశాలలోని హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలించారు. సీఎం జగన్‌ను కలిసేందుకు వచ్చే వారి పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రోటోకాల్ తదితర అంశాలపై అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రధానంగా బందోబస్తు ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించారు. వందల సంఖ్యలో పోలీసు సిబ్బంది ఇప్పటికే పట్టణానికి చేరుకున్నారు. ముఖ్యమంత్రి కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అధికారులంతా కలిసికట్టుగా



కృషి చేస్తున్నారు. అనంతరం అత్యంత సుందరంగా ముస్తాబైన సభాస్థలికి చేరుకొని ఏర్పాట్లను పర్యవేక్షించారు. చెన్నకేశవ కాలనీలోని 12 ఎకరాల విస్తీర్ణంలో భారీ బహిరంగ సభకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. కాగా ఇప్పటికే జలవనరుల శాఖా మంత్రి అంబటి రాంబాబు, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు మాచర్లకు విచ్చేసి ఏర్పాట్లను పరిశీలించి వెళ్లారు.

**ముఖ్యమంత్రి పర్యటన వివరాలు:** ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఉదయం 10:35 గంటలకు హెల్‌ప్యాడ్‌లో పట్టణంలోని సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌కు చేరుకోనున్నారు. అక్కడి నుంచి కాన్వాయి బస్సులో రోడ్డుషో ద్వారా 11 గంటలకు సీఎం జగన్ సభా ప్రాంగణానికి చేరుకుంటారు. సభలో వరికపూడిశెల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు శంకుస్థాపన జరిపి అనంతరం ప్రజలను ఉద్ధేశించి ప్రసంగించనున్నారు. మధ్యాహ్నం 12:25 గంటలకు సమావేశం ముగించుకొని తిరిగి సెయింట్ ఆన్స్ స్కూల్‌కు చేరుకుంటారు. అక్కడ గంటపాటు నేతలతో సమావేశం కానున్నారు. పలు సమస్యలపై వచ్చే ప్రజలను కలవనున్నారు.

## పేదలకు, పెత్తందారులకు మధ్య యుద్ధం

విజయవాడ, నవంబర్ 14, ప్రభాతవార్త:రాష్ట్రంలో పేదలకు పెత్తందారులకు మధ్యయుద్ధం జరుగుతోందని హైకోర్టు అడ్వకేట్ పాలేటి మహేశ్వరరావు, ఎస్ఎస్‌డి రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సురేంద్రబాబు, మాజీ సైనికుడు, ఎస్ఎస్‌డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, గొల్ల వరప్రసాద్, తదితరులు పేర్కొన్నారు. ఎప్పుడూ పేదల పక్షాన నిలబడతానని మీటింగ్‌లో చెప్పుకునే సిఎం జగన్ 98% పేదలైన ఎస్సీ ఎస్టీ మైనార్టీ వర్గాల మీద నిజంగా ప్రేమ చిత్తశుద్ధి ఉంటే ప్రతిష్టాత్మకంగా నిర్మించిన సొంత ఇంటికల టిడ్కో ఇళ్లు దాదాపుగా 3లక్షల ఇళ్లు టిడిపి ప్రభుత్వ హయాంలోనే నిర్మించడం జరిగిందని, ప్రేమ చిత్తశుద్ధి చూపే వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత 50వేల ఇళ్లు రద్దు చేయగా ప్రస్తుతం 2లక్షల 50వేల ఇళ్లు మాత్రమే అందుబాటులో ఉండగా, అందులో కేవలం 15వేల ఇళ్ళు మాత్రమే పంపిణీ చేయడం జరిగిందని, అక్రమ మైనింగ్‌కి పాల్పడ్డ వారిపై వెంటనే చర్యలు తీసుకోమని కోర్టు ఆదేశాలిచ్చినా ఖాతరు చేయక ఎన్నటికి భూస్వాములు పెత్తందారుల పాలన చేస్తున్న సిఎం జగన్‌కు సరైన బుద్ది చెప్పాలని సమతాదళ్ విజ్ఞప్తి చేస్తుందన్నారు.



## అంబేద్కర్ స్మృతి వనం పనుల పరిశీలన

విజయవాడ కార్పొరేషన్,నవంబరు 14,ప్రభాతవార్త: పనుల నాణ్యతా ప్రమాణాలను క్వాలిటీ కంట్రోల్ అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలని మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్



పేర్కొన్నారు. మంగళవారం ఆయన స్వరాజ్య మైదానంలో జరుగుతున్న అంబేద్కర్ స్మృతి వనం పనులను పర్యవేక్షించారు. స్మృతి వనం లోపల జరుగుతున్న మ్యూజియం,సీలింగ్,ప్లాస్టింగ్ పనులను పరిశీలించి ఎటువంటి పొరపాట్లు లేకుండా నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. ఇప్పటికే 95 శాతం పనులు పూర్తి చేశామని,పనులు తుది దశకు చేరుకున్నాయన్నారు.

## పింక్ టాయిలెట్స్ ప్రారంభానికి సిద్ధం చేయండి

విజయవాడ కార్పొరేషన్,నవంబరు 14,ప్రభాతవార్త: పింక్ టాయిలెట్స్‌ల ప్రారంభానికి సిద్ధం చెయ్యమని మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం ఆయన అధికారులతో కలిసి బెంజి సర్కిల్ జంక్షన్‌లో నిర్మాణం పూర్తయిన పింక్ టాయిలెట్స్ (స్త్రీలకు ప్రత్యేకమైన టాయిలెట్)లను క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులను ప్రారంభానికి సిద్ధం చెయ్యమని సూచనలు చేశారు. టాయిలెట్స్‌లో ఏర్పాటు చేసిన తల్లులు తమ బిడ్డలకు పాలిచ్చేందుకు ఏర్పాటు చేసిన ప్రత్యేక గదిని,శానిటరీ న్యాప్కిన్స్ కోసం వెండింగ్ మిషన్‌ను,ప్రయాణాలు చేసే వారు ముఖం



కడుక్కుని ఫ్రెష్ అవ్వడానికి ప్రత్యేక సదుపాయాలు,బాత్‌రూంలను పర్యవేక్షించి అధికారులకు పలు సూచనలిచ్చారు. చుట్టుపక్కల సుందరీకరణ చేయమని అధికారులను ఆదేశించారు. బ ఎంజి సర్కిల్ జంక్షన్‌లో కొత్త ఫ్లై ఓవర్ బ్రిడ్జి దిగువన ఏర్పాటు చేసిన గ్రీనరీని అభివృద్ధిపర్చడంతో పాటు జంక్షన్ నందు పూర్తి స్థాయిలో పచ్చదనం పెంపొందించే విధంగా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని ఉద్యానవన శాఖాధికారులకు సూచించారు. రూ.20 లక్షలతో ఏర్పాటు చేసిన పింక్ టాయిలెట్స్‌ను త్వరలో ప్రారంభిస్తామని,ఈ పింక్ టాయిలెట్స్‌లో స్త్రీలకు అవసరమయ్యే అన్ని రకాల వసతులు,ఫీడింగ్ రూం,శానిటరీ నాప్కిన్స్ వంటి సదుపాయాలు కలిగి ఉన్నాయని,ఎక్కువగా రద్దీగా ఉండే బెంజి సర్కిల్ స్త్రీలకు ఉపయోగపడుద్దనే ఉద్దేశ్యంతో అక్కడ నిర్మించడం జరిగిందన్నారు. రోడ్లు,ప్రజా నివాస ప్రాంతాలు,వాణిజ్య ప్రాంతాలు,జనసమూహ ప్రాంతాలు, పరిశుభ్రంగా ఉంచుకోవడం వలన విజయవాడ నగరపాలక సంస్థ స్వచ్ఛ సర్వేక్షన్ 2023లో గార్బేజ్ ఫ్రీ సిటీగా సెవెన్ స్టార్ సాధించడం జరుగుతుందన్నారు. మహిళలు శానిటరీ నాప్కిన్‌లు,డైపర్లు,దూది సిరంజిలు,కాలం చెల్లిన మందులను నగరపాలక సంస్థ శానిటేషన్ సిబ్బంది విడిగా అందచేయాలని సూచించారు. జాతీయ స్థాయిలో మొదటి ర్యాంకు సాధించే దిశగా ప్రతి ఒక్కరి సమిష్టి కృషితో అభివృద్ధి పర్చుకోవాలన్నారు. ఈ పర్యటనలో అదనపు కమీషనర్(ప్రాజెక్ట్స్) కెవి సత్యవతి,చీఫ్ ఇంజనీర్ ప్రభాకర్,ఎఇ ఏఎస్ఎన్ ప్రసాద్,డిప్యూటీ సిటీ ప్లానర్ జుబిన్ శిరన్ రాయ్,ఏడిహెచ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కాకాని శివాలయంలో కార్తీక పూజలు

పెదకాకాని,నవంబర్14.ప్రభాతవార్త: పెదకాకాని శ్రీమల్లేశ్వర స్వామివారిదేవస్థానములో మంగళవారం వేకువాజామున నుండే భక్తులు యజ్ఞాలబావి వద్ద భక్తులు పుణ్యస్నానములు ఆచరించి



భక్తి శ్రద్దలతోఆలయప్రాంగములో ప్రదక్షణలు చేసి కార్తీకమాస దీపారాధనలు నిర్వహించినారు.అనంతరము శ్రీమల్లేశ్వరస్వామివారికి ప్రత్యేక అభిషేకములు జరిపించుకున్నారు. క్యూలైనులు ద్వారా భక్తులకు స్వామివారి దర్శనము త్వరగా అయ్యే విధముగా క్యూలైనులు నడిపారు.కార్తీకమాస సందండి నెలకొంది.కార్తీకమాస సాయం సంధ్యవేళ అర్చకస్వాములు ప్రత్యేకపూజలుచేశారు. అలయపాలకమండలి సభ్యులు గుమళ్ళ వెంకటరావు కార్తీకమాస మొదటిరోజు నిత్యఅన్నప్రసాద వితరణకు రూ.8000లు విరాళములు అందించారు.

## వరికపూడిసెల ప్రాజెక్ట్‌కు గతంలోనే వైఎస్ శంకుస్థాపన: కన్నా

సత్తెనపల్లి, నవంబర్ 14 ప్రభాతవార్త : మాచర్ల నియోజకవర్గ పరిధిలోని వరికపూడిసెల ప్రాజెక్ట్‌కు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి గతంలో శంఖుస్థాపన చేశారని రాష్ట్ర మాజీమంత్రి, సత్తెనపల్లి టిడిపి ఇన్‌చార్జి కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. పట్టణంలోని ఆయన కార్యాలయంలో మంగళవారం సాయంత్రం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అమరా వతిలో కాలచక్ర మహోత్సవ కార్యక్రమాలు జరిగినప్పుడు తాను నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ సందర్శనకు వెళ్ళానన్నారు. అప్పట్లో మంత్రిగా ఉన్న తనకు నాగార్జునసాగర్‌లోని కొందరు జర్నలిస్టులు



వరికపూడిసెల ప్రాజెక్ట్ గురించి తనకు వివరించడం జరిగిందన్నారు. అనంతరం మొట్టమొదటిసారిగా తాను వరికపూడిసెల ప్రాజెక్ట్ ప్రాంతాన్ని సందర్శించి దాని నిర్మాణం చేపడితే రైతులకు కలిగే మేలు గురించి అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖరరెడ్డికి వివరించడం జరిగిందన్నారు. అందుకు స్పందించిన ఆయన కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే వరికపూడిసెల ప్రాజెక్ట్‌కు శంఖుస్థాపన చేయడం జరిగిందన్నారు. కాగా నేడు ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి తన తండ్రి చేసిన శంఖుస్థాపన కార్యక్రమాన్ని విస్మరించి మళ్ళీ శంఖుస్థాపన చేయడాన్ని తాను తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు. రాజశేఖర్‌రెడ్డి శంఖుస్థాపన చేసిన అనంతరం కొన్ని అనుమతులు రాని కారణంగా అప్పట్లో ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టలేదని ఆయన తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ ఒక పథకం ప్రకారం రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో దొంగ ఓట్లు చేర్పించేందుకు తెర లేపారన్నారు. ఇప్పటికే ఓటర్ల జాబితాలో పలు అవకతవకలు జరిగాయని ఆయన అన్నారు. తహశీల్దార్ నుండి జిల్లా కలెక్టర్ వరకు తాము చేసే ఫిర్యాదులను పట్టించుకోవడం లేదన్నారు. సత్తెనపల్లి నియోజకవర్గంలో కూడా ఓటర్ల జాబితాలో పలు అవకతవకలు జరిగాయన్నారు. పట్టణంలో ఓటు హక్కు కలిగి జగనన్న కాలనీ ద్వారా పల్లెల్లో నివసిస్తున్న వారికి కొత్తగా ఓట్లు చేర్చుతున్నారని ఆయన ఆరోపించారు. ఓటు ఉన్నవారికి కొత్త ఓటు హక్కు కల్పించి తద్వారా రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్నారని ఆయన ఆరోపించారు.

## ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

పొన్నూరు, నవంబరు 14,ప్రభాతవార్త: వాహనచోదకులు తప్పని సరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని పొన్నూరు రూరల్ సిఐ మీసాల రాంబాబు కోరారు. చేబ్రోలు మండలం, నారాకోడూరు



గ్రామంలో ట్రాఫిక్ నియంత్రణపై అవగాహన కల్పించారు. వాహనచోదకులు తప్పని సరిగా వాహనానికి సంబంధించిన పత్రాలు, డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలన్నారు. మైనర్లు వాహనాలను నడపరాదన్నారు. మైనర్లకు వాహనాలు ఇస్తే వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ట్రిపుల్ రైడర్, అతివేగం పనికిరాదన్నారు. ట్రాఫిక్ నిబంధనలు తెలుసుకోవాలన్నారు. ఆటో డ్రైవర్లు పెద్ద పెద్ద సౌండ్ బాక్సులతో హోరెత్తిస్తూప్రయాణీకులకు అసౌకర్యం కలిగిస్తున్నారని, అలాంటివారిపై చర్యలు తీసుకొంటామన్నారు. అక్రమ రవాణా, ఓవర్ లోడింగ్ పనికిరాదన్నారు. రోడ్డు వెంబడి వ్యాపారాలు చేసేవారు ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా చూడాలన్నారు. నిర్దేశించిన ప్రాంతంలోపే వ్యాపారాలు చేసుకోవాలన్నారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ పోలీసువారికి సహకరించాలని కోరారు.

## కార్తీకమాసం పరమ పవిత్రం

పొన్నూరు, నవంబరు 14,ప్రభాతవార్త: కార్తీక మాసం పరమ పవిత్రమైన మాసమని, ఈ మాసంలో నిష్టతో పూజలు నిర్వహిస్తే మేలు జరుగుతుందని భక్తుల విశ్వాసమని, అందులో భాగంగా



అన్న సంతర్పణ కార్యక్రమాన్ని ప్రారంభించడం శుభపరిణామమని వ్యవసాయ మార్కెట్‌యార్డు ఛైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక శ్రీ సహస్ర లింగేశ్వరస్వామి, శ్రీ వీరాంజనేయస్వామి వారి దేవాలయ ప్రాంగణంలో కార్తీక మాసం నెల రోజులు దేవాలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం అన్న సంతర్పణ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు చెప్పారు. వట్టిప్రోలు రంగారావు, ఆకుల రామమోహన్, అమిరినేని సాంబశివరావు, భవనం వంశీరెడ్డి చేసిన ఆలోచన ఆచరణలోకి రావడం ఆ భగవంతుని కరుణాకటాక్షాల వల్లే జరిగిందన్నారు. వట్టిప్రోలు రంగారావు మాట్లాడుతూ తాను కార్తీక మాసంలో అనేక ప్రాంతాల్లో దేవాలయాలకు వెళ్ళానని, అక్కడకు వచ్చే భక్తుల కోసం అన్ని దేవాలయాల్లో అన్నసంతర్పణ నిర్వహించడం చూశానన్నారు. టెంపుల్ సిటీగా ప్రసిద్ధిగాంచిన స్వర్ణపురి పట్టణంలో కార్తీకమాసం సందర్భంగా వేలది మంది భక్తులు వస్తుంటారని, వారికి అన్న సంతర్పణ చేస్తే బాగుంటుందనే ఆలోచన వచ్చిందన్నారు. తనకు వచ్చిన ఆలోచనను స్నేహితులతో పంచుకోవడం, వారు కూడా సరే అనడంతో కార్యరూపం దాల్చిందన్నారు. అన్ని దానాల కన్నా అన్నదానమే మిన్న అన్ని ఆర్యోక్తిని అనుసరించి ఆ భగవంతుని కరుణా కటాక్షాల వల్లే జరిగినట్లుగా భావిస్తున్నామన్నారు.

## మహాకుంభాభిషేకాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలి

-ధర్మకర్తల మండలి సభ్యురాలు కిలారి లక్ష్మీ సరస్వతి

పొన్నూరు, నవంబరు 14,ప్రభాతవార్త: శ్రీ సుందరవల్లీ రాజ్యలక్ష్మీ సమేత సాక్షి శ్రీ భావనారాయణస్వామివారి మహ కుంభాభిషేకాన్ని అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించాలని ధర్మకర్తల



మండలి సభ్యురాలు కిలారి లక్ష్మి సరస్వతి అన్నారు. ధర్మకర్తల మండలి, మహాకుంభాభిషేక నిర్వహణ కమిటి సభ్యులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ నెల 27,28,29తేదీలలో నిర్వహించే కుంభాభిషేక మహోత్సవాన్ని సభ్యులతోపాటు, అర్చకస్వాములు కూడా ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలన్నారు. లోక కళ్యాణార్థం నిర్వహించే ఈ కార్యక్రమంలో పొన్నూరు, పరిసర ప్రాంతాల ప్రజలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. మహాకుంభాభిషేక కోసం దేవాలయం జరుగుతున్న వివిధ పనులను ధర్మకర్తల మండలి సభ్యులు పరిశీలించారు. పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయం అసిస్టెంట్ కమిషనర్ ఆర్.రవణమ్మ, శ్రీ సహస్రలింగేశ్వరస్వామి దేవాలయం కార్యనిర్వహణాధికారి తుల్లిమిల్లి శ్రీనివాస్, ఇరు కమిటీల సభ్యులు పులిపాక వెంకట సత్యసాయి వరప్రసాద్, సిహెచ్ఎల్ఎన్ ప్రభాకర్, కొల్లిపర శ్రీనివాస్, కొల్లిపర రమేష్‌బాబు, పల్లికల శ్యామ్‌ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాలను యువత ఉపయోగించుకోవాలి

పొన్నూరు, నవంబరు 14,ప్రభాతవార్త: గ్రంథాలయాలను యువత సద్వినియోగం చేసుకొని విశేషమైన పరిజ్ఞానాన్ని పొందాలని రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్ మందపాటి శేషగిరిరావు కోరారు. గుంటూరు జిల్లా గ్రంథాలయంలో మంగళవారం జరిగిన గ్రంథాలయ వారోత్సవాలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారాన్ని చేపట్టాక



గ్రంథాలయాలకు అధిక ప్రాధాన్యతనిచ్చి వాటి రూపు రేఖలను మార్చారన్నారు. గ్రంథాలయాలను గత ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేశాయన్నారు. ప్రస్తుతం అధునాతన సాంకేతిక పరిజ్ఞానం వృద్ధి చెందుతున్న తరుణంలో అందుకు తగ్గట్లుగా డిజిటల్ గ్రంథాలయాలను ప్రతి గ్రామంలో ఏర్పాటుకు ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారన్నారు. తరతరాల విజ్ఞానాన్ని అందించేవి గ్రంథాలయాలు, గ్రంథాలు అని అలాంటి వాటిని చక్కదిద్దుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. విద్యాశాఖ డైరెక్టర్ పయ్యావుల పార్వతి, కన్నా మాస్టర్, గ్రంథాలయ కార్యదర్శి రూనీ లక్ష్మి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులు రాణించాలి:మస్తాన్ వలి

పొన్నూరు, నవంబరు 14,ప్రభాతవార్త: క్రీడాకారులు జాతీయస్థాయిలో రాణించి పొన్నూరుకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్‌వలి అన్నారు. చేబ్రోలు మండలం, వడ్లమూడిలో మంగళవారం నిర్వహించిన బాలల దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొని



మాట్లాడారు. తొలుత భారతదేశ తొలి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం త్రో బాల్, వాలీబాల్ క్రీడల్లోనూ, స్కూల్ గేమ్స్ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి జక్కా శ్రీనివాసరావు, నాయకులు మండలనేని కోటయ్య, వేజండ్ల వరప్రసాద్, తోట నాగరాజు, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులు పిల్లలను చదివించాలి


-లయన్స్‌క్లబ్ స్వర్ణపురి మహిళా అధ్యక్షురాలు అనసూయాదేవి

పొన్నూరు, నవంబరు 14,ప్రభాతవార్త: తల్లిదండ్రులు తమ పిల్లలను చదివించాలని, చదువు ద్వారా ప్రయోజకులవుతారని లయన్స్‌క్లబ్ స్వర్ణపురి మహిళ అధ్యక్షుడు మన్నవ అనసూయాదేవి అన్నారు.



యానాది కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రంలో లయన్స్‌క్లబ్ స్వర్ణపురి మహిళ ఆధ్వర్యంలో బాలల దినోత్సవాన్ని నిర్వహించారు. అంగన్‌వాడీ సేవలను అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థుల అభిరుచులకు తగ్గట్లుగా తల్లిదండ్రులు చదివించాలన్నారు. చిన్నారులకు దుస్తులు, బిస్కట్లు, పెన్నులు తదితర సామా గ్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో మన్నె అమరేశ్వరి, పబ్బిశెట్టి ఉమాకుమారి, గారా కృష్ణకుమారి, కాట్రగడ్డ విజయలక్ష్మి, పరాశరం శేషుకుమారి పాల్గొన్నారు.

## స్వచ్ఛతతో ఓటర్ల జాబితా



పొన్నూరు, నవంబరు 14,ప్రభాతవార్త: స్వచ్ఛతతో ఓటర్ల జాబితా తయారుచేయడమే ధ్యేయంగా ఎన్నికల కమిషన్ పనిచేస్తుందని, అందులో భాగంగా నియోజకవర్గంలో ఓటర్ల జాబితా పారదర్శకంగా ఉండేందుకు ఇక్కడి సిబ్బంది పనిచేస్తున్నారని నియోజకవర్గ ఓటు నమోదు అధికారి యడ్లపల్లి హరిహరనాథ్ అన్నారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి వివిధ రాజకీయ పార్టీల నాయకులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. డబుల్ ఎంట్రీలు ఉన్నట్లయితే తొలగిస్తున్నట్లు చెప్పారు. ఫోటోలు కూడా ఒకే విధంగా ఉన్నట్లయితే వాటిని కూడా పరిశీలించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.సమావేశంలో తహశీల్దార్లు ఎస్.శ్రీకాంత్ కేదార్‌నాథ్, గోపాలకృష్ణ, మునిసిపల్ కమిషనర్ సిఎంఎ నయీం అహ్మద్, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ సివిఎల్ ఫణికుమార్, కార్యాలయ సూపరింటెండెంట్ వి.ప్రణతి, ఎన్నికల సీనియర్ అసిస్టెంట్ ఆనందరావు, నియోజకవర్గ ఆపరేటర్ లాల్, సిరాజ్, నాయకులు మాదల వెంకటేశ్వరరావు, బండ్లమూడి బాబూరావు, పఠాన్ అహ్మద్‌ఖాన్, గోపిశెట్టి వాసు, బొద్దులూరి రంగారావు తదితరులున్నారు.

## విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

బాపట్లరూరల్,నవంబర్14,ప్రభాతవార్త : విధుల పట్ల నిర్లక్ష్యం వహించినా,అవినీతికి పాల్పడిన శాఖా పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అన్నారు. స్థానిక జిల్లా



పోలీస్‌ప్రధాన కార్యాలయంలో మంగళవారం అధికారులతో నేర సమీక్షా సమావేశాన్నినిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ అధికారులు చట్ట పరిదిలో విధులు నిర్వహించాలన్నారు. చట్టాన్ని అతిక్రమించి అవినీతికి పాల్పడినా,ప్రలోభాలకు లోనైనా కఠిన చర్యలు తప్పవన్నారు.ఇతర ప్రభుత్వ శాఖల ఉద్యోగాలతో పోలిస్తే పోలీస్ ఉద్యోగం ఎన్నో సవాళ్ళతో కూడుకుందన్నారు. అ సవాళ్ళను అధికమిస్తూ నిబద్ధతతో విధులు నిర్వహించాలన్నారు. ప్రతి పోలీస్‌సిబ్బ ందికి వారి పోలీస్ స్టేషన్ పరిదిలోని గ్రామాలు,వార్డులను దత్తతుగా స్వీకరించి తరుచూ సందర్శిస్తూ ఉండాలన్నారు. అక్కడ జరిగే పరిణామాలను ఎప్పటికప్పుడు స్టేషన్ ఎస్‌హెచ్‌వోకు తెలియజేస్తూ ఉండాలన్నారు. క్రిందిస్థాయి సిబ్బ ంది సమర్థవంతంగా విధులు నిర్వహిస్తే నేరాలను కట్టడి చేయడం సులభతరం అవుతుందన్నారు. జిల్లాలో గంజాయి ని చాలా వరకు కట్టడి చేయగలిగామన్నారు. ఇదే విధంగా పనిచేస్తే రాబోయే రోజుల్లో జిల్లాలో గంజాయి నాటు సారాను పూర్తి స్థాయిలో కట్టడి చేయవచ్చునన్నారు. పేకాట ,కోడిపందాలు ఎక్కడా జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పోలీస్ సిబ్బంది రోజువారి విధులకు వెల్లేటప్పుడు తప్పని సరిగా లాఠీని తీసుకువెల్లాలన్నారు. పాఠశాల ,కళాశాలల వ ద్ద గస్తీని నిర్వహించాలన్నారు. బ్యాంకులు,ప్రధాన కూడలిలలో పోలీస్ నిఘా ఉండాలన్నారు. డిసెంబర్ 9వ తేదిన జరగబోయే మెగా లోక్ అధాలత్‌లో ఎక్కువ కేసులు రాజీ అయ్యే విధంగా ఇరుపక్షాల కక్షిదారులకు కౌన్సిలింగ్ నిర్వహించాలన్నారు. కార్తిక మాసం ప్రారంబంమైనందును బాపట్ల జిల్లాలోని సూర్యలంక,ఓడరేవు,నిజాంపట్నం బీచ్‌లో సముద్రతీరాలకు పవిత్రస్నానాలు అచరించడానికి ఎక్కువ సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉందన్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కల్గకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. సముద్రంలో నిర్ధిష్ట లోతుదాటి వెల్లకుండా కర్రలు పాతి వాటికి ఎరుపు రంగు జెండాలు కట్టాలన్నారు. నిరంతరం సముద్రంలో గస్తీ తిరగే విధంగా పడవలను ఏర్పాటు చేయాలన్నారు. కర్లపాలెం పోలీస్ స్టేషన్ పరిదిలో గతంలో జరిగిన హత్య కేసులో నిందితుడికి యావజీవకారాగారా శిక్ష పడటంలో కృషి చేసిన రూరల్ సిఐ వేణుగోపాల్‌రెడ్డి ,కర్లపాలెం ఎస్ఐ శివయ్య,హెడ్ కానిస్టేబుల్ హాబ్జల్ బేగ్,సిబ్బందిని ఆయన ప్రత్యేకంగా అభినందించి ప్రశంశా ప త్రాలను అందించారు.ఈ కార్యక్రమంలో అడిషన్ ఎస్పీ పి.మహేష్,రేపల్లె,బాపట్ల,చీరాల డిఎస్పీలు మురళీకృష్ణ,వెంకటేశులు,ప్రసాదరావు,ఎస్సీ,ఎసీ టి సెల్ డిఎస్‌పి రమణ,ఎఆర్‌డిఎస్‌పి ప్రేమ్‌కుమార్,అదికారులు,సిబ్బ ంది,తదితరులు పాల్గొన్నారు.

## జీవితాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్లేది పుస్తక పఠనమే

బాపట్ల,నవంబర్14,ప్రభాతవార్త : మనిషి జీవితాన్ని ఉన్నత స్థాయికి తీసుకువెల్లేది పుస్తకాలను మండల విద్యాశాఖాధికారి ఎస్.నిరంజన్ బాబు తెలిపారు. స్థానిక శాఖా గ్రంధాలయంలో మంగళవారం 56వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాల్లో బాగంగా బాపట్ల శాఖా గ్రంధాలయంలో వారోత్సవాలను



ఎంఈవో నిరంజన్ ప్రారంబించారు.ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ మనిషి జీవితం ఉన్నతస్థాయికి వెల్లాలంటే ప్రతి రోజూ గ్రంధాయానికి వెల్లి జ్ఞానాన్ని పెంచుకో వాలన్నారు.నేటి పోటీ ప్రపంచంలో యువతకు గ్రంధాలయాలు ఎంతగానో ఉపయోగప డతాయన్నారు. పోటీ పరిక్షలకు కూడా గ్రంధాలయాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. ఎంఈవో -2 డి.ప్రసాద్ మాట్లాడుతూ కందుకూరి విరేశలింగం పంతులు చెప్పిన విధంగా చిరిగినచోక్కా అయినా తోడుక్కో గాని మంచి పుస్తకాన్ని కోనుక్కో అని సూక్తిని విద్యార్థులకు తెలియజేసారు.మనకి మంచి మిత్రుడిగా పుస్తకాలు ఉంటాయన్నారు. గ్రంధాలయాధికారి వివాజిగణేష్ మాట్లాడుతూ బాపట్ల శాఖా గ్రంధాలయం నందు 26వేల పుస్తకాలు ఉన్నాయన్నారు. శాఖా గ్రంధాలయంలో 3500 మంది సభ్యులు ఉన్నారన్నారు. 30దిన,వార,మాస పత్రికలు,గ్రంధాలయానికి ప్రతి నెల వస్తాయన్నారు. అందువలన యువత గ్రంథాలయాన్నిసద్వినియోగం చేసుకుని ఉజ్వల భవిష్య త్‌కు బాటలు వేసుకోవాలన్నారు. ఫ్లోరంఫర్ బెటర్ కార్యదర్శి పిసి సాయిబాబు,,బాలసాయిప్రియ నరసింహారావు,హార్షత్‌కుమార్,పాఠకులు,విద్యార్థినీ,విద్యార్థులుతదితరులు పాల్గొన్నారు.

## వైకాపా పాలనలో వ్యవస్థలన్నీ నిర్వీర్యం

బాపట్ల,నవంబర్14,ప్రభాతవార్త : వైసిపి అరాచక పాలనలో వ్యవస్థలన్నింటిని నిర్వీర్యం చేశారని బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వేగేశన నరేంద్రవర్మ అన్నారు. స్థానిక



రైలుపేటలోని 4వ వార్డులో మంగళవారం ఇంటింటికి తెలుగుదేశం మీ మాటే నాబాట భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా టిడిపి నాయకులతో కలిసి టిడిపి కరపత్రాలు,చీర నిత్యావసర వస్తువుల సంచిని అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి పాలనలో రాష్ట్రాన్ని అదోగతి పాలు చేశారన్నారు. రాష్ట్రాన్ని ఎవిదంగాపరిపాలించాలో తెలియని వ్యక్తి చేతిలో మన రాష్ట్రం ఉండటం దురదుష్టకరం అన్నారు.రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమన్నారు.శాసనసభ్యులు కోనా రఘుపతి రోడ్ల వెడల్పులో అక్రమ ఇసుకు అమ్మకాలు,జగనన్న కాలనీలో అవినీతి చేస్తూ అవినీతికి పరాకాష్టగా మారారన్నారు. డ్రైనేజి వ్యవస్థను పట్టించుకోక పోవడంతో ప్రజలు ఇబ్బ ందులు పడుతున్నారన్నారు. చట్టాలన్ని వైసిపికి చుట్టాలుగా మారాయన్నారు. రాష్ట్ర ప్రజలు అంతా గమనిస్తూనే ఉన్నారన్నారు.రాబోయే రోజుల్లో వైసిపి ఆరాచక పాలన కు తగిన గుణపాఠం చెబుతారన్నారు.ఈ కార్యక్రమంలో పాటి పట్టణాధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు,టిడిపి నాయకుల ఫరీద్ మస్తాన్,పరిశా రమేష్‌గౌడ్,తాతా చిన్నబాబు,రాహుల్, సోమశేఖర్,కర్పూరపు మురళీ,విన్నకోట వీరయ్యానాయుడు,మారం శ్రీనివాసరావు,మందపాటి అంద్రేయ,వెంకటరావు,సూరగాని శేఖర్.,షేక్ షాఖా ఉప్పాల కృష్ణగౌడ్,కోటేశ్వరరావు, శివన్నారాయణ,మారుతిప్రసాద్,మోహాన్‌రావు,గోర్ల గోపి,మురళీ రాఘవేంద్ర,షేక్ ఖాన్,నాయకులు ,కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.

## జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

కొల్లూరు, నవంబర్ 14, ప్రభాత వార్త : జాతీయ గ్రంథాలయ 56వ వారోత్సవాల ప్రారంభోత్సవ



వేడుకలు కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల కేంద్రమైన కొల్లూరు శాఖ గ్రంథాలయంలో వారోత్సవ కార్యక్రమం నిర్వహించారు. తొలుత జవహర్‌లాల్ నెహ్రు చిత్రపటానికి కొల్లూరు మండల వైస్ ఎంపిపి మురాల రాంబాబు, కొల్లూరు మండల వైసిపి సీనియర్ నాయకులు కమ్మెల సాంబశివరావు, కనపర్తి మోహన్‌రావు, కొల్లూరుశాఖ గ్రంధాలయ అధికారి వై.రాంబాబులు పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమానికి గ్రంథాలయ అధికారి వై.రాంబాబు అధ్యక్షత వహించారు. మండల వైస్ ఎంపీపీ మురాల రాంబాబు మాట్లాడుతూ విజ్ఞానం కోసం విద్యార్థులకు గ్రంథాలయం ఎంతగానో ఉపయోగపడతాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైసిపి పార్టీ సీనియర్ నాయకులు కమ్మెల సాంబశివరావు, కనపర్తి మోహన్‌రావు, కొల్లూరుశాఖ అధికారి వై.రాంబాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

కొల్లూరు మండల పరిధిలోని అనంతవరం శాఖ గ్రంధాలయంలో 56వ జాతీయ గ్రంధాలయ



వారోత్సవాల ప్రారంభోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆశాఖ గ్రంధాలయంలో జవహర్‌లాల్ నెహ్రు చిత్రపటానికి గ్రామ స్పంచ్ అలపిర్త ఉషారాణి, గ్రామ పంచాయితీ కార్యదర్శి మనిరాజు, అనంతవరం గ్రామ గ్రంధాలయ అధికారి కనకదుర్గలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్రంధాలయ శాఖ అధికారి కనకదుర్గ మాట్లాడుతూ ఈనెల 14నుండి 20వ తేది వరకు 56వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలు జరుగుతాయని విద్యార్థులు హాజరై ఈ వారోత్సవ కార్యక్రమాలను విజయ వంతం చేయాలని ఆమె కోరారు. కార్యక్రమంలో విద్యార్దులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవం



రేపల్లె, నవంబర్ 14, ప్రభాతవార్త: పండిట్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని బాలలదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. భాష్యం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులు పలు పోటీలు నిర్వహించి బహమతులు అందించారు. అధ్యాపకులు, తల్లిదండ్రులు పాలొన్నారు.

## అరాచకపాలనకు ఐక్యతతో చరమగీతం పాడాలి

-మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్

పొన్నూరు, నవంబరు 14,ప్రభాతవార్త: రాష్ట్రంలో అరాచక పాలనను అంతమొందించేందుకు టిడిపి, జెఎస్పీ సమన్వయంతో పనిచేయాలని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ పిలుపునిచ్చారు.



మండల పరిధిలోని చింతలపూడి డీవిసి కళ్యాణమండపంలో మంగళ వారం జరిగిన తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. అరాచకపాలన అంతం చేసేందుకు జనసేనాని పవన్ కళ్యాణ్ ముందడుగు వేశారని, అధికారం అంటే పేద ప్రజలకు మేలు చేయడమేన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పార్టీ కార్యక్రమాల కోసం ప్రజలను కలవడం కోసం వైజాగ్ వెళ్తుంటే ప్రభుత్వం అడుగు అడుగున అడ్డంకులు సృష్టించడమే కాకుండా ఆయనను అడ్డుకొందన్నారు. అదేవిధంగా టిడిపి అధినేత చంద్రబాబునాయుడుపై కేసులు పెడుతూ వేధించడమే కాకుండా టిడిపి కార్యాలయంపై దాడి చేశారన్నారు. వైకాపా పాలన అంతమొందించేందుకు రెండు పార్టీలు కలిసి ఉమ్మడి కార్యాచరణతో అన్నదమ్ముల వలె కలిసి పోరాడుతామని తెలిపారు. జనసేన జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని కలిసి పనిచేయాలని జనసేన, టిడిపి నిర్ణయించుకొన్నాయన్నారు. పార్టీ అధినేత నిర్ణయమే తమకు శిరోధార్యమని గాదె స్పష్టం చేశారు. రాష్ట్ర రక్షణ కోసం ఎక్కువ తక్కువ అనే భావన వదిలి పనిచేయాలని ఇరు పార్టీల కార్యకర్తలకు సూచించారు. పొన్నూరు నియోజకవర్గంలో గత నాలుగున్నరేళ్ళుగా అభివృద్ధి నిలిచిపోయిందన్నారు. అరాచకాలు పెచ్చుమీరాయన్నారు. రానున్న ఎన్నికల్లో వైకాపాకు చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఇరు పార్టీలకు సంబంధించిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## నేటి బాలలే రేపటి నవ భారత నిర్మాతలు

పొన్నూరు, నవంబరు 14,ప్రభాతవార్త: నేటి బాలలే రేపటి నవ భారత నిర్మాతలని, వారి బంగారు భవిష్యత్తు కోసం మనమంతా కలిసి పనిచేద్దామని పిలుపునిచ్చిన ఏకైక ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ అని ఎస్ఎన్‌టి పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ కొలిపర్తి శివనాగేశ్వరరావు అన్నారు. స్థానిక



సాయినగర్‌లోని స్కూల్‌లో మంగళవారం బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పదోతరగతిలో ప్రతిభ చూపిన విద్యార్థులకు నగదు బహుమతులను అంద జేశారు. వారి తల్లిదండ్రులను శాలువా,బొకే, మెమొంటోతో ఘనంగా సత్కరించారు. క్రమశిక్షణ కలిగిన విద్యార్థులు వారి లక్ష్యాన్ని చేరుకోవడంలో వెనుకడుగు వేయరన్నారు. ప్రతి విద్యార్థి జవహర్‌లాల్ నెహ్రూ జీవిత చరిత్రను తెలుసుకోవాలన్నారు. ఆయన అడుగుజాల్లో నడవాలన్నారు. చాచా నెహ్రూ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. చదువు ద్వారానే అసమానతలు తొలిగిపోతాయన్న విషయాన్ని ప్రతి విద్యార్థి తెలుసుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులచే నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకొన్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు,పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## ముగిసిన శ్రీషిర్డీసాయినాథుని ఆలయ వార్షికోత్సవం

కొల్లిపర,నవంబరు 14 ప్రభాతవార్త: మండల కేంద్రం కొల్లిపరలోని షిర్డినగర్‌లో వెలసిన శ్రీషిర్డిసాయినాథుని 21 వ వార్షికోత్సవాలు చివరి రోజున భక్తులతో కిటకిట లాడింది.మంగళవారం



ఉదయాన్నే భక్తులు ఆలయానికి వచ్చి స్వామివారిని దర్శనం చేసుకున్నారు. శ్రీషిర్డిసాయినాథునికి ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు,ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ ప్రధాన అర్చకులు కొల్లిపర కుమారస్వామి, అర్చకులు కొల్లిపర కుటుం బరావు,పరాశరం జగన్నాధాచార్యులు శ్రీషిర్డిసాయినాథునికి ఉదయం నుండి రాత్రి వరకు పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేసారు.పండితులు కుమారస్వామి శ్రీషిర్డిసాయినాథుని చరిత్ర,మహిమలు గురించి భక్తులకు వివరించారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఓం సాయి శ్రీసాయి జయ జయ సాయి అనే నామంతో ఆలయ ప్రాంగణం హోరెత్తించారు.చల్లంగ కాపాడు సాయినాధా..అంటూ భక్తులు వేడుకున్నారు.అనంతరం భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించారు.వార్షికోత్సవం పురస్కరించుకుని కమిటీ సభ్యులు ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.కమిటీ సభ్యులు గుదిబండి చిన వెంకటరెడ్డి,కళ్ళం వీరారెడ్డి,అవుతు కృష్ణారెడ్డి,జొన్నల శివారెడ్డి,బొమ్మారెడ్డి ప్రభాకరరెడ్డి,కూరపాటి రవిశేఖర్‌రెడ్డి భక్తుల సౌకర్యార్థం తగిన ఏర్పాట్లు చేసారు.

## గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి

కొల్లిపర,నవంబరు 14 ప్రభాతవార్త: పేద విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని గ్రామపెద్ద ఆరిగ కోటిరెడ్డి పేర్కొన్నారు.మంగళవారం మండల పరిధిలోని మున్నంగి,తూములూరు,కొల్లిపర గ్రంథాలయాలలో శాఖా గ్రంథాలయ 56 వ వారోత్సవాలు



ప్రారంభమయ్యాయి.ఈ సందర భ్ంగా మున్నంగిలో జరిగిన సమావేశంలో కోటిరెడ్డి మాట్లాడుతూ వారోత్సవా లు పురస్కరించుకుని విద్యార్థులకు, మహిళ లకు వివిధ అంశాలలో అనేక పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొ నాలన్నారు.తూములూరులో జరిగిన శాఖా గ్రంధాలయ వారోత్సవాలలో రికార్డు అసిస్టెంటు సత్యమ్మ మాట్లాడుతూ దొంగలించలేనిది విజ్ఞానం ఒక్కటే అన్నారు.కొల్లిపర గ్రంథాలయాధికారి సుబ్బారావు గ్రంథాలయాల ద్వారా స్వాతంత్య్ర సమరయోధులు,గ్రంథాలయ ఉద్యమ నాయకులు విజ్ఞానాన్ని పెంపొదించుకొని పోరాటాలు చేయటం జరిగిందన్నారు.ఆయా కార్యక్ర మాల్లో గ్రంధాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్‌లు జొన్నల అంజిరెడ్డి,భీమవరపు సీతారామిరెడ్డి, తూములూరు ఉప సర్పంచ్ మర్రెడ్డి బ్రహ్మారెడ్డి,బద్దిగం శ్రీనివాసరెడ్డి,పాఠకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## నెహ్రూ ఆశయాలను నెరవేర్చటమే ఆయనకు అర్పించే నిజమైన నివాళి



కొల్లిపర,నవంబరు 14 ప్రభాతవార్త: నెహ్రు ఆశయాలను,ఆకాంక్షల్ని నెరవేర్చేలా విద్యార్థులు ఉత్తమ పౌరులుగా తయారవడమే ఆయనకు అర్పించే నిజమైన నివాళి అని హెచ్ఎం రాము,ఉపాధ్యాయుని సోమరౌతు లక్ష్మీకమల అన్నారు.మంగళవారం బాలల దినోత్సవం సందర్భంగా ఎంపిపిఎస్ (ఆర్) మున్నంగిలో విద్యార్థులకు వివిధ అంశాలలో పోటీలు నిర్వహించి బహుమతులు అందజేసారు.నెహ్రు జీవిత విశేషాలను టీచర్ లక్ష్మీకమల వివరించారు.జవహర్‌లాల్ చిత్రపటానికి పూలు వేసిన బాలబాలికలు ఘన నివాళులు అర్పించారు.భార్గవి,లక్ష్మీ,దివ్యబాయి ఉన్నారు.

## దేశాభివృద్ధి కాంగ్రెస్‌కే సాధ్యం: మోపిదేవి శ్రీనివాసరావు

రేపల్లె, నవంబర్ 14, ప్రభాతవార్త: దేశ అభివృద్ధి కాంగ్రెస్‌కే సాధ్యమని పిసిసి మాజీ సభ్యుడు



మోపిదేవి శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం ఆయన కార్యాలయంలో నెహ్రూ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మునిసిపల్ మాజీ వైస్‌చైర్మన్ కొల్లూరు వాసు, మాజీ సర్పంచ్ దామర్ల రాజారావు, సర్పంచ్ జయరామయ్య, రాము కోనపురెడ్డి వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

# ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందజేయాలన్నదే లక్ష్యంగా ముందుకు

యడ్లపాడు, నవంబర్ 14, ప్రభాతవార్త : పేద, మధ్యతరగతి ప్రజల అభ్యున్నతే ప్రధాన లక్ష్యంగా రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన రెడ్డి కృషిచేస్తున్నారని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల జీవితాలలో వెలుగు నింపే లక్ష్యంగా అనేక సంక్షేమ పథకాలను తీసుకువచ్చి వారి బ్యాంకు ఖాతాలలో నేరుగా వేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి ఏదేశంలో లేరని మండల పరిషత్ అధ్యక్షురాలు పిడతల ఝాన్సీ సాగర్ పేర్కొన్నారు.



మండల పరిధిలోని వంకాయలపాడు గ్రామ సచివాలయం వద్ద మంగళవారం వై ఏపి నీడ్స్ జగన్ కార్యక్రమంలో అమె ముఖ్యఅతిధిగా పాల్గొని సంక్షేమ పథకాలకు సంబంధించిన బోర్డులను స్ధానిక ప్రజా ప్రతినిధులతో కలసి అవిష్కరించారు. అనంతరం గత నాలుగేళ్ల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం అందించిన వివిధ పథకాలు అభివృద్ది పనుల వివరాలను తెలియజేసారు. ఈ సమావేశానికి గ్రామ సర్పంచ్ వడ్డేపల్లి నరిసింహారాజు అధ్యక్షత నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల అధ్యక్షులు ఘంటా శంకర్, జెఎస్‌కె మండల కన్వీనర్ అర్ చింతారావు, జెడ్పీటీసీ ఎమ్ వాసు, ఎంపీటీసీలు షేక్ నాజుల, బి బల్లయ్య, రవి హుస్సేన్, అలోకం వెంకట లక్ష్మీనారాయణ, చాగంటీ శ్రీధర్, యడ్లపాడు పిఎసిఎస్ చైర్మన్ బశల శివరామకృష్ణ, మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథ పఠనం విద్యార్థులకు ఎంతో మేలు

యడ్లపాడు, నవంబర్ 14, ప్రభాతవార్త : గ్రంధాలయాలు అధునిక దేవాలయాలని, గ్రంధాలయాలవల్ల విద్యార్ధుల మేధాశక్తి పెంపొందించుకోవచ్చునని, ఎన్నో రకాల పుస్తక పఠనాలు నిత్యం చేస్తుంటే విద్యార్ధులలో మేధోశక్తి పెంపొందుతుందని యడ్లపాడు గ్రామ సర్పంచ్ కారుచోల హేమ



మరియు విశ్రాంత ఎండోమెంట్ అధికారి పి గంగయ్యచౌదరి పేర్కొన్నారు. స్ధానిక యడ్లపాడు గ్రామంలోని శాఖ గ్రంధాల యంలో మంగళవారం ప్రారంభమైన 56వ గ్రంధాలయ వారోత్సవాలలో వారు ముఖ్యఅతిధులుగా పాల్గొని ప్రసంగించారు. తొలుత భారత మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సామ్రాజ్యం, గ్రంధాలయాధికారి సిహెచ్ అంజమ్మ, వై సంజీవరావు, శివరామకృష్ణ, ముత్తవరపు సాంబశివరావు, శీతారామయ్య మరియు గ్రామ పెద్దలు, పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

# బ్రూసెలోసిసె పశువులలో గర్భస్రావం అవ్వడానికి కారణం

యడ్లపాడు, నవంబర్ 14, ప్రభాతవార్త : బ్రూసెలోసిసె అనేది బ్యాక్టీరియా వల్ల వచ్చే వ్యాధి. ఇది పశువుల నుండి మానవులకు వ్యాపిస్తుందని, పశువులలో జ్వరానికి దారితీయవచ్చునని, గర్భం యొక్క చివరి త్రైమాసికంలో బ్రూసెల్లోసిస్ పశువులలో గర్భస్రావాలకు దారితీయటం జరుగుతుందని, పశువుల గర్భస్రావం ముందు, తదుపరి పారదర్శక పదార్ధాల విడుదల కారణంగా



కీళ్ళలో అర్ధరైటిస్ కూడా వచ్చే అవకాశం ఉంటుందని, చికిత్స మరియు నివారణ పూర్తిస్దాయిలో లేదని, ప్రాంతాలను బట్టి వ్యాధి అయిదు శాతం ఎక్కువగా ఉంటే దీనికి నిర్దేశించిన టీకాలను మూడు లేక నాలుగు నెలల పాటు అందజేయటం జరుగుతుందని, దీనికి సంబంధించి తెల్సుకునేందుకు వైద్యశాలలను సందర్శించటం జరుగుతుందని పల్నాడు జిల్లా నర్సరావుపేట డివిజన్ పశుసంవర్ధక శాఖ డిప్యూటి డైరెక్టర్ డాక్టర్ పి రామారావు పేర్కొన్నారు. మండల పరిధిలోని జగ్గాపురం, తిమ్మాపురం గ్రామాలలోని పశువైద్యశాలలను అయన మంగళవారం అకస్మికంగా సందర్శించి అయా గ్రామాలలో బ్రూసెలోసిసె సంబంధించి వ్యాధి లక్షణాలు వాటికి సంబంధించిన వివరాలను అడిగి తెల్సుకున్నారు. అయనతోపాటు యడ్లపాడు మండల పశువైద్యశాల సహాయ సంచాలకులు రాధాకృష్ణ, అయా పశువైద్యశాలల వైద్యులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను కలిసిన త్రికోటేశ్వరస్వామి ఆలయ పాలకవర్గ సభ్యులు

నరసరావుపేట, నవంబర్ 14 ప్రభాతవార్త : శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిని మంగళవారం ఆయన కార్యాలయంలో కోటప్పకొండ ఆలయ పాలకమండలి సభ్యులు



మర్యాదపూర్వకంగా కలిశారు. ఆలయ ఈవో గోలమారి శ్రీనివాసరెడ్డి, ఆలయ మేనేజర్ నాగిరెడ్డి, పాలకమండలి సభ్యులు, అర్చకులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా 2024 ఎన్నికల్లో హ్యాట్రిక్ విజయం సాధించి నిరంతర అభివృద్ధిని నియోజకవర్గానికి అందించాలని వారు ఆకాంక్షించారు. అదే విధంగా బిసిల అభ్యున్నతితో పాటు అన్నివర్గాల శ్రేయస్సు ను కోరుతూ ఎమ్మెల్యే గోపిరెడ్డి నిర్వహించే కార్యక్రమాలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు. దేవస్థాన పాలకమండలి సభ్యుల సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. కార్తీకమాసంలో కోటప్పకొండ దేవస్థానం నందు భక్తులకు అన్ని రకాల సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. అదే విధంగా ప్రతి ఒక్కరికీ త్రికోటేశ్వరస్వామి దర్శనం ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డికి వారు తెలియజేశారు. వారిని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని వారికి సూచించారు.

# గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం

నరసరావుపేట, నవంబర్ 14 ప్రభాతవార్త : మండలంలోని ఉప్పలపాడు శాఖా గ్రంథాలయంలో మంగళవారం 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ యన్నం వెంకట నర్సి రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా



నెహ్రూ జయంతి వేడుకలను నిర్వహించారు. నెహ్రూ చిత్రపటానికి యన్నం వెంకటరెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం సిద్ధించిన తొలి రోజులలో పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థను ఏర్పాటు చేయడంలో నెహ్రూ చేసిన కృషి అసమాన్యమైందన్నారు. ప్లానింగ్ కమీషన్ ఏర్పాటుతో సమాఖ్య వ్యవస్థలో రాష్ట్రాలు అభివృద్ధి చెందే విధంగా కృషి చేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి కె.పెద పోతురాజు, సిబ్బంది పాశం నారాయణరెడ్డి, శనివారపు సుబ్బారెడ్డి, ఏడుకొండలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జనసేన నియోజకవర్గ సమన్వయకర్తగా అంకారావు



గురజాల, నవంబర్ 14 ప్రభాతవార్తః జనసేన పార్టీ గురజాల నియోజకవర్గ సమన్వయకర్తగా పట్టణానికి చెందిన కటికం అంకారావు నియమితులయ్యారు. తన నియామకం పట్ల పార్టీ అధినేత పవన్ కల్యాణ్, పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తన పదవిని బాధ్యతగా తీసుకొని, నియోజకవర్గంలో అందరినీ కలుపుకొనిపోయి టీడీపీ, జనసేన బలపరిచిన అసెంబ్లీ అభ్యర్థి గెలుపునకు కృషి చేస్తానని చెప్పారు.

# అమ్మవారి ఆలయంలో అన్నదానం

గురజాల, నవంబర్ 14 ప్రభాతవార్తః పట్టణంలోని శ్రీపాతపాటమ్మ అమ్మవారి ఆలయంలో మంగళవారం స్మైల్ ఫౌండేషన్ ఆధ్వర్యాన అన్నదానం నిర్వహించారు. సకిలా వెంకటరెడ్డి, గుండా సురేష్ ఈ సేవా కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించారు. మండల ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు హాజరై ఈ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్మైల్ ఫౌండేషన్ అధ్యక్షుడు గుండా కాశీ విశ్వనాథం, ఉపాధ్యక్షుడు బండి రవి, ప్రెస్‌క్లబ్ మండల అధ్యక్షుడు సైదా, సీనియర్ పాత్రికేయులు అలరాజు, సుబ్రహ్మణ్యం, ప్రెస్ క్లబ్ సభ్యులు బాలకృష్ణారెడ్డి, మణీదీప్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# తెదేపాకు అధికారంతోనే ప్రజల సంక్షేమం

నకరికల్లు, నవంబర్ 14 ప్రభాతవార్త : రాష్ట్రంలో మరికొద్ది నెలల్లో జరగబోయే ఎన్నికల్లో తెలుగుదేశానికి అధికారం తథ్యమని, ప్రజలకు సంక్షేమం వస్తుందని ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు నాగోతు శౌరయ్య అన్నారు.



మంగళవారం పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి కన్నా లక్ష్మీనారాయణతో కలిసి నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమ లక్ష్యాలను ఈ సందర్భంగా తెలియజేశారు. నియోజకవర్గంలో తెలుగుదేశం, జనసేన పార్టీలు ఉమ్మడి కార్యాచరణతో ముందుకు వెళ్తాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాలపై పోరాటం చేస్తామన్నారు. నిరంకుశ పరిపాలనను పారద్రోలేందుకే పోరాటం జరుగుతుందన్నారు. వైకాపా అసమర్థపాలన వలనే ప్రజలపై భారాలు పెరిగాయన్నారు. తెలుగుదేశం, జనసేన కలిసి వెళ్తాయని, విజయం సాధిస్తాయని ఈ సందర్భంగా టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు నాగోతు శౌరయ్య అన్నారు.

# 56 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

నరసరావుపేట టౌన్, నవంబర్ 14 ప్రభాతవార్త : వైభవంగా 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను మంగళవారం స్థానిక శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి యడ్లపాటి రాధ అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో ప్రముఖులు యన్నం వెంకట నర్సి రెడ్డి, ఇ.ఎం.స్వామి, స్వర్ణ చిన్న రామిరెడ్డి, రత్నాకరం రాము తదితరులు పాల్గొని సందేశం ఇచ్చారు. జవహర్‌లాల్ నెహ్రూ, అయ్యంకి వెంకటరమణయ్య చిత్రపటాలకు పూలమాలలు వేసి వారు నివాళులర్పించారు. జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. చరిత్రతో పాటు ప్రపంచ వ్యాప్తంగా ఎప్పటికప్పుడు వస్తున్న సాంకేతిక అంశాలను తెలుసుకునేందుకు గ్రంథాలయాలు ఎంతో దోహదపడతాయన్నారు. దేశభక్తుల జీవిత చరిత్రలతో పాటు ఉద్యోగ అన్వేషణలో ఉన్న వారికి విజ్ఞానాన్ని గ్రంథాలయాలు అందిస్తాయని తెలిపారు.

# నకరికల్లులో గ్రంథాలయ వారోత్సవాలు

నకరికల్లు, నవంబర్ 14 ప్రభాతవార్త : మండల కేంద్రమైన నకరికల్లులో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు మంగళవారం నిర్వహించారు. స్థానిక పాఠశాల హెచ్‌ఎం టి.నగేష్, బి.శివకుమార్, ఉపాధ్యాయులు సుధాకర్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రంథాలయాల వారోత్సవాలను వారు ప్రారంభించారు. ఈ నెల 14 నుండి 20 వరకు గ్రంథాలయ వారోత్సవాలు జరుగుతాయని ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి కేసరి రమణారెడ్డి తెలియజేశారు. చివరి రోజైన 20వ తేదిన పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేస్తామన్నారు.

# విప్పర్లపల్లి గ్రామంలో డాక్టర్ అరవింద్‌బాబు పర్యటన

రొంపిచర్ల, నవంబర్ 14 ప్రభాతవార్త : మండలంలోని విప్పర్లపల్లి గ్రామంలో టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు పర్యటించారు. మంగళవారం గ్రామంలో ఆయన



బాబు షూరిటీ – భవిష్యత్తుకు గ్యారంటీ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి రాష్ట్ర అభివృద్ధిలో టిడిపి పాత్రను ప్రకటించారు. అదే విధంగా పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు. తెలుగుదేశంతోనే రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి వస్తాయన్నారు. వైకాపా ప్రభుత్వంతో అభివృద్ధి అటకెక్కిందని తెలిపారు. గడిచిన నాలుగున్నరేళ్ళ కాలంలో ప్రజలకు ఎటువంటి సంక్షేమం దక్కలేదన్నారు. ప్రజల కోసం పని చేసే తెలుగుదేశంపార్టీని అధికారంలోకి తెచ్చుకొని చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిగా చేసుకోవాలని ఈ సందర్భంగా డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మెట్టు వెంకటేశ్వరరెడ్డి, శివరామిరెడ్డి, జగ్గయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# మినీ ట్రక్ ఓనర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ కార్యాలయం ప్రారంభం

నరసరావుపేట, నవంబర్ 14 ప్రభాతవార్త : మినీ ట్రక్ ఓనర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆల్ ఓవర్ ఇండియా జిల్లా కార్యాలయాన్ని మంగళవారం పట్టణంలో ప్రారంభించారు. రాష్ట్ర అధ్యక్షులు ఆసిఫ్ ఆదేశాల మేరకు కార్యక్రమంలో రాష్ట్ర సెక్రటరీ పి.మదన్‌మోహన్, కోశాధికారి షేక్.మౌలాలి, జిల్లా అధికార ప్రతినిధి పి.వెంకటరత్నకుమార్, కరిముల్లా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అదే విధంగా జిల్లా కమిటీ నాయకులు దుద్దుకుంట శ్రీనివాసరెడ్డి, సయ్యద్ మసూద్, చింతా నాగరాజు, అమీర్‌వలి, గోతాల బాజీ పాల్గొన్నారు. యూనియన్ సభ్యుల సమస్యల పరిష్కారం కొరకు కమిటీ ఏర్పాటు చేసుకోవడంతో పాటు జిల్లా కార్యాలయాన్ని సైతం ప్రారంభించుకోవడం సంతోషమన్నారు.

# ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ

నరసరావుపేట టౌన్, నవంబర్ 14 ప్రభాతవార్త : పాలస్టీన దేశంపై ఇజ్రాయిల్ దాడులను ఖండిస్తూ ప్రజా సంఘాల నాయకులు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. స్థానిక గాంధీ విగ్రహం దగ్గర



కొవ్వొతులతో వారు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ఎంఐఎం నాయకులు మస్తాన్‌వలి అధ్యక్షత వహించారు. అదే విధంగా వై.వెంకటేశ్వరరావు, నల్లపాటి రామారావు, రామకృష్ణ, దరియావలి, కోటా నాయక్, పూర్ణచంద్రరావు, మౌలాలి, నాగూర్, బాబు, అల్లాభక్షు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. పాలిస్టీన దేశంపై దుర్మార్గంగా ఇజ్రాయిల్ దాడులు చేస్తుందన్నారు. అమాయకులైన పాలిస్టీన ప్రజలను కాపాడాల్సిన అవసరం ఉందన్నారు. ఆ దేశంలో శాంతిని నెలకొల్పి అక్కడి పౌరులకు ధైర్యం ఇవ్వాలన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నెహ్రూ జయంతి వేడుకలు



నరసరావుపేట, నవంబర్ 14 ప్రభాతవార్త : కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డిసిసి అధ్యక్షులు జి.అలెగ్జాండర్ సుధాకర్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలెగ్జాండర్ మాట్లా డుతూ రచయితగా, పండితునిగా, చరిత్రకారునిగా రాజకీయాలలో శక్తివంతమైన నాయకునిగా ఆయన గొప్పగా నిలిచారని, తన ప్రత్యేకతను నిలుపుకున్నారని తెలియజేశారు. నాయకులు ఎస్.ఎం.బాషా, కృష్ణ, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

# కోటప్పకొండ వద్ద ప్రమాదం



నరసరావుపేట, నవంబర్ 14 ప్రభాతవార్త : మండలంలోని కోటప్పకొండ వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో భక్తులకు గాయాలయ్యాయి. వివరాలు ఇలా ఉన్నాయి. నంద్యాల జిల్లా గాజులపల్లికి చెందిన గ్రామస్తులు మంగళవారం కోటప్పకొండకు త్రికోటేశ్వరస్వామి దర్శనానికి వచ్చారు. కాగా వారు ప్రయాణిస్తున్న వాహనం అదుపుతప్పి బోల్తా కొట్టింది. వాహనంలో ఉన్న ఐదుగురికి గాయాలయ్యాయి. కాగా స్వల్ప గాయాలు మాత్రమే కావడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

# గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం

దుర్గి, నవంబర్ 14, ప్రభాతవార్త : దుర్గిశాఖ గ్రంథాలయంలో మంగళవారం 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభమయా య్యి.గ్రంథాలయ అధికారి పులిబండ్ల వేణుగోపి ఆధ్వర్యంలో ప్రారంభమైన వారోత్సవాల్లో జెడ్పిటిసి సభ్యులు శెట్టిపల్లి యలమంద జాతీయ జెండాను ఆవిష్కరించారు. మార్కెట్‌యార్డు చైర్మన్ వెలిదండి గోపాల్ పలువురు ప్రజాప్రతినిధులతో కలసి నెహ్రు, గాంధీ పలువురు జాతీయ నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. వైయస్ఆర్‌సిపి నాయకులు ఉన్నం వెంకటేశ్వర్లు(పెద్దబ్బాయి), ఎగటీల బుచ్చిబాబు, తోటా మూర్తి, తోటకూర వెంకటేశ్వర్లు, రిటైర్డు యంఈఓలు శెట్టిపల్లి గోపాల్‌రావు, కోటావీరయ్యచౌదరి, చెన్నుపాటి సీతారామయ్య, చింతా రామకృష్ణ, షేక్.అబ్బాస్, లక్ష్మీనారాయణ, మాచర్ల మెర్సి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు

ఈపూరు, నవంబర్14, ప్రభాతవార్త: విజ్ఞానాన్ని పంచే భాండాగారాలు గ్రంధాలయాలని గ్రామ సర్పంచ్ బయ్యారపు రమ్య అన్నారు. మండలంలోని ముప్పాళ్ళ నందు 56వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా జెడ్పిటిసి తుర్లపాడు చౌడయ్య, ఎంపిటిసి దండే జయలక్ష్మి, బొల్లా జ్యోతి, ఈపూరు



సొసైటీ అధ్యక్షులు బొల్లా రాధాకృష్ణ హాజరయ్యారు. బాలల దినోత్సవం సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేశారు. విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ముప్పాళ్ళ హై స్కూల్ పిఈటి ఉపాధ్యాయులు చిరంజీవి, గ్రంథాలయ అధికారిణి నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# 15వ వార్డులో బాబు ష్యూరిటీ -భవిష్యత్‌కు గ్యారెంటీ

వినుకొండ, నవంబర్14, ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని 15వ వార్డు నందు బాబు షూరిటీ–భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. యువ నాయకులు యూనిట్ ఇంచార్జి షేక్ జానీ ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. చంద్రబాబుతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. వైకాపా పాలనంతా



దోపిడి అని విమర్శించారు. కార్యక్రమంలో పిట్టంబండ ఖాసిం, వార్డు ప్రెసిడెంట్ భక్తుల వెంకట్రావు, బూత్ కన్వీనర్ ఆరే శ్రీరాములు, మహిళా నాయకులు తుమ్మ వెంకట కోటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# జనసేన,తెదేపా సమన్వయకర్తగా నాగశ్రీను రాయల్

వినుకొండ,నవంబర్14,ప్రభాతవార్త: నియోజకవర్గ జనసేన,తెలుగుదేశం పార్టీల సమన్వయకర్తగా ఉమ్మడి అధిష్టానం కొంజేటి నాగశ్రీను రాయల్‌ను నియమించింది. ఈ సందర్భంగా స్థానిక వెల్లటూరు రోడ్డులోని జనసేన కార్యాలయంలో నాగశ్రీనుకు అభినందన సభ నిర్వహించారు. జనసేన నాయకులు పలువురు ప్రముఖులు నాగశ్రీనురాయల్‌ను శాలువా, పూల



మాలలతో ఘనంగా సన్మానించారు. నాగశ్రీనురాయల్ మాట్లాడుతూ జనసేన బలోపేతానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. మరో ఆరు నెలల్లో రాష్ట్రంలో అరాచక పాలన అంతం ఖాయమన్నారు. కార్యక్రమంలో లీగల్‌సెల్ జిల్లా అధికార ప్రతినిధి నక్కా రమణారావు, వినుకొండ నియోజకవర్గ అధికార ప్రతినిధి పారెళ్ళ అభిమన్యు, శావల్యాపురం నాయకులు అనిల్‌కుమార్, నూజెండ్ల నాయకులు రాజాబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బాలల దినోత్సవం

వినుకొండ, నవంబర్14, ప్రభాతవార్త: బెజవాడ చారిటబుల్ ట్రస్ట్, ఆక్స్‌ఫర్డ్ స్కూల్ సంయుక్త ఆధ్వర్యంలో తిమ్మాయిపాలెం రోడ్డు నందు గల ఆక్స్‌ఫర్డ్ స్కూల్ నందు బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా నీటి యాజమాన్య సమస్త డ్వామ పిడి ప్రాజెక్టు



డైరెక్టర్ గంగవరపు జోసఫ్‌కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. ప్రతి ఒక్కరిలో టాలెంట్ ఉంటుందని గుర్తించి కష్టపడితే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ ఛైర్మన్ నాగేశ్వరరావు, స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# గీతాంజలి స్కూల్‌లో బాలల దినోత్సవ వేడుకలు

వినుకొండ, నవంబర్14, ప్రభాతవార్త: స్థానిక గీతాంజలి స్కూల్ నందు బాలల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గీతాంజలి విద్యా సంస్థల డైరక్టర్ వై. శేషగిరావు, ప్రిన్సిపల్ టి. కృష్ణవేణిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు చిన్నారులకు బాలల దినోత్సవ



శుభాకాంక్షలు చెప్పి ప్రాధాన్యతను వివరించారు. వారు మాట్లాడుతూ భారతదేశ తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని ఏటా బాలల దినోత్సవంగా నిర్వహించుకుంటున్నామన్నారు. నెహ్రూ చిన్న పిల్లలను ఎంతగానో ఇష్టపడేవారన్నారు. బాలలు,విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి మంచి భవిష్యత్‌కు చేరుకోవాలని ఆకాంక్షించారు. చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కరస్పాండెంట్ వై.ఎల్ కిషోర్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# శంకుస్థాపనలు నాడు వరం.. నేడు ఎగతాళి: రామచంద్రారెడ్డి

మాచర్ల, నవంబర్ 14 ప్రభాతవార్తః నాడు శంకుస్థాపనలు జరిగితే నిర్మాణాలు పూర్తయినట్లేనని, నేడు శంకుస్థాపనలు ఎగతాలిగా మారాయని కాంగ్రెస్ పార్టీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ యరమల రామచంద్రారెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దేశ మాజీ ప్రధాని



జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం డాక్టర్ రామచంద్రారెడ్డి విలేకరులతో మాట్లాడుతూ వరికపూడిశెల ప్రాజెక్ట్‌కు శంకుస్థాపనల పేరిట పల్నాడు రైతులను అవమానిస్తున్నారన్నారు. గత ఎన్నికల ముందు చంద్రబాబు చేసినట్టుగా అపహాస్యం కాకూడదన్నారు. ఈ కార్యక్రమంలో సమన్వయ కమిటి సభ్యుడు జీవీ సత్యనారాయణ, రాగిడి ప్రతాప్‌బాబు, షేక్ బాబు, వంగపాడు నాగరాజు, గౌరీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బాలల దినోత్సవం

మాచర్ల, నవంబర్ 14 ప్రభాతవార్తః మాచర్ల పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో మంగళవారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా మాజీ ప్రధాని జవహర్‌లాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పి ంచారు. వివిధ పోటీల్లో గెలుపొందిన



విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ హనుమంతురావు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు శ్రీధర్ గుప్తా, సదాశివరాజు, హరీష్‌చంద్ర, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గ్రంథాలయ వారోత్సవాలు

మాచర్ల, నవంబర్ 14 ప్రభాతవార్తః పట్టణంలోని శాఖా గ్రంథాలయంలో మంగళవారం గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. ముఖ్య అతిథిగా హాజరైన పిన్నెల్లి మదన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా ఈ వారోత్సవాలను ప్రారంభిం చారు. మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటాని



కి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధ్యక్షుడు పోలిశెట్టి పుల్లారావు, గ్రంథాలయ అభివృద్ధి కమిటి కన్వీనర్ గాదె కిరీటిరెడ్డి, మాదిరాజు బాబు శ్రీనివాసరావు, గీతా గురూజీ పందిరి శ్రీశైలం, ప్రముఖ కవి, రచయిత బెజ్జంకి జగన్నాథాచార్యులు, రామకృష్ణ సేవా సమితి కన్వీనర్ మెట్టు గోవిందరెడ్డి, షేక్ చినలాలుసాహెబ్, నాగభూషణం, షేక్ ఆయేషా సుల్తానా, ముప్పవరపు గాంధీ, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేష్ 'సైంధవ్' తాజా ముచ్చట్లు

విక్టరీ వెంకటేష్ 75వ ల్యాండ్ మార్క్ చిత్రం సైంధవ్.. 2024లో విడుదల అవుతున్న మోస్ట్ ఎవైటెడ పాన్ఇండియా క్రేజీ ప్రాజెక్టుల్లో ఇది ఒకటి. శైలేష్ కొలను దర్శకత్వం వహించారు. ఈచిత్రం సంక్రాంతికి విడుదలకు సిద్ధమవుతోంది.. దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని మేకర్స్ ఓ అప్‌డేట్‌ను అందించారు.. నవంబర్ 21న సినిమా ఫస్ట్‌లుక్ రాంగ్ యూసేజ్‌ను లాంచ్ ద్వారా మ్యూజికల్ జర్నీని కిక్‌స్టార్ట్ చేస్తున్న ట్టు మేకర్స్ తెలిపారు. సాంగ్ పోస్టర్‌లో వెంకటేష్ డ్యాన్సరలతో కలిసి మాస్ డ్యాన్స్ చేస్తున్నట్టు కన్పించారు. రాంగ్ యూసేజ్ సంతోష్ నారాయణన్ స్కోర్ చేసిన ఫుట్ ట్యాపింగ్ నంబర్ కానుంది.. గతనెలలో విడుదల చేసిన ఈసినిమా టీజర్‌కు అన్ని వైపుల నుంచి అద్భుతమైన స్పందన వచ్చింది.. శైలేష్ కొలను, వెంకటేష్‌ను మునుపెన్నడూ చూడని విధంగా ఇంటెన్స్ అవతార్‌లో ప్రజెంట్ చేశారని ప్రశంసలు అందుకున్నారు.. నిహారిక ఎంటర్‌టైన్ మెంట్ పతాకంపై వెంకట్ బోయనపల్లి గ్రాండ్‌గా నిర్మిస్తున్న ఈచిత్రానికి ఎస్.మణికందన్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. అవినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైనర్‌గా వ్యవహరిస్తున్నారు. నవాజుద్దీన్ సిద్ధిఖీ, ఆర్య, శ్రద్ధా శ్రీనాద్, రుహాని శర్మ, ఆండ్రియా జెరెమియా, బేబీ సారా, జయప్రకాష్ ఈసినిమాలో నటిస్తున్నారు. కిశోర్ తాళ్లూరి సహనిర్మాత. జనవరి 13 వచ్చే ఏడాది దక్షిణాది భారత భాషలు, హిందీలో విడుదల కానుంది.



# నందమూరి జయకృష్ణ 'బ్రీత్' ట్రైలర్



'విశ్వవిఖ్యాత నటసార్వభౌమ' డాక్టర్ నందమూరి తారక రామారావు పెద్దకుమారుడైన నందమూరి జయకృష్ణ, బసవతారక రామ క్రియేషన్స్ పేరుతో నిర్మాణ సంస్థను ఏర్పాటు చేసి తొలి చిత్రంగా తన తనయుడు చైతన్య కృష్ణను హీరోగా పరిచయం చేస్తూ నిర్మిస్తున్న థ్రిల్లర్ మూవీ 'బ్రీత్'.. ఈచిత్రానికి వంశీకృష్ణ ఆకెళ్ల దర్శకత్వం వహిస్తున్నారు.. ఇప్పటికే విడుదలైన టీజర్‌కు మంచి స్పందన వచ్చింది.. తాజాగా మేకర్స్ బ్రీత్ ట్రైలర్‌ను విడుదల చేశారు..

# గాలిపటాల నేపథ్యంలో పతంగ్

ఇప్పటి వరకు భారతీయ సినిమాలో ఎన్నో స్పోర్ట్స్ డ్రామాలను ప్రేక్షకులకుచూసి ఉంటారు. కానీ తొలిసారిగా, పతంగుల పోటీతోరాబోతున్న కామెడీ స్పోర్ట్స్ డ్రామా చిత్రం పతంగ్.. ఎక్సాపీ స్టూడియోస్ అండ్ రిషన్ సినిమాస్ పతాకంపై విజయ్ శేఖర్ అన్నే, సంపత మక, సురేష్ కొత్తింటి సంయుక్తంగా నిర్మిస్తున్న ఈచిత్రానికి ప్రణీత్ ప్రత్తిపాటి దర్శకుడు. నాని బండ్రెడ్డి క్రియేటివ్ నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈచిత్రంలో ఇన్‌స్టాగ్రామ్ సెన్సేషన్ ప్రీతి పగడాల, జీ సరిగమ రన్నరప్ ప్రణవ్



కౌశిక్‌తోపాటు వంశీ పూజిత్ ముఖ్య తారలుగా నటిస్తున్నారు. మరికొంత మంది నూత న నటీనటులతో పాటు ప్రముఖ సింగర్, నటుడు ఎస్‌పి చరణ్ ఈ చిత్రంలో కీలకపాత్రలో నటిస్తున్నారు. త్వరలోనే ఈచిత్రం చివరి షెడ్యూల్ ప్రారంభం కానుంది.. ఈసందర్భంగా నిర్మాతలు మాట్లాడారు.. సికింద్రా బాద్ బస్తీ నేపథ్యం లో రూపొంద నున్న యూత్‌ఫుల్ కామెడీ స్పోర్ట్స్ డ్రామా అన్నారు. ఎంటర్‌టైన్‌మెంట్, ఎమోషన్ ఇలా అన్ని ఈచిత్రంలో ఉంటా యన్నారు.. ముఖ్యంగా ప్రతి సన్నివేశం ఎంతో సహజంగా ఉంటుందన్నారు. ఈచిత్రానికి సినిమాటో గ్రాఫర్ శక్తి అరవింద్, సంగీతం జోస్ జిమ్మి వ్యవహరిస్తున్నారు.

# 'చారి 111'గా వెన్నెల కిశోర్

'వెన్నెల' కిశోర్ హీరోగా నటిస్తున్న చిత్రం చారి 111. బర్కత్ స్టూడియోస్ పతాకంపై ఆదితి సోనీ నిర్మిస్తున్నారు. టీజీ కీర్తికుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. సుమంత్ హీరోగా నటించిన హిట్ సినిమా మళ్లీ మొదలైంది మూవీ తర్వాత ఆయన దర్శకత్వం వహిస్తున్న చిత్రమిది. సంయుక్తా విశ్వనాధన్ హీరోయిన్.. మురళీశర్మ ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. తాజాగా ఈచిత్రం ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు. చారి 111 కాన్సెప్ట్ టీజర్ సినిమా అనౌన్స్ చేసినపుడు విడుదల చేశారు.. ఎపుడు ప్రశాంతంగా ఉండే సిటీకి ప్రమాదం రావటం ఆ కేసునుపరిష్క రించటానికి కన్‌ఫ్యూజ్డ్ స్పై చారి వస్తారు. ఆ కేసును చారి ఎలా సాల్వ్ చేశాడనేది సినిమాగా తెలుస్తుంది.. తాజాగా విడుదల చేసిన ఫస్ట్‌లుక్ పోస్టర్‌లో వెన్నెల కిశోర్ అల్ట్రా స్టైలిష్ లుక్‌లో కన్పించారు. హీరోయిన్ సంయుక్తా విశ్వనాథ్ గ్లామర్ అండ్ యాక్షన్ ఓరియెంటెడ్ రోల్ చేస్తున్నట్టు అర్థం అవుతోంది. ప్రేక్షకులకు కడుపుబ్బా నవ్వించే యాక్షన్ సినిమాగా రూపొందు తోందని తెలుస్తోంది.. చారి 111 ఫస్ట్ లుక్ పోస్టర్‌లో వెన్నెల కిశోర్, సంయుక్తా విశ్వనాధన్ వెనుక చూస్తే చార్మినార్ కన్పిస్తోంది. హైదరాబాద్ సిటీ నేపథ్యం అని తెలుస్తోంది.. ఇంకా బాంబు బ్లాస్ట్ దృశ్యాలు, స్టైలిష్ కార్ కూడ ఉన్నాయి.. అసలు కథ ఏంటనేది తెలియటానికి మరికొని రోజులు వెయిట్ చేయాల్సిందే మరి.. చిత్ర దర్శకుడు టీజీ కీర్తికుమార్ మాట్లాడుతూ, ఇదొక స్పై యాక్షన్ కామెడీ సినిమా అని, సిల్లీ మిస్టేక్స్ చేసే కేన్‌ఫ్యూజ్డ్ స్పై వెన్నెల కిశోర్ ఓ పెద్ద కేసును ఎలా సాల్వ్ చేశాడనేది సినిమాలో చూడాల్సిందే.. గూఢచారి సంస్థ హెడ్‌గా కథలో కీలకమైన పాత్రలో మురళీ శర్మ కన్పించనున్నారు. చిత్ర నిర్మాత ఆదితి సోనీ మాట్లాడుతూ, స్పై జానర్ మూవీల్లో చారి 111 కొత్తగా ఉంటుందని తెలిపారు. వెన్నెల కిశోర్ గారి నట, టీజీ కీర్తికుమార్ దర్శకత్వం సినిమాకు హైలెట్ అన్నారు. చిత్రీకరణ పూర్తయిందని తెలిపారు. ఫస్ట్‌లుక్‌కు మంచి స్పందన వస్తోందన్నారు. త్వరలో మరిన్ని వివరాలు తెలియజేస్తామన్నారు.





న్యూ ఫొటోలుక్: రకుల్ ప్రీత్ సింగ్

# యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌గా 'జోరుగా హుషారుగా'

బేబి చిత్రంతో హీరోగా ప్రేక్షకుల హృదయాల్లో తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్న విరాజ్ అశ్విన్ హీరోగా నటిస్తున్న చిత్రం జోరుగా హుషారుగా.. పూజిత పొన్నాడ హీరోయిన్... అను ప్రసాద్ దర్శకుడు. శేఖర అండ్ అక్షర ఆర్ట్స్ ఎల్ ఎల్‌పి పతాకంపై నిరీష్ తిరువీధుల నిర్మిస్తున్నా రు.. యూత్‌ఫుల్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రూపొం దుతున్న ఈచిత్రం నుంచి తాజాగా రఫ్ఫా, రఫ్ఫా రఫ్ఫా డిస్తే. సాంగ్‌ను విడుదల చేశారు.. ప్రముఖ హీరో నాచురల్‌స్టార్ నాని విడుదల చేశా రు. రామజోగయ్య శాస్త్రి రచించారు.. ప్రణీత్ సంగీతం అందించారు.. ప్రముఖ కొరియోగ్రాఫర్ యష్ మాస్టర్ సత్య దర్శకత్వం వహించారు.. హీరో నాని మాట్లాడుతూ, ఇపుడు సాంగ్, టీజర్ చూపిం చారని, సినిమాలో మంచి ఫన్‌వైబ్ ఉందన్నారు.. ప్రస్తుతం సిట్యువేషన్‌కు ఈ టైమ్‌లో అందరికీ ఇలాంటి మంచి ఎంటర్‌టైన్‌మెంట్ సినిమా అవసరం అన్నారు.. లవ్‌స్టోరీస్, ఎంటర్‌టైన్ మెంట్ సినిమాలు చేసే దర్శకులు మీద నాకు చాలా మంచి గౌరవం ఉందన్నారు.



**'మంగళవారం' సినిమాతో ప్రముఖ పారిశ్రామికవేత్త నిమ్మగడ్డ ప్రసాద్‌కుమార్తె స్వాతిరెడ్డి గునుపాటి నిర్మాతగా పరిచయం అవుతున్నారు.. దర్శకుడు అజయ్ భూపతికి చెందిన ఏ క్రియేటివ్ వర్క్స్ సంస్థతో కలిసి ముద్ర మీడియా వర్క్స్ పతాకంపై ఎం. సురేష్ వర్మతో కలిసి చిత్రాన్ని నిర్మించారు.. పాయల్‌రాజ్‌పుత్, అజ్మల్ అమీర్ జంటగా నటించారు. నందిత శ్వేత, దివ్య పిళ్లై తదితరులు నటిస్తున్నారు. నవంబర్ 17న ఈచిత్రం తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో విడుదల కానుంది.. ఈసందర్భంగా నిర్మాతలు స్వాతిరెడ్డి, సురేష్ వర్మ మీడియాతో మాట్లాడారు.**

## బన్నీ కథ విని ఓకే చెప్పాక... మరింత కాన్ఫిడెన్స్ పెరిగింది..



**మీ కుటుంబం ఎంటర్‌టైన్‌మెంట్ ఇండస్ట్రీలో 30 ఏళ్ల నుంచి ఉంది. ఈసినిమా రంగంలో మీరు రావటం కొంచెం ఆలస్యమైందా?**

**స్వాతిరెడ్డి:** ఆలస్యం అయ్యిందని అనుకోను. ఇంతకు మించి పర్ఫెక్ట్ టైమింగ్ మాకు కుదిరేది కాదేమో? నాకు చిన్నప్పటి నుంచి సినిమాలపై ఆసక్తి ..ఎందుకంటే. .ఇంత మంది ఓ సినిమా ఎలా చేస్తారని నాలో క్యూరియాసిటీ ఉంది. ఓ ఐడియాను ఎంతో నమ్మి కష్టపడతారు. మా టీవీలో చేరినపుడు సురేష్‌వర్మగారిని ఎన్నో సందేహాలకు సమాధానాలు తెలుసుకున్నా. మాటీవిలో ఉండగా సినిమా ప్రొడ్యూస్ చేయాలని ఉందని ఆయనతో చెప్పాను. ఆయనకూ సినిమా ప్రొడ్యూస్ చేయాలని ఉందనిచెప్పారు.. ఇండస్ట్రీలో ఆయన నా కంటే సీనియర్ చేస్తే కలిసి చేయాలనుకున్నాం..నేను లేకుండా ఆయన చేయలేదు.. ఆయన లేకుండా నేను సినిమా చేయలేదు.. మేం అనుకున్న దానికంటే సినిమా బాగా వచ్చింది.

**'మంగళవారం'తోనే ఎందుకు నిర్మాతగా మారారు?దీనికంటే ముందు ఏవైనా కథలు విన్నారా?**

**సురేష్ వర్మ:** మంగళవారం కంటే ముందు రెండుమూడు కథలు విన్నామంతే.. ఆర్‌ఎక్స్ 100 టైంలో అజయ్ భూపతి మంగళవారం కథ నాకు చెప్పారు.. ఎగ్జైట్ చేసిన కథ ఇది.. అజయ్ ఎమో తన సొంత సంస్థలో చేయాలని అనుకున్నారు. ఆ మధ్యలో నేను కూడ కొందరు నిర్మాతలకు అజయ్ దగ్గర నుంచి కథ ఉందని చెప్పా.. స్వాతిగారికి అజయ్ దగ్గర కథ గురించి చెబితే.. విందాం రమ్మనండి. అని అడిగా.. స్వాతిరెడ్డి మధ్యలో కథలు విన్నప్పటికీ, నేను ప్రొడ్యూస్ చేయటానికి రెడీగా ఉన్నపుడు ఈ కథ నచ్చింది. అంతా డెస్టినీ అలా కుదిరింది.

**అల్లు అర్జున్ కథ విని ఓకే అన్నాక ఎక్కువ కాన్ఫిడెన్స్ వచ్చిందా?**

**స్వాతిరెడ్డి:** నేను అప్పటికీ 80 పర్సెంట్ అనుకున్నా..నాలో కాన్ఫిడెన్స్ ఉంది. అయితే అల్లు అర్జున్ వల్ల సినిమా చేయాలని ధైర్యం వచ్చింది.. ఎందుకు కలగా వదిలేయాలి.. నువ్వు ట్రై చెయ్..చేసినపుడు నీతో ఎవరైనా పార్టనర్స్ ఉంటే బావుటుంది.అని చెప్పారు.. సురేష్‌వర్మగారికి కూడ సేమ్‌డ్రీమ్ ఉండటంతో ఇద్దరం కలిసి ఫిల్మ్‌ప్రొడక్షన్ స్టార్ట్ చేశాం.

**బన్నీతో మీ బాండింగ్ ఎపుడు మొదలైంది?**

**స్వాతిరెడ్డి:** చాలా ఏళ్లక్రితమే.. మా టివి కంటే ముందు నుంచి మేం ఫ్రెండ్స్... మా ఫ్యామిలీస్ మధ్య బాండింగ్ ఉంది. మేం కూడ ఫ్రెండ్స్ అయా ్యం.. ఒకఫన్నీ స్టోరీ ఏంటంటే..నేను కాలేజీలో ఉన్నపుడు అల్లు అర్జున్ ముఖ్యఅతిథిగా రావాలి..అని మా హెచ్‌ఓడి కండిషన్ పెట్టారు.. నాన్నకు రిక్వెస్ట్ చేశా.. అరవింద్ అంకుల్ గారికి చెప్పమని అడిగా... ఆ టైంలో బెంగళూరు మా కాలేజీలో ఫెస్ట్‌కి బన్నీ వచ్చారు.. అప్పటి నుంచి మేం చాలా క్లోజ్ అయ్యాం. బన్నీ వైఫ్ స్నేహకి నేను క్లోజ్ . మా ఆయన ప్రణవ్, స్నేహ స్కూల్ మేట్స్,, అలా మరింత దగ్గర అయ్యాం.

**ఫేస్ మాస్క్ డిజైన్ ఐడియా ఎవరిది?**

**సురేష్ వర్మ:** అజయ్ భూపతి ఐడియా అది.. కాంతార ముందు కథ చెప్పాడు. ఆ టైంలో మాస్క్ గురించి చెప్పాడు. ఎన్నో స్కెచ్లు వేయించి చివరికి ఈ మాస్క్ ఓకే చేశాం.. దర్శకత్వం మాత్రమే కాకుండా చాలా బాధ్యతలు చూసుకున్నారు. బాగా హ్యాండిల్ చేశారు. అందువల్ల మా మీద ఒత్తిడి లేదు. బౌండ్ స్క్రిప్ట్ రెడీ అయ్యాక షూటింగ్ స్టార్ట్ చేశాం..

**స్వాతిరెడ్డి:** అజయ్ భూపతికి మేం ఫ్రీడమ్ ఇచ్చాం. అయితే ప్రతిదీ మాకు చెప్పి, మా సలహాలు తీసుకుని నిర్ణయం తీసుకున్నారు. మేం ప్రీప్రొడక్షన్ కోసం ఎక్కువ టైం తీసుకున్నాం.

**మంగళవారం నిర్మాణంలో మీరు నేర్చుకున్న విషయాలు?**


**స్వాతిరెడ్డి:** మంచి దర్శకుడు, టీం లభించింది.. అందుకు నేను లక్కీ.. జీవితంలో ఏ విషయాన్నైనా అజయ్ భూపతి చూసే విధానం నుంచి నేను చాలా నేర్చుకున్నా. ఇలా కూడ ఆలోచిస్తారా? అన్పించింది. సంగీత దర్శకుడు అజనీష్ వర్కింగ్ స్టైల్ నచ్చింది.. పిచ్చి ప్రేమతో సినిమాకు వర్క్ చేయటం చూశా.



న్యూ మూవీ పిక్: లాల్‌సలామ్ చిత్రంలో రజనీకాంత్

# రవితేజ 'ఈగల్' కాన్సెప్ట్ పోస్టర్

మాస్ మహారాజా రవితేజ మోస్ట్ ఎవైటెడ్ ఇంటెన్స్ అండ్ యూనిక్ యాక్షన్ థ్రిల్లర్ ఈగల్.. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మాణంలో సంక్రాంతి విడుదలకు సిద్ధమవుతోంది.. సినిమా టీజర్‌ను విడుదల చేసి ప్రమోషన్స్‌ను ప్రారంభించారు.



దీపావళి పండును పురస్కరించుకుని కాన్సెప్ట్ పోస్టర్‌ను విడు దల చేశారు.. ఈ పోస్టర్ చాలా వైవిధ్యంగా ఆసక్తికరంగా ఉంది.. పోస్టర్‌లో రవితేజ ఎప్పీరియన్స్ ఎక్స్‌ట్రార్డినరీగా ఉంది.. పోస్టర్ కాన్సెప్ట్ సినిమా టైటిల్ ఈగల్‌ను జస్టిఫికేసన్ చేస్తోంది.. ఈ పోస్టర్ సిని మాపై అంచనాలను పెంచేసింది.. ఇటీవల విడుదలైన ఈగల్ టీజర్‌కు ట్రెమండస్ స్పందన వస్తోంది... టీజర్ సెన్సేషనల్‌గా నేషనల్ వైడ్‌గా వైరల్ అయ్యింది.. మాస్ మహారాజా రవితేజ డిఫరెంట్ గెటప్స్, షేడ్స్, ఇంటెన్స్ స్క్రీన్ ప్రజెన్స్‌తో అద్భుతంగా ఉన్నాయి.. అత్యుత్తమ సినిమా టోగ్రాఫర్లలో ఒకరైన కార్తీక్ ఘట్టమనేని తన అద్భుతమైన టేకింగ్‌తో డైరెక్షన్‌లో తన నైపుణ్యాన్ని చూపించారు.. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై వివేక్ కూచిభొట్ల సహనిర్మాతగా టీజీ విశ్వప్రసాద్ ఈచిత్రాన్ని అత్యున్నత ప్రమాణాలతో గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు.. 2024 సంక్రాంతి కానుకగా జనవరి 13న ఈగల్ అన్ని దక్షిణ భారత భాషల్లో , హిందీలో విడుదల కానుంది.. కావ్య థాపర్, అనుపమ పరమశ్వరన్, నవదీప్, శ్రీనివాస్ అవసరాల, మధుబాల, ప్రణీత పట్నాయక్, అజయ్‌ఘోష్, శ్రీనివాస్‌రెడ్డి, బాషా, శివనారాయణ, మిర్చి కిరణ్, నితిన్ మెహతా, ధ్రువ, ఎడ్వర్ట్ , మద్ధి, జరా, అక్షర తదితరులు నటిస్తున్నారు.

# 'జమాన' టైటిల్ ప్రోమో రిలీజ్

ఇటీవల కాలంలో కంటెంట్ ఉన్న సినిమాకు దక్కుతున్న ప్రాధాన్యత గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు.. కథాబలం ఉన్న చిన్న చిత్రాలకు కూడ ప్రేక్షకులు పెద్ద విజయాలు కట్ట బెట్టిన సందర్భాలు ఉన్నాయి.. ఆ కోవలోనే ఈతరం యువత ఆలోచనలకు అద్దంపట్టే ఒక ఆసక్తికరమైన కథ. కథనాలతో తెరకెక్కుతున్న యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ జమాన.. పవర్ స్టార్ పవన్‌కళ్యాణ్ బ్రో



సినిమాతో సుపరిచితుడైన సూర్య శ్రీనివాస్ , సంజీవ్ కుమార్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. శ్రీలక్ష్మీ వల్లభ క్రియేషన్స్, వివిఎస్ అసోసియేట్స్ పతాకాలపై తేజస్వి అడప , బొద్దుల లక్ష్మణ్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. భాస్కర్ జక్కుల దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. తాజాగా ఈమూవీ టైటిల్ ప్రోమోను సూపర్ హిట్ చిత్రాల దర్శకుడు వెంకీ కుడుముల విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లా డారు.. జమాన టైటిల్ ప్రోమో చూశానని, చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉందన్నారు.

# 'సౌండ్ పార్టీ' రిలీజ్‌కు రెడీ

ఫుల్ మాస్ మీడియా ప్రొడక్షన్స్ పతాకంపై ప్రొడక్షన్ నెం1గా రూపొందిన చిత్రం సౌండ్ పార్టీ.. వీజే సన్నీ, హ్రితిక శ్రీనివాస్ జంటగా నటించారు. రవి పోలిశెట్టి, మహేంద్ర గజేంద్ర శ్రీ శ్యామ్ గజేంద్ర నిర్మాతలు.. జయశంకర్ సమర్పణ. సంజయ్ శేరి దర్శకుడు.. ఈచిత్రం టీజర్, పాట లు ఇప్పటికే విడుదలైన టాలీవుడ్‌లో గట్టిగానే సౌండ్ చేస్తున్నాయి.. ఇప్పటికే సినిమాపై ప్రేక్షకుల్లో అంచనాలు పెరిగాయి.. ఈచిత్రం వరల్డ్‌వైడ్‌గా ఈనెల 24న విడుదల కానుంది. ఈసందర్భంగా ఫుల్‌మాస్ మీడియా ప్రొడక్షన్స్ అధినేత రవి పోలిశెట్టి మాట్లాడారు.. ఇప్పటికే విడుదలైన మా సౌండ్ పార్టీ టీజర్, సాంగ్స్ సినిమాపై హైప్‌ను క్రియేట్ చేశాయ న్నారు. బిజినెస్ పరంగా మంచి స్పందన వస్తోందన్నారు. టీజర్‌లోని డైలాగులు, వీజే సన్నీ, శివన్నారాయణ కెమిస్ట్రీ బాగా కుదిరిందన్నారు.. ప్రజెం ట్ ఆడియన్స్ ఫన్ అండ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ చిత్రాల ను బాగా ఆదరిస్తున్నారని అన్నారు. అదే తరహాలో తెరకెక్కిన మాచిత్రానికి కూడ ప్రేక్షకులు ఆదరిస్తారనే నమ్మకం తో ఉన్నామన్నారు.. వరల్డ్‌వైడ్ గా ఈనెల 24న గ్రాండ్‌గా సినిమాలను థియేటర్లలో విడుదల చేస్తున్నట్టు తెలిపారు. సమర్పకుడు జయశంకర్ మాట్లాడుతూ, పాటలు, టీజర్ సినిమాను ఇప్పటికే పబ్లిక్‌లోకి తీసుకెళ్లాయని తెలిపారు.. సినిమా అంతా పూర్తయిందని, దర్శకుడికి ఏనమ్మకంతో సినిమా ఇచ్చామో దాన్ని నిలబెట్టుకున్నారన్నారు. అన్నివర్గాల ప్రేక్షకులకు నచ్చేవిధంగా ఒక మంచి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను తీశాడని అన్నారు. ప్రేక్షకులు మా చిత్రాన్ని ఆదరిస్తారనే నమ్మకంతో ఉన్నామన్నారు. కార్యక్రమలో దర్శకుడు సంజయ్ శేరి మాట్లా డుతూ, నిర్మాతలు ఇచ్చిన ఫ్రీడమ్‌తో సమర్పకులు జయశంకర్ సపోర్ట్‌తో సినిమాను అనుకున్న విధంగా తీయగలిగామని అన్నారు. శివన్నారరాయణ, ఆలీ, సప్తగిరి , థర్టీ ఇయర్స్ పృథ్వీ, మిర్చి ప్రియ, మాణిక్ రెడ్డి, అశోక్‌ఉమార్, కాదంబరి కిరణ్ , జెమిని సురేష్ తదితరులు నటిస్తున్నారు.



# సొంతపార్టీ నుంచే రిషిసునాక్‌కు సవాళ్లు

## కేబినెట్‌లో మార్పుల నేపథ్యంలో అవిశ్వాసం ప్రకటించిన ఓ ఎంపి



**లండన్,నవంబరు 14:**బ్రిటన్ ప్రధాని రిషి సునాక్‌పై సొంతపార్టీకి చెందిన ఓ ఎంపీ అవిశ్వాస లేఖను పంపడం చర్చనీయాంశంగా మారింది. సువెల్లా బేవర్మన్‌పై వేటును తీవ్రంగా వ్యతిరేకించిన ఆ ఎంపీ సునాక్‌పై అవిశ్వాసం ప్రకటించారు. యూకే ప్రధానమంత్రి రిషి సునాక్‌కు సొంతపార్టీ ఎంపీ ఆయనకు అవిశ్వాస లేఖను సమర్పించారు. మంత్రి పదవిని తప్పిస్తూ కేబినెట్‌లో మార్పులు చేసిన గంటల వ్యవధిలోనే ఆయనపై అవిశ్వాసగళం వినిపించడం ప్రాధాన్యం సంతరించుకుంది. రిషి సునాక్‌కు వ్యతిరేకంగా టోరీ ఎంపీ ఆండ్రియా జెన్‌కిన్స్ సోమవారం అవిశ్వాస లేఖను ప్రయోగించారు. హౌస్ ఆఫ్‌కామన్స్ వ్యవహారాలను చూసే1922 కమిటీ ఛైర్మన్ గ్రా హమ్ బ్రాడీకి ఆమె ఈ లేఖను సమర్పించారు. ఈ విషయాన్ని ఆండ్రియా ఎక్స్‌వేదికగా వెల్లడిస్తూ అవిశ్వాస లేఖను పోస్ట్ చేశారు. జరిగింది చాలు. నా అవిశ్వాస లేఖను సమర్పించా. రిషి సునాక్‌ను పదవి నుంచి దింపి. ఆయన స్థానంలో నిజమైన కన్జర్వేటివ్ పార్టీ నేతలను ఎన్నుకునే సమయం వచ్చింద్ధి అని ఆమె తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. మాజీ ప్రధాని బోరిస్ జాన్సన్‌కు నమ్మిన వ్యక్తిగా పేరున్న ఆండ్రియా. కేబినెట్ నుంచి సువెల్లా బ్రేవర్‌మన్‌ను తొలగించడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ క్రమంలోనే ఆమె ఈ 'అవిశ్వాస'లేఖను సమర్పించారు. రిషి సునాక్ తన కేబినెట్‌లో నిజాలు మాట్లాడే ఏకైక వ్యక్తి సువెల్లాపై వేటు వేశారని, దాన్ని తాను తీవ్రంగా ఖండిస్తున్నానని తెలిపారు. రిషి సునాక్ దిగిపోవాల్సిన సమయం ఆసన్నమైందని, ఆయనకు వ్యతిరేకండా అవిశ్వాస లేఖలు సమర్పించాలని తోటి టోరీ ఎంపీలను ఆమె అభ్యర్థించారు.కాగా రిషి సునాక్ ప్రధాన పదవి చేపట్టిన తర్వాత ఆయనపై అవిశ్వాస లేఖ రావడం ఇదే తొలిసారి. అయితే దీనిపై ఇప్పుడే ఆయన అవిశ్వాస పరీక్షను ఎదుర్కోవాల్సిన అవసరం లేదని తెలుస్తోంది.పార్టీలకి చెందిన మొత్తం ఎంపీల్లో 15 శాతం మంది తాము కొత్తనాయకుడిని కోరుకుంటూన్నమంటూ లేఖలు పంపితే అప్పుడు కన్జర్వేటివ్ పార్టీలో రిషి నాయకత్వంపై విశ్వాసపరీక్ష ఓటింగ్ నిర్వహిస్తారు.గత కొంతకాలంగా వివాదాల్లో చిక్కుకున్న ఉవా ఆల్లా బేవర్మన్‌ను మంత్రి పదవి నుంచి తొలగిస్తున్నట్లు రిషి సునాక్ ప్రభుత్వం సోమవారం ప్రకటించింది. ఆ పదవిని విదేశాంగ మంత్రి జేమ్స్ క్లెవర్లీకి కట్టబెట్టింది. ఇక, మాజీ ప్రధాని డేవిడ్ కామెరూన్‌కు కేబినెట్‌లో చోటు కల్పించింది.ఆయనకు విదేశాంగ,కామన్వెల్త్, అభివృద్ధి వ్యవహారాలశాఖ బాధ్యతలు అప్పగించింది.

# మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ ప్రభంజనం

## 150 సీట్లు ఖాయం: రాహుల్‌గాంధీ



**భోపాల్, నవంబరు 14:** మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం వీస్తోందని, 145 నుంచి 150 సీట్లను తాము గెలుచుకోవడం ఖాయమని ఆ పార్టీ మాజీ అధ్యక్షుడు వయనాడ్ ఎంపి రాహుల్‌గాంధీ ధీమా వ్యక్తం చేశారు. 2018 ఎన్నికల అనంతరం కమల్‌నాథ్ ప్రభుత్వాన్ని కూల్చేందుకు కాంగ్రెస్ ఎమ్మెల్యేలను బిజెపి కొనుగోలు చేసిందని, ఈసారి ఎన్నికల్లో కాంగ్రెస్ తుఫాన్ రాబోతోందని అన్నారు. రాష్ట్ర ప్రజల వాణిని ప్రధాని మోడీ అణచివేస్తున్నారని, ప్రజలను వంచిస్తున్నారని రాహుల్ ఆరోపించారు. మధ్యప్రదేశ్‌లోని విదిషలో మంగళవారం జరిగిన ర్యాలీలో రాహుల్ ప్రసంగిస్తూ, అయిదేళ్ల క్రితం కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వాన్ని ప్రజలు ఎన్నుకున్నారని, అయితే బిజెపి నేతలు నరేంద్రమోడీ, శివరాజ్‌సింగ్ చౌహాన్ కలిసి కాంగ్రెస్ ఎమ్మెల్యేలను కొనుగోలు చేసి ప్రభుత్వాన్ని చేజిక్కించుకున్నారని విమర్శించారు. తద్వారా ప్రజల వాణిని అణగదొక్కారన్నారు. ప్రజాతీర్పును, ప్రజలను వంచించారని ఆరోపించారు. ఈసారి మాత్రం కాంగ్రెస్ తుఫాన్ ఖాయమని, 230 అసెంబ్లీ స్థానాల్లో 145 నుంచి 150 సీట్లు కాంగ్రెస్ కైవసం చేసుకుందని అన్నారు. ఈ విషయాన్ని రాసి పెట్టుకోండని అన్నారు. తాను రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో పర్యటించానని, కాంగ్రెస్ గాలులు బలంగా వీస్తున్నాయని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నేతలు అహింసాయుత సైనికుల వంటివారని, విపక్షాలను ఓడించేందుకు హింసకు పాల్పడరని, ప్రేమే ఆయుధంగా బిజెపిని అధికారం నుంచి తరిమికొడతామని రాహుల్ అన్నారు. కర్ణాటకలో ఈ యేడాది ప్రారంభంలో జరిగింది ఇదేనన్నారు. హిమాచల్ ప్రదేశ్‌లోనూ బిజెపిని తరిమికొట్టామని, హింసతో కాకుండా కేవలం ప్రేమతోనే తాము ఈ విజయాలు సాధించామని అన్నారు. కర్ణాటకలో 40 శాతం కమిషన్ల ప్రభుత్వాన్ని సాగనంపామని, మధ్యప్రదేశ్‌లో కూడా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వస్తుందని రాహుల్ ధీమా వ్యక్తం చేశారు. కాగా, మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు నవంబర్ 17న జరగనున్నాయి. డిసెంబర్ 3న ఫలితాలు వెలువడతాయి.

# కాంగ్రెస్‌కు అధికారం అప్పగిస్తే దోపిడీ విశృంఖలం :మోడీ



**భోపాల్, నవంబరు 14 :** మధ్యప్రదేశ్‌లో కాషాయ సునామీ కాంగ్రెస్‌ను కూకటివేళ్లతో పెకిలిస్తుందని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. మధ్యప్రదేశ్ కాషాయ సునామీ కాంగ్రెస్‌ను కూకటివేళ్లతో పెకిలిస్తుందని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. గత కొద్దిరోజులుగా తాను మధ్యప్రదేశ్‌లని వివిధ ప్రాంతాల ప్రజలను కలుస్తూ వారి ఆశీస్సులు కోరుతూన్నానని, బీజేపీ పట్ల ప్రజలు విశ్వాసం కనబరుస్తున్నారని చెప్పారు.ఢిల్లీలో కూర్చుని లెక్కలు వేసుకుంటున్న వారి అంచనాలకు అందనిరీతిలో మధ్యప్రదేశ్‌లో బీజేపీకి ఆదరణ లభిస్తోందని అన్నారు.షాజాపూర్‌లో మంగళవారం జరిగిన ఎన్నికల ప్రచార ర్యాలీని ఉద్దేశించి ప్రధాని మోడీ మాట్లాడుతూ బీజేపీ పట్ల మీరు కనబరిచే ప్రేమ కొందరికి నిద్రను దూరం చేస్తోందని అన్నారు. వారి ముఖాల్లో నవ్వులు మాయమయ్యాయని, ఈవీ ఇంటర్వ్యూలో వారి మాటలు ఈ విషయాన్ని వెల్లడిస్తున్నాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ ఆగడాలతో ఆ పార్టీ అధికారంలో ఉన్నరాష్ట్రాల్లో విధ్వంసం జరిగిందని, కాంగ్రెస్ హయాం సమస్యలతో సంక్లిష్టమైందన్నారు. మధ్యప్రదేశ్‌ను కడగండ్లపాలు కాకుండా బీజేపీ కాపాడిదని గుర్తు చేశారు. దోపిడి, అవినీతి, వేధింపులు, అసత్యాలే కాంగ్రెస్ పార్టీ ఏకైక అజెండా అని మోడీ దుయ్యబట్టారు. తకు మూడోసారి అవకాశమిస్తే భారత్‌ను ప్రపంచంలో మూడు అతి పెద్ద ఆర్థికవ్యవస్థలో ఒకటిగా ఏదిగేలా చేస్తామని ఇది మోడీ గ్యారంటీ అని భరోసా ఇచ్చారు. ప్రస్తుతం భారత్ ఐదో అతిపెద్ద వ్యవస్థగా అవతరించామని, త్వరలోనే మనం మూడో అతిపెద్ద ఆర్థికశక్తిగా ఎదుగుతామని నిపుణులు చెబుతున్నారని అన్నారు.వేగంగా ఎదుగుతున్న భారత్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ప్రపంచ వ్యాప్తంగా ఇన్వెస్టర్లు ఆసక్తి కనబరుస్తున్నారని చెప్పారు.


# మధ్యప్రదేశ్ పోరు..కేంద్ర మంత్రి కుమారుడి 'విడియో'లపై రచ్చ



**భోపాల్, నవంబరు 14 :** కేంద్ర మంత్రి నరేంద్రసింగ్ తోమర్ కుమారుడు కొందరు వ్యాపారవేత్తలతో రూ.కోట్ల వ్యవహారం గురించి మాట్లాడుతున్నట్లు వీడియోలు వైరల్ అవుతుండటం మధ్యప్రదేశ్ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. మధ్యప్రదేశ్‌లో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌కు సమయం దగ్గరపడుతోన్న వేళ అధికార బిజెపికి ఊహించని పరిణామాలు ఎదురవుతున్నాయి. దీంతో బీజేపీ కాంగ్రెస్‌పార్టీ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తుతుండగా అటు అధికార పార్టీ కూడా అవి ఫేక్ వీడియోలు అంటూ తిప్పి కొడుతోంది. మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి నరేంద్ర సింగ్ తోమర్ దిమనీ అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేస్తున్నారు. ఈ క్రమంలో ఆయన కుమారుడు దేవేంద్ర సింగ్ తోమర్ కొంతమంది మధ్యవర్తులతో రూ. కోట్ల వ్యవహారం మాట్లాడుతున్న వీడియో ఇటీవల సామాజిక మాధ్యమాలలో వైరల్‌గా మారింది. దీనిపై చర్చ జరుగుతుండగానే ఇటువంటిదే మరో వీడియో బయటకు రావడం కలకలం రేపింది. ఇదే విషయాన్ని కీలకాంశంగా పేర్కొంటున్న కాంగ్రెస్.. బిజెపి ఆరోపణలు గుప్పిస్తోంది. గతంలో కర్ణాటకలో మాదిరిగానే ఇక్కడ కూడా బీజేపీ ప్రభుత్వం 50శాతం కమీషన్ ప్రభుత్వంగా మారిందని కాంగ్రెస్ అధికార ప్రతినిధి రాగినీ నాయక్ విమర్శించారు. ఒక వేళ అది తప్పుడు వీడియో అయితే వాటిని ఎవరు రూపొందించి వైరల్‌చేశారనే విషయంపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇదే విషయాన్ని ప్రస్తావించిన రాహుల్‌గాంధీ.. బీజేపీ నేత బహిరంగంగా లంచం డిమాండ్ చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పుడు తోమర్ కుమారుడిపై మోడీ ప్రభుత్వం ఈడీ,సీజబీఐ, ఐటీలను పంపుతుందా? అని ప్రశ్నించారు. ఈ వివాదంపై కేంద్ర మంత్రి తోమర్ గ్వాలియర్‌లో మాట్లాడుతూ 'బూటకపు చర్చలతో సమయాన్ని వృధా చేయకూడదు. అంటూ బదులిచ్చారు' అది ఫేక్ వీడియో అని.. దానిపై పోలీసులకు ఫిర్యాదు చేశామని కేంద్ర మంత్రి కుమారుడు దేవేంద్ర సింగ్ కూడా పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై కాంగ్రెస్ చేస్తున్న ఆరోపణలను అటు బీజేపీ కూడా తోసిపుచ్చింది. ఆ వీడియోపై ఫిర్యాదు చేశాం. దర్యాప్తు జరుగుతోంది. ఇటువంటి వ్యూహాలతో ఎన్నికలు గెలవలేరు. కాంగ్రెస్‌పార్టీనే అవినీతిలో కూరుకుపోయింది. కాంగ్రెస్ అధికారంలో ఉన్న15 నెలల కాలంలో రూ.281కోట్లను అధికారులు స్వాధీనం చేసుకున్నార్లు. అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు వీడీ శర్మ తిప్పి కొట్టారు. ఇదిలా ఉంటే, మధ్యప్రదేశ్ ఎఅసెంబ్లీ ఎన్నికలోలన భాగంగా 230 స్థానాలకు నవంబర్ 17న ఒకే రోజు పోలింగ్ జరుగనుంది. ఇందుకోసం పార్టీల ప్రచారం ముగింపు దశకు చేరుకుంది. బుధవారం సాయంత్రం ఎన్నికల ప్రచారానికి తెరపడనున్న నేపథ్యంలో ప్రధాన పార్టీలు ఓటర్లను ఆకర్షించడంలో నిమగ్నమయ్యాయి.

# జార్ఖండ్‌లో ఘోర అగ్ని ప్రమాదం..ముగ్గురు మృతి

**జార్ఖండ్, నవంబరు 14 :**జార్ఖండ్‌లోని ధన్‌బాద్‌లో ఘోర అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ఒక దుకాణంలో మంటలు చెలరేగడంతో ముగ్గురు మృతి చెందారు. ప్రాణాలు కోల్పోయిన వారిలో ఇద్దరు మహిళలతోపాటు నాలుగేళ్ల బాలిక కూడా ఉంది. వీరంతా ఒకే కుటుంబానికి చెందినవారు. ఈఘటన ధన్‌బాద్‌లోని కెందువాడీహ్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని జెవార్ పట్టిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జేవర్ పట్టిలోని ఓ దుకాణంలో మంటలు చెలరేగాయి. ఈ దుకాణంపైన ఒక ఇల్లు ఉంది కొద్దిసేపటికే మంటలు ఇల్లాంతా వ్యాపించాయి. ఘటన జరిగిన సమయంలో ఇంట్లో ఆరుగురు ఉన్నారు. ప్రమాదం గురించి తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్నారు. వారు నిచ్చేన సాయంతో ఆ ఇంట్లోకి చేరుకుని, ముగ్గురిని బయటకు తీశారు. కాగా దుకాణంపై ఉన్న ఇంటిలో షాపు యజమాని సుభాష్ గుప్తా, అతని తల్లి ఉమాదేవి, భార్య సుమన్ గుప్తా, నాలుగేళ్ల కుమార్తె మౌలి, ఏడాడిన్నర కుమారుడు శివాన్, సోదరి ప్రియాంక గుప్తా, సోదరుడు సుమిత్ ఉంటున్నారు. తీవ్రంగా గాయపడిన స్థితిలో ఆసుపత్రిలో చేరిన సుభాష్ తల్లి, కూతురు, సోదరి చికిత్స పొందుతూ మృతి చెందారు. సుమన్, సుమిత్,శివన్‌స ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రమాదం జరిగిన సమయంలో సుభాష్, అతని తండ్రి అశోక్ ఇంట్లోలేరు.



# గాజాపై పట్టు కోల్పోయిన హమాస్

## ఇజ్రాయెల్ రక్షణమంత్రి యోవ్ గల్లాంత్



**టెల్‌అవీవ్, నవంబరు 14:** ఇజ్రాయెల్-హమాస్ మధ్య భీకరపోరు కొనసాగుతున్నది. హమాస్ దాడి నేపథ్యంలో గాజాస్ట్రిప్‌లో ఆ సంస్థ ఉనికే లేకుండా చేయాలనే లక్ష్యంతో ఇజ్రాయెల్ సైన్యాలు విరుచుకుపడుతున్నాయి. ఈ నేపథ్యంలో గాజాపై హమాస్ పట్టు కోల్పోయిందని ఇజ్రాయెల్ రక్షణ మంత్రి యోవ్‌గల్లాంత్ ప్రకటించారు. ఇలా జరగడం గత 16 యేళ్లలో ఇదే మొదటిసారని చెప్పారు. ఉగ్రవాదులంతా దక్షిణ గాజావైపు పారిపోతున్నారని వెల్లడించారు. దీంతో ప్రజలంతా హమాస్ స్థావరాలను ఆక్రమిస్తున్నారని చెప్పారు. గాజా ప్రజలకు అక్కడి ప్రభుత్వంపై ఏమాత్రం నమ్మకం లేదని పేర్కొన్నారు. అయితే గాజాపై హమాస్ పట్టు కోల్పోయిందనడానికి ఆయన ఎలాంటి ఆధారాలను చూపకపోవడవం గమనార్హం. గత నెల 7న ఇజ్రాయెల్‌పై హమాస్ రాకెట్ల వర్షం కురిపించింది. దీంతో 1200 మంది మరణించారు. మరో 240 మందిని బందీలుగా పట్టుకెళ్లారు. దీంతో హమాస్ స్థావరంగా ఉన్న గాజాపై ఇజ్రాయెల్ భీకర దాడులకు దిగింది. దీంతో ఇప్పట వరకు గాజాస్ట్రిప్‌లో 11,240 మంది మరణించారని వారిలోఎ 4,630 మంది చిన్నారులు ఉన్నారని హమాస్ వెల్లడించింది. ఇజ్రాయెల్ సైన్యం విచక్షణారహితంగా దాడులు చేస్తుండటంతో గాజాలోని సగం మందికిపైగా నిరాశ్రయులయ్యారు. రెండు లక్షల మందికిపైగా సాధారణ ప్రజలు పొట్ట చేతపట్టుకుని ఇతర ప్రాంతాలకు వలసవెళ్లారు. చాలామంది తిండీ నీరు అందక అల్లాడుతున్నారు. ఇక జాగాలోని దవాఖానల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో అవస్థలు పడుతున్నారు.

### గాజాలోని ఆస్పత్రిలో 179 మందిని సామూహిక ఖననం

**న్యూఢిల్లీ, నవంబరు 14:**గాజాలోని ఆస్పత్రిలో179 మందిని ఖననం చేసినట్ల అల్ షిఫా హాస్పిటల్స్ కౌంపొండ్‌లో సామూహిక ఖననం సాగిందని, దాంట్లో శిశువులను కూడా పాతిపెట్టినట్లు ఆయన వెల్లడించారు. హాస్పిటల్ కాంపౌండ్‌లోనే ఖననం చేసే రీతిలో తమపై వత్తిడి తెచ్చారని హాస్పిటల్ డైరెక్టర్ పేర్కొన్నారు. గాజాలోని ఆస్పత్రిలో 179 మందిని ఖననం చేసినట్లు అల్‌షిఫా హాస్పిటల్ చీఫ్ మహమ్మద్ అబూ సల్మియా తెలిపారు.హాస్పిటల్‌లో ప్యూయల్ సరఫరా నిలిచిపోవడంతో ఇంటెన్సివ్ కేర్‌లో ఉన్న ఏడుగురు పసికందులు, 29 మంది రోగులు చనిపోయారని, వారిని అక్కడే ఖననం చేసినట్లు చెప్పారు. ఆ ఆస్పత్రి నుంచి తాజాగా విడుదలైన ఓ ఫోటో కలిచివేస్తోంది. ఏడుగురు శివులను ఒకే దగ్గర కట్టివేసిన ఫోటోను రిలీజ్ చేశారు. జనరేటర్లు నడవకపోవడంతో ఇంకుబెంటర్లలో ఉన్న పిల్లలు ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోంది. అల్ షిఫా ఆస్పత్రి ఓ శ్మశాన వాటికలా తయారైందని ప్రపంచ ఆరోగ్యసంస్థ పేర్కొన్నది. ఆ ఆస్పత్రిలో మృతదేహాలుగా గుట్టలుగా ఉన్నాయని, దుర్గంధం వస్తోందని డబ్ల్యూహెచ్‌వో తెలిపింది. హాస్పిటల్ సమీపంలో ఇటీవల జోరుగా ఫైటింగ్ కొనసాగుతోంది. హమాస్, ఇజ్రాయెల్ దళాల మధ్య జరుగుతున్న పోరు వల్ల ఆస్పత్రి చుట్టూ బీభత్సకర వాతావరణం నెలకొన్నది.

### చిన్నారుల ఆస్పత్రి కిందే ఉన్న హమాస్ సొరంగం!

**జార్ఖండ్, నవంబరు 14:** గాజాలో చిన్నారుల ఆస్పత్రి కిందే ఉన్న హమాస్ సొరంగాన్ని ఐరీఎఫ్ గుర్తించింది. దాని వీడియోను పోస్ట్ చేసింది. అందులో పెద్ద ఎత్తున ఆయుధాలను నిల్వ చేసినట్లు తెలిపింది. గాజాలోని సామాన్యపౌరులు, ఆస్పత్రులను హమాస్ తమ రక్షణ కవచాలుగా వాడుకుంటోందని ఆరోపిస్తోన్న ఇజ్రాయెల్ దళాలు.. తాజాగా దాన్ని బలపర్చే సాక్ష్యాలను బయటపెట్టాయి. గాజాలో భూతల పోరు సాగిస్తున్న ఐడీఎఫ్ సేనలు.. హమాస్‌కు చెందిన ఓ సొరంగాన్ని గుర్తించాయి. బుల్లెట్ ప్రూఫ్‌తో పటిష్టంగా ఉన్న ఆ టన్నెల్.. చిన్నారుల ఆస్పత్రికి అను సంధానంగా ఉండటం గమనార్హం. ఆ అస్పత్రి కింద ఉన్న హమాస్ కమాండర్ సెంటర్‌లో పెద్ద ఎత్తున ఆయుధాలు బయటపడ్డాయి. ఇందుకు సంబంధించిన వీడియోను ఐడీఎఫ్ తమ ఎక్స్ ఖాతాలో పోస్టు చేసింది. ఇజ్రాయెల్‌పై అక్టోబరు 7నాటి దాడిలో నేవీ ఆపరేషన్లకు నాయకత్వం వహించిన హమాస్ కమాండర్ ఇంటికి సమీపంలో ఈ సొరంగాన్ని గుర్తించినట్లు ఐడీఎఫ్ అధికార ప్రతినిధి డేనియల్ హంగరీ ఆ వీడియోలో వెల్లడించారు. సోలార్ ప్యానెళ్లతో ఆ టన్నెల్‌కు విద్యుత్ సరఫరా జరుగుతున్నట్లు ఐడీఎఫ్ గుర్తించింది. భూ ఉపరితలానికి 20 మీటర్లలోపల ఉన్న ఆ సొరంగానికి బుల్లెట్ ప్రూఫ్ డోర్ ఉన్నట్లు డేనియల్ పేర్కొన్నారు. ఆ సొరంగం లోపలికి డేనియల్ నడుచుకుంటూ వెళ్లగా.. టన్నెల్‌కు మరో చివరన అల్‌రాంటిస్ ఆస్పత్రి బేస్‌మెంట్ ఉన్నట్లు గుర్తించారు. యుద్ధానికి ముందు ఈ ఆస్పత్రిలో చిన్నారులు, క్యాన్సర్ రోగులకు చికిత్స అందించేవారని డేనియల్ తెలిపారు. ఆ బేస్‌మెంట్ వద్ద హమాస్ కమాండ్ సెంటర్ ఉంది. అందులో రాకెట్ ప్రొపెల్డ్ గ్రెనేడ్లు, రైఫిళ్లు, ఆత్మాహుతి దాడులకు ఉపయోగించే బాడీ వెస్ట్‌లు, ఇతర



పేలుడు పదార్థాలను ఆయన గుర్తించారు. 'ఆస్పత్రులను హమాస్ తమ దారుణాలకు వినియోగించుకుంటోంది. ఇదీ హమాస్ అంటే..! ఈ నేపథ్యంలోనే ఐడీఎఫ్ తాజాగా హమాస్ సొరంగం వీడియోను బయటపెట్టింది.



# బీహార్‌లో ఇసుక మాఫియా కిరాతకం

## ఎస్‌ఐని ట్రాక్టర్‌తో తొక్కించి చంపిన వైనం

**పాట్నా, నవంబరు 14 :** బీహార్‌లో ఇసుక మాఫియా దారుణానికి పాల్పడింది. ఇసుక అక్రమ తరలింపును అడ్డుకునేందుకు వచ్చిన పోలీసులపట్ల కిరాతకంగా వ్యవహరించింది. ఇసుక ట్రాక్టర్‌తో పోలీసు వాహనాన్ని మళ్లీ మళ్లీ ఢీకొట్టింది. పోలీస్ వ్యాన్ దిగిన ఎస్‌ఐని ట్రాక్టర్‌తో తొక్కించింది. ఈఘటనలో తీవ్రంగా గాయపడిన ఎస్‌ఐని ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మరణించాడు. బీహార్‌లో ఇసుక మాఫియా ఈ దారుణానికి పాల్పడింది. ఇసుక అక్రమ తరలింపును అడ్డుకునేందుకు వచ్చిన పోలీసుల పట్ల కిరాతంగా వ్యవహరించింది. ఇసుక ట్రాక్టర్‌తో పోలీస్ వాహనాన్ని దారుణంగా ఢీకొట్టి వ్యాన్ దిగిన ఎస్‌ఐని ట్రాక్టర్‌తో తొక్కించింది. ఈ ఘటనలో ఎస్‌ఐతోపాటు హోంగార్డుకూడా గాయపడ్డారు. గాయపడిన ఎస్‌ఐ ఆస్పత్రికి వెళ్లకముందే మార్గమధ్యంలో మరణించాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు డీఎస్పీఅభిషేక్ కుమార్ సింగ్ చెప్పారు.

# ఐదేళ్ల చిన్నారి రేప్ కేసులో నిందితుడికి మరణశిక్ష

**తిరువనంతపురం, నవంబర్ 14:** కేరళలోని అలువలో జరిగిన చిన్నారి కిడ్నాప్, రేప్ కేసులో నిందితుడు అష్ఫక్ ఆలమ్‌కు ఎర్నాకుళం పోక్సో కోర్టు మరణశిక్షను విధించింది. ఆ కేసులో జడ్జి కె సోమన్ తన తీర్పును ఈ రోజు వెలువరించారు. ప్రాసిక్యూషన్ చేసిన వాదనలను కోర్టు అంగీకరించింది. ఇది అత్యంత అరుదైన కేసు అని, నిందితుడికి ఎటువంటి క్షమ అవసరం లేదని, సమాజానికి అతనో సమస్య అని కోర్టు తెలిపింది. 110 రోజులపాటు ఈ కేసులో సుదీర్ఘ వాదనలు జరిగాయి. చిల్డ్రన్స్‌డే సందర్భంగా తీర్పును వెల్లడించారు. ఆధారాలను ధ్వంసం చేసినందుకు అష్ఫక్‌కు అయిదేళ్ల జైలు శిక్ష విధించారు. మైనర్‌కు డ్రగ్స్ ఇచ్చినందుకు మూడేళ్ల శిక్ష, మైనర్‌ను రేప్ చేసినందుకు జీవితకాలజైలుశిక్ష, మర్డర్ చేసినందుకు మరణశిక్ష విధిస్తున్నట్లు కోర్టు చెప్పింది. 7,70,000 జరిమానా చెల్లించాలని నిందితుడికి కోర్టు ఆదేశాలు జారీ చేసింది.

# జైషే చీఫ్ మసూద్ అజార్ అనుచరుడు హతం



**ఇస్లామాబాద్,నవంబరు 14:**పాకిస్తాన్‌లో వరుసగా ఉగ్రవాదులు హతమవుతున్నారు. సన్నిహిత అనుచరుడు రహీమ్ ఉల్లా తారిఖ్‌ను గుర్తు తెలియని వ్యక్తులు కాల్చి చంపారు. కరాచీలో మతపరమైన కార్యక్రమానికి హాజరయ్యేందుకు వెళ్తుండగా తారిఖ్‌ను ఆగంతుకులు మట్టుబెట్టారు. తమ దేశంలో వరుసగా జరుగుతున్న పెంపుడు ఉగ్రవాదుల హత్యలు పాక్‌ను కలవరపెడుతున్నాయి. జేషే ముఠా సభ్యుల మధ్య అంతర్గత పోరు కారణంగానే తారిఖ్ హత్య జరిగినట్లు తెలుస్తోంది. స్థానిక ఉగ్రవాదులు ఈ దాడికి పాల్పడి ఉంటారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కారీచీలో అతి పెద్ద మురికివాడాగా పేరున్న ఒరింగి టౌన్‌లో ఈ ఘటన చోటు చేసుకుంది. దుండగులు అతి సమీపం నుంచి తారిఖ్‌పై పలుమార్లు కాల్పులు జరిపారని, ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన అతడు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడని పాక్ మీడియా కథనాలు వెల్లడించాయి. భారత్ మోస్ట్ వాంటెడ్‌గా ఉన్న జైషే మహ్మద్ చీఫ్ మసూద్ ఆజార్‌కు తారిఖ్ అత్యంత సన్నిహితుడు. పాక్‌లో టాప్ ఉగ్రవాది హతమవడం ఈ నెలలో ఇది మూడో ఘటన కావడం గమనార్హం. గతవారం మరో ఉగ్ర సంస్థ లష్కరే తోయిబా కమాండర్ అక్రమ్ ఘాజీని కొందరు గుర్తు తెలియని వ్యక్తులు కాల్చి చంపారు. అంతకు ముందు ఈ నెల ఆరంభంలో లష్కరేకు చెందిన మరో ఉగ్రవాది ఖ్వాజీ షాహిద్ నియంత్రణ రేక సమీపంలో పాక్ అక్రమిత కశ్మీర్‌లోహతమయ్యారు. తాజీగా తారిఖ్ హత్య చేసుకోవడంతో పాక్ మరోసారి ఉలిక్కిపడింది. ఈ ఘటనను పాక్ పోలీసులు ఖండించారు. ఇది 'లక్షిత హత్య' అని పేర్కొన్నారు. గత కొన్ని రోజులుగా పాకిస్తాన్‌లో ఉగ్రవాదులు ఇలా గుర్తు తెలియని వ్యక్తుల చేతుల్లో హత్యకు గురవుతున్నారు. దీంతో వారికి కంటిమీద కునుకు లేకుండా పోయింది. భయంతో చాలా మంది ముష్కరులు రహస్యప్రదేశాల్లో దాక్కుంటున్నట్లు సమాచారం.

# శ్రీలంక ఇంకా సంక్షోభం నుంచి బయటపడలేదు: రణిల్ విక్రమసింఘే



**కొలంబో, నవంబరు 14:** శ్రీలంక పూర్తిగా ఆర్థిక సంక్షోభం నుంచి బయటపడలేదని ఆ దేశ అధ్యక్షుడు రణిల్ విక్రమసింఘే వెల్లడించారు. 2023 సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌ను ఆ దేశ పార్లమెంట్‌లో ఆయన మంగళవారం ప్రవేశపెట్టారు. నగదు కొరత ఉన్న శ్రీలంక ఆర్థిక వ్యవస్థ పూర్తిగా కోలుకునే వరకు కఠిన సంస్కరణలు అమలు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. బడ్జెట్ ప్రసంగంలో ఇంకా మాట్లాడుతూ..' మేము గాడి తప్పిన ఆర్థిక వ్యవస్థను తిరిగి పట్టాలపైకి తీసుకురాగలిగాం. ఇప్పటికీ, ప్రజలు కష్టాలను అనుభవిస్తున్నారు. 2022 సెప్టెంబరులో 70 శాతంగా ఉన్న ద్రవ్యోల్బణం ఈ యేడాది అక్టోబరులో 1.5 శాతానికి తగ్గింది. ద్వీప దేశం మరోసారి దివాళా తీయకుండా ఉండాలంటే కఠిన సంస్కరణలు తప్పనిసరి. ప్రభుత్వ రంగ సంస్థల నష్టాలను రాష్ట్ర బ్యాంకులను ఏర్పాటు చేశాం. నగదు కొరతను అధిగమించేందుకుప్రయత్నిస్తున్నాం. 1.3 మిలియన్‌ల రాష్ట్ర ఉద్యోగులకు రూ. 10వేలు, 7లక్షల మంది పెన్షనర్లకు జీవన వ్యయ భత్యాలు పెంచనున్నాం.ప్రభుత్వం ఇకపై డబ్బును ముద్రించదు. రాష్ట్ర ఖర్చుల కోసం బయట నుంచి రుణాలు పొందలేం.పెట్టుబడులకు వ్యతిరేకంగా ట్రేడ్ యూనియన్లు నిరసనలు చేయడం సరికాదు. ఈ బడ్జెట్ 2024ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని రూపొందించింది కాదు'అని అన్నారు. శ్రీలంకలో 2024సెప్టెంబరులో అధ్యక్ష ఎన్నికలు జరగనున్నాయి.



# ట్రంప్ సోదరి కన్నుమూత

**వాషింగ్‌టన్,నవంబరు 14 :**అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సోదరి మేరియన్ ట్రంప్ కన్నుమూశారు. అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇంట విషాదం నెలకొంది. అతని సోదరి మేరియన్ ట్రంప్ బారీ (86) సోమవారం కన్నుమూశారు. న్యూయార్క్‌లోని ఓ అపార్ట్‌మెంట్‌లో నివాసముంటున్న మేరియన్ తెల్లవారుజామున మరణించినట్లు స్థానిక మీడియా కథనాలు ప్రచురించింది.ట్రంప్‌నకు ఉన్న నలుగురు తోబుట్టువుల్లో మేరియన్ మూడో వ్యక్తి. న్యూజెర్సీలో ఫెడరల్ న్యాయమూర్తిగా పని చేసి 2019లో పదవి విరమణ పొందారు. గతేడాది ట్రంప్ సోదరుడు రాబర్ట్ ట్రంప్ గుండెపోటుతో మరణించారు.

# కుటీర పరిశ్రమల ఏర్పాటుకు పారిశ్రామిక వేత్తలు ముందుకు రావాలి

**అంబాజీపేట, నవంబర్ 14, ప్రభాతవార్త:** కొబ్బరి ఆధారిత భారీ మధ్య తరహా పరిశ్రమలు ఏర్పాటుకు ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు ముందుకు



రావాలని స్టేట్ లీడ్ పిఎంఎఫ్ఎం ఈ సుభాష్, నాలుగు జిల్లాల కోఆర్డినేటర్ మారుతి, కోకోనట్ డెవలప్మెంట్ డిప్యూటీ డైరెక్టర్ కుమార్ వేలులు కోరారు. అంబాజీపేటలో కృషివల కోకోనట్ ఫార్మర్స్, ప్రొడ్యూసర్స్ కంపెనీ కార్యాలయంలో చైర్మన్ గణపతి వీర రాఘవులు అధ్యక్షతన ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలతో అవగాహన సదస్సును మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వీరు మాట్లా ్లడుతూ డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో కొబ్బరి ఆధారిత కుటీర పరిశ్రమలు నెలకొల్పేందుకు ఉన్న అవకాశాలను వివరించారు. వర్జిన్ కోకోనట్ ఆయిల్, డెసికేటెడ్ కోకోనట్ పౌడర్, కోకోనట్ మిల్క్, ఎడిబుల్ ఆయిల్ నటాడీ, కోకో, కోకోనట్ వెనిగర్ వంటి అనేక పరిశ్రమలు ఏర్పాటుకు ప్రభుత్వం అందిసు ్తన్న రాయితీలను గూర్చి వివరించారు. పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం అందిసు ్తన్న రాయితీలను గూర్చి వివరించారు. పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం అందిసు ్తన్న సూక్ష్మ, చిన్న, మధ్య తరహా, భారీ పరిశ్రమల ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కోకోనట్ బర్ఫీపై దరఖాసు ్తలను ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ రీఛార్జ్ పర్సన్స్ల దరఖాస్తు చేసే విధానాన్ని వివరించారు. 35శాతం రాయితీతో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు నెలకొల్పేందుకు ఉన్న అవకాశాలను వివరించారు. అంతకుముందు అయినవిల్లి మండలం నేదునూరులో ఉన్న కృషివల ఫార్మర్స్, ప్రొడ్యూసర్స్ కంపెనీకి చెందిన హైటెక్ నర్సరీని జిల్లా ఉద్యానశాఖాధికారి, ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ బివి రమణారావు సందర్శించారు. హైటెక్ నర్సరీ వివరాలను సమీక్షించి, కృషివల డైరెక్టర్స్, ఇన్వెస్టర్స్‌తో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు అడ్డాల గోపాలకృష్ణ, బొక్కా ఆదినారాయణ, ఉప్పుగంటి భాస్కరరావు, యాళ్ల వెంకటానందం, మాకిరెడ్డి పూర్ణిమ, అధిక సంఖ్యలో లబ్ధిదారులు పాల్గొన్నారు.

# శివయ్యకు కోటి బిల్వార్చన

## అమ్మవారికి లక్ష కుంకుమార్చన



**శ్రీకాళహస్తి,నవంబర్ 14 ప్రభాతవార్త** తిరుపతి జిల్లా ధార్మిక నిలయంగా విరాలజిల్లుతుంది. తిరుపతికి సుమారు 34 కిలో మీటర్ల దూరంలోని ప్రముఖ శైవక్షేత్రం శ్రీకాళహస్తి ధార్మిక నిలయంగా ఉంది. ఇక్కడి ఆలయంలో నిత్యం ధార్మిక కార్యక్రమాలు నిర్వహించటంతో దివ్యక్షేత్రం 'శివనామస్మరణతో పునీతమౌతుంది.' కాశిలో మరణం, శ్రీకాళహస్తిలో కాలుమోపటం మోక్షానికి మార్గమని గ్రంథాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో దివ్యక్షేత్రంలో ఈ ఏడాది కార్తీక మాసం స్వామికి కోటి బిల్వార్చన, అమ్మవారికి కోటి కుంకుమార్చన నిర్వహిస్తున్నారు. పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన స్వామికి బిల్వాలతో పూజించటం ఇష్టమని చెబుతారు. ఈ నేపథ్యంలో మంగళవారం స్వామి సన్నిధిలో కోటి బిల్వార్చన, కోటి కుంకుమార్చనలు' ప్రారంభించారు.

**శాస్త్రోక్తంగా ప్రారంభమైన అర్చనలు:** శ్రీకాళ హస్తీశ్వరాలయంలో మంగళవారం ఉదయం శాస్త్రోక్తంగా కోటి బిల్వార్చన, కోటి కుంకు మార్చనలు ప్రారంభమయ్యాయి. ఆలయంలోని సహస్రలింగేశ్వరుని సన్నిధి వద్ద కైలాసగిరి కొండకోనల్లోంచి తెచ్చిన బిల్వాలతో స్వామికి అర్చన చేయటం అలాగే దాతలు, దేవస్థానం భాగస్వా మ్యంతో అందుబాటులో ఉంచిన కుంకుమలతో పూజలు ప్రారంభించారు. ఈ పూజలు27 రోజులు జరుగుతాయి. ఇందుకు గాను వందమంది వేదపండితులను వివిధ ప్రాంతాల నుంచి రప్పించారు. తమిళనాడులోని కాంచిపురం, ఇతర వేదపాఠశాలలు, అలాగే రాష్ట్రంలోని మూల మూలల్లో గల వేదపాఠశాలల నుంచి వేద పండితులను రప్పించారు. ఉదయం ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఆలయ ఇఓ కె వి సాగర్‌బాబు దంపతులు హాజరు కాగా ఆలయ ప్రధానార్చకులు డాక్టర్ స్వామినాథన్ గురుకుల్, పౌరోహితులు అర్ధగిరి స్వామి పర్యవేక్షణలో కోటి బిల్వార్చన, కుంకుమార్చనలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా సహస్రలింగేశ్వరుని ఆలయం ఎదురుగా కలశ స్థాపన గావించారు. స్వామి అమ్మవార్లను ఆవాహన గావించుటకు వేద మంత్రాలను పఠించారు. దీక్షాధారణ గావించారు. తరువాత వేదపండితుల వేద మంత్రాలతో ఆలయం దద్దరిల్లింది. ఈ కార్యక్రమాల్లో ఆలయానికి చెందిన పౌరోహితులు అర్ధగిరి స్వామి పూజలను పర్యవేక్షించారు. ఆలయ ప్రధానార్చకులు సంబంధం గురుకుల్, కరుణాకర్ గురుకుల్‌లు పూజల ఏర్పాటును జరిపించారు. ఆలయ వేదపండితులు మారుతీశర్మ, అర్ధగిరి స్వామి, సంగమేశ్వరశర్మ, విశ్వనాథ్‌శర్మ, అవినాష్ శర్మ, శ్రీనివాస శర్మ, హేమంత్‌శర్మ, కృష్ణమాచార్యులు, చైతన్య, జ్యోషులతో పాటు వంద మంది వేదపండితులు వేద మంత్రాలను పఠించారు. స్వామి నాథన్ బిల్వాలతో కుంకుమలతో పూజించారు.

**27 రోజుల పాటు అర్చనలు:** శ్రీకాళ హస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న కోటి బిల్వార్చన, కోటి కుంకుమార్చనలకు సంబందించి పౌరోహితులు అర్ధగిరి స్వామి వివరిస్తూ శ్రీకాళహస్తీశ్వరాలయంలో పుష్కర కాలం తరువాత ప్రస్తుత శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి, ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు స్వామి వారికి కోటి బిల్వార్చన, అమ్మవారికి కోటి కుంకు మార్చనలు నిర్వహించాలని నిర్ణయించా రన్నారు. ఈ మేరకు అర్చకులు, వేదపండితులతో చర్చించిన మీదట నిర్ణయం తీసుకున్నారన్నారు. ఈ పూజలు లోక కళ్యాణార్థం నిర్వహించుటకు తీర్మా నించారన్నారు. ఈ పూజలు 27 రోజుల పాటు నిర్వహిస్తామన్నారు. బహుళ చతుర్ధశి అమావాస్య సందర్భంగా ముగిస్తుందన్నారు.

# పెనకన మెట్ట గ్రామంలో అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం, శంకుస్థాపన

## - రూ.153.8 లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులు
## - పాల్గొన్న మంత్రులు అంబటి రాంబాబు, తానేటి వనిత

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, నవంబర్ 14, ప్రభాతవార్త :** పేదల కొరకు పనిచేసే ప్రభుత్వం జగనన్న ప్రభుత్వం అని రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి అంబటి రాంబాబు, హోం మంత్రి తానేటి వనిత పేర్కొన్నారు. మంగళవారం కొవ్వూరు మండలం పెనకమెట్ట గ్రామంలో వివిధ అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం, శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి అంబటి రాంబాబు, హోంమంత్రి తానేటి వనిత, ఎంపి భరత్‌రామ్, ఎమ్మెల్యేలు జక్కంపూడి రాజా, జి.శ్రీనివాస నాయుడు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన అంబటి రాంబాబు మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న వ్యక్తి వైఎస్ జగన్ మోహనరెడ్డి అన్నారు. డ్వాక్రా మహిళలకు రుణాలను మాఫీ చేస్తామని హామీ ఇచ్చి గత నాలుగేళ్ల పాలనలో అమలు చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో 30 లక్షల మంది ఇళ్లు లేని నిరుపేదల సొంత ఇంటి కల సాకారం చేసే దిశలో ఇండ్ల నిర్మాణాలు చేపట్టడం జరుగుతోందన్నారు. గత నాలుగున్నర సంవత్సర కాలంలో జగనన్న ప్రభుత్వం బటన్ నొక్కడం ద్వారా పేదల బ్యాంకు ఖాతాలో రూ.2,35,000 లక్షల రూపాయలు జమ చేశామన్నారు. ఇంటి వద్దకే సంక్షేమ పథకాలను



అమలు చేస్తున్నామన్నారు. జనవరి నుంచి 3వేల రూపాయల సామాజిక భద్రత పెన్షన్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. రాష్ట్రంలో 87శాతం మంది ప్రజలకు మేలు చేసిన ప్రభుత్వం వెనుక ప్రజలు ఉంటారనే నమ్మకంతో ధైర్యంగా ప్రజల ముందుకు వస్తున్నట్లు మంత్రి అంబటి రాంబాబు పేర్కొన్నారు. రాష్ట్ర హోంమంత్రి తానేటి వనిత మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికీ సంక్షేమ పథకాలను అమలు చేయడం ఒక్కటే మన ముందు ఉన్న లక్ష్యం అని అన్నారు. ఈ మేరకు గత నాలుగున్నర ఏళ్ల కాలంలో సంక్షేమ పథకాలనున అమలు చేయడం జరిగిందన్నారు. నేడు ఆ దిశలో గ్రామస్థాయిలో మరింత మెరుగైన పాలన అందించే ప్రయత్నంలో సచివాలయ, ఆర్బీకే, హెల్త్‌సెంటర్ భవనాలు నిర్మించడం జరిగిందన్నారు. ఈ పర్యటనలో భాగంగా కోటి ఏభై మూడు లక్షల ఎనభై వేల రూపాయలతో చేపట్టిన చేపడుతున్న రూ.35లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయ భవనం, రూ.21.80 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రం, రూ.25లక్షలతో నిర్మించిన పెనకమెట్ట సిసి మెయిన్‌రోడ్‌ను మంత్రులు ప్రారంభించారు. అనంతరం రూ.5 0లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్, డ్రైయిన్‌కు శంకుస్థాపన, రూ.22లక్షలతో నిర్మిసు ్తన్న దొమ్మేరు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ఎరువుల గోడౌన్‌కు శంకుస్థాపన చేశారన్నారు.

# యువతను అన్ని రంగాల్లో తీర్చిదిద్దడమే ఎన్‌వైకేఎస్ లక్ష్యం

## - ఎన్‌వైకెఎస్ స్టేట్ డైరెక్టర్ ఏ.ఆర్.విజయరావు

**చిత్తూరురూరల్, నవంబరు 14 ప్రభాతవార్త:** యువతీ యువకులను అన్ని రంగాల్లో తీర్చిదిద్ది, దేశభక్తిని పెంపొందించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయడమే యువ కేంద్ర సంఘటన్ లక్ష్యమని ఎన్‌వైకేఎస్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ స్టేటట్ డైరెక్టరు ఏఆర్ విజయరావు తెలిపారు. మంగళవారం నెహ్రూ యువకేంద్ర కార్యాలయంలో ఎన్‌వైకెఎస్ 51వ వ్యవస్థాపక దినోత్సవం, తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాన్ నెహ్రూ 134వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహిళలు, పురుషులకు అనేక రంగాల్లో శిక్షణ ఇవ్వడంతో పాటు గ్రామీణ క్రీడాకారులను మరింత ప్రోత్సహించడానికి వారికి అవసరమైన క్రీడా పరికరాలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. అలాగే కాలానుగుణంగా కంప్యూటర్ సంబంధిత అనేక కోర్సుల నందు సైతం శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. అనంతరం నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువకేంద్ర అకౌంట్స్ అధికారి ఎంసి బాబు, సపోర్టు స్వచ్ఛంధ సంస్థ అధ్యక్షలు జోసెఫ్‌రాజు, నెహ్రూ యువకేంద్ర వాలంటీర్లు, యువతీ యువకులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి చిరునామా జగన్ పాలన

## - రాష్ట్ర పాల ఏకరి కార్పొరేషన్ చైర్మన్



**బంగారుపాళ్యం, నవంబర్ 14 ప్రభాతవార్త:** రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి పనులకు నిదర్శనం సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలన అని రాష్ట్ర పాల ఏకరి కార్పొరేషన్ చైర్మన్ ఎంబి కుమార్‌రాజా అన్నారు. మంగళవారం బంగారుపాళ్యం-1 సచివాలయం పరిధిలో రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలి! కార్యక్రమంను వైకాపా నాయకులు చేపట్టారు. సచివాలయ కార్యాలయంలో మాజీ ప్రధాని స్వర్గీయ నెహ్రు చిత్రపటానికి పూజలు చేసి నివాళులు అర్పించారు. సచివాలయ పరిధిలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పనుల బోర్డులను కుమార్‌రాజా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి ఒక్కరు సంతోష జీవితంను గడపాలనే లక్ష్యంతో సిఎం వైఎస్ జగన్ పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారన్నారు. ఇందులో భాగంగానే అమ్మఒడి, విద్యావసతి, రైతు భరోసా, వైఎస్ఆర్ ఆసరా, వైఎస్ఆర్ చేదోడు తదితర కార్యక్రమాలు అమలు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి లబ్ధి అందేలా సంక్షేమ పథకాలకు వైఎస్ జగన్ శ్రీకారం చుట్టారన్నారు. అనంతరం నాలుగు రోడ్ల కూడలి వద్ద వైఎస్ఆర్‌సిపి జెండాను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సోమశేఖర్, సర్పంచ్ ఉమాదేవి కృష్ణమూర్తి, ఉప సర్పంచ్ కామరాజు, సింగిల్‌విండో చైర్మన్ దత్తత్రేయరెడ్డి, ఎఎంసి వైస్ చైర్మన్ సర్ధార్, వైకాపా నాయకులు జగదీష్, కిషోర్‌కుమార్‌రెడ్డి, సుబ్రమణ్యం పాల్గొన్నారు.

# ఇంద్రకీలాద్రిలో సహస్ర లింగార్చన



సహస్ర లింగార్చన నిర్వహిస్తున్న దృశ్యం

**ఇంద్రకీలాద్రి, నవంబర్ 14, ప్రభాతువార్త':** బెజవాడ దుర్గమ్మ ఆలయంలో ఈనెల15 అనగా బుధవారం నాడు శ్రీ అమ్మవారికి గాజుల అలంకారం చేయడానికి సర ్వం సిద్ధం చేసినట్లు ఆలయ ఇఓ ఇఓ కెఎస్ రామారావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆలయంలో మహిళలు దుర్గమ్మ ఆలయ ప్రాంగణమంతా గాజులను దండలుగా అమరుస్తున్నారు.

- వేదోక్తంగా సహస్ర లింగార్చన:

పవిత్రకార్తీకమాసం సందర్భంగా ఉదయం 9 గంటలకు సహస్ర లింగార్చన శాస్త్రోక్తంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఇఓ కెఎస్ రామారావు పాల్గొన్నారు. ఈ సహస్ర లింగార్చన ఆర్జిత సేవా టికెట్టు రు.500 లు, నెలకు రు.5,116ల టికెట్టు, అలాగే ఊంజల్ సేవకు రు.50ల టికెట్టు చెల్లించి భక్తులు పాల్గొనవచ్చు. సాయం సంధ్యాకాలంలో శ్రీ స్వామి అమ్మవార్లకు పల్లకీ సేవ నిర్వహించారు.

- దుర్గమ్మకు గాజుల కానుక:

దుర్గమ్మ ఆలయంలో జరిగే గాజుల అలంకారానికి ఇఓ కెఎస్ రామారావుకు ఆలయ సిబ్బంది ప్రసాద్ స్నేహితులు గాజులను అందజేశారు.

- దుర్గమ్మ సేవలో తెలంగాణ చీఫ్ సెక్రటరీ:

బెజవాడ దుర్గమ్మను తెలంగాణ రాష్ట్ర చీఫ్‌సెక్రటరీ శాంతి కుమారి మంగళవారం సేవించుకున్నారు. శ్రీ అమ్మవారికి సాయంసంధ్యాకాలంలో జరిగే పంచహారతుల కార్యక్రమంలో పాల్గొన్నారు. తదుపరి శ్రీ మల్లేశ్వర స్వామివారికి జరుగుతున్న సహస్ర దీపాలంకార సేవలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎన్‌టిఆర్ జిల్లా సబ్‌కలెక్టర్ అదితిసింగ్ పాల్గొన్నారు.

**- అలరించిన నృత్య నీరాజనం:**

దుర్గమ్మ ఆలయంలో మంగళవారం జరిగిన నృత్య నీరాజనం భక్తులను అలరించింది. అయిగిరినందిని అంటూ

ప్రారంభమై చక్కనితల్లికి చాంగుభళా అంటూ కొనసాగి, నందగోపాల,

నమోనారాయణ, కొండలలో నెలకొన్న తదితర కీర్తనలకు ఎం మౌనిక బి హర్షవర్ధిని, యజ్ఞనందిని, మహి, బాల, కుసుమ, లితలు అద్భుతంగా నర్తించారు.

# సత్యసాయి జయంతి వేడుకలకు గవర్నర్‌ను ఆహ్వానించిన ట్రస్ట్ సభ్యులు



**పుట్టపర్తి, నవంబర్ 14, ప్రభాతవార్త** భగవాన్ సత్యసాయి బాబా 98వ జయంతి వేడుకలకు రాష్ట్ర గవర్నర్ జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్‌ను శ్రీసత్యసాయి మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్, ప్రతినిధులు ఆహ్వానించారు. మంగళవారం విజయవాడలో రాజ్‌భవన్ నందు గరవ్నర్‌ను కలసి ఈ మేరకు ఆహ్వానించారు. మంగళవారం విజయవాడలోని రాజ్‌భవన్‌లో గవర్నర్‌ను కలసి ఈ మేరకు ఆహ్వానించారు. సత్యసాయి 98వ జయంతి వేడుకలు ఈ నెల 23న జరగనున్నాయన్నారు. 22న 42వ సత్యసాయి యూనివర్శిటీ స్నాతకోత్సవం జరుగుతుందన్నారు. స్నాత కోత్సవంలో పాల్గొనడంతో పాటు 23వ తేదిన బాబావారి జయంతి వేడుకల్లో పాల్గొనాలని వారు ఆహ్వానించారు. ఇందుక గవర్నర్ సానుకూలంగా స్పందిస్తూ వేడుకలకు తప్పకుండా హాజరవుతానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. గత నెలలో రాష్ట్రపతి ద్రౌపది ముర్మును ఆహ్వానించిన సంగతి తెలిసిందే. కరోనా కారనంగా గత మూడేళ్ళుగా ఈ వేడుకలకు దూరంగా ఉన్న నేపథ్యంలో, ఈ యేడాది 98వ జయంతి వేడుకలు పెద్దఎత్తు జరిగే అవకాశాలు ఉన్నట్లు ట్రస్ట్ వర్గాలు తెలియజేశాయి. గవర్నర్‌ను ఆహ్వానించిన వారిలో ట్రస్ట్ ప్రతినిధులు నాగనంద్, చలం, లక్ష్మణ్‌రావు పాల్గొన్నారు.

# దళిత న్యాయవాది విజయ్‌కుమార్‌కు న్యాయం చేయాలి

## టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య

**అమరావతి, నవంబర్ 14, ప్రభాతవార్త ప్రతినిధి:** 'వై ఎపి నీడ్స్ జగన్' అని వైకాపా నాయకులు అంటుంటే,, ఎపి దళితులు మాత్రం' ఉయ్ హేట్ జగన్' అని నినదిస్తున్నారని టిడిపి పొలిట్ బ్యూరోసభ్యుడు వర్ల రామయ్య అన్నారు. రాష్ట్రంలో దళితులకు జగన్‌రెడ్డి అన్యాయం చేస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. మంగళవారం తెదేపా జాతీయ కార్యాలయంలోఆయన మీడియాతో మాట్లాడారు. నంద్యాల జిల్లా కొలిమిగండ్లలో దళిత న్యాయవాది మంద విజయ్‌కుమార్, తన తల్లిపపై వైకాపాకు చెందిన వారు దాడిచేశారని ధ్వజమెత్తారు. దళితులు నా మేనమామలు అంటున్న జగన్ దళితులపై గత నాలుగున్నరేళ్లుగా జరుగుతున్న అఘాయిత్యాల్లో ఒక ఘటనపై కూడ స్పందించకపోవటం దుర్మార్గం అని అన్నారు. దళితులపై ఆయన కపటప్రేమ చూపిస్తున్నారని దళితులందరికీ అర్థమైందన్నారు.

# నెలరోజులుగా విధులను బాయ్‌కాట్ చేస్తున్న న్యాయవాదులు

## - న్యాయమైన డిమాండ్‌ను పరిష్కరించండి
## - సిఎంకు టిడిపి ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి లేఖ

**అమరావతి, నవంబర్ 14, ప్రభాతవార్త ప్రతినిధి:** గత నెలరోజులుగా విధులను బాయ్‌కాట్ చేస్తున్న న్యాయవాదుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ టిడిపి ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి సిఎం జగన్‌కు లేఖ రాశారు. వివరాలిలా ఉన్నాయి. రాష్ట్రంలోని అన్ని మేజిస్ట్రేట్, జిల్లా కోర్టులు గత నెల రోజుల నుంచి పనిచేయటం లేదని, హైకోర్టు మినహా మిగతా అన్ని కోర్టుల్లోని న్యాయవాదులు సమ్మెచేస్తున్నారని తెలిపారు.. గతంలో కక్షిదారులకు సంబంధించిన పిటిషన్‌పై ఒక్క రూపాయి న్యాయవాదుల సంక్షేమ స్టాంపును అంటించేవారని, ఇటీవల దీన్ని రూ.20కు పెంచారన్నారు.. ఇది న్యాయవాదులకు, అటు కక్షిదారులకు సమస్యగా మారిందన్నారు. దీన్ని యధావిధిగా అమలు చేయమని గత నెలరోజులుగా వేలాది మంది న్యాయవాదులు విధులను బహిష్కరించి సమ్మెచేస్తున్నారని తెలిపారు. దీంతో లక్షలాది మంది కక్షిదారులు, అలాగే న్యాయవాదులు ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు.

# బిటెక్ రవికి ఏం జరిగినా జగన్, పోలీసులదే బాధ్యత: లోకేష్

**అమరావతి, నవంబర్ 14, ప్రభాతవార్త ప్రతినిధి:** పుట్టిన ఊరు, గెలిచిన నియోజకవర్గం అయిన పులివెందుల వెళ్లాల్సి వచ్చినా జగన్‌రెడ్డి గజగజా వణుకుతున్నారని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ వ్యాఖ్యానించారు. మంగళవారం రాత్రి ఈమేరకు ప్రకటన చేశారు.. పరదాలు, బారికేడ్లు, ముందస్తు అరస్టులు, దుకాణాల మూసివేత, చెట్ల నరికివేత ఇన్నిచేసినా.. ఓట్లేసిన జనాని చూడాలంటే జగన్‌రెడ్డి భయపడుతున్నారని పేర్కొనానరు.. సొంత నియోజకవర్గ ప్రజల్ని ఎదుర్కోలేని పిరికి పంద అన్నారు.. తన ఎన్నికల ప్రత్యర్థి టిడిపి ఇన్‌చార్జి బిటెక్ రవిని చూసినా భయపడుతున్నారని పేర్కొన్నారు.


# కాణిపాకం హుండీల ద్వారా 1.20 కోట్లు ఆదాయం

కాణిపాకం, నవంబర్ 14 ప్రభాతవార్త: కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంకు హుండీ లెక్కింపు ద్వారా 1.20 కోట్లు రూపాయలు ఆదాయంగా వచ్చింది. మంగళవారం స్థానిక ఆస్థాన మండపంలో ఆలయ ఈఓ ఎ.వెంకటేశు ఆధ్వర్యంలో ఆలయ హుండీలను లెక్కించారు. ఈసందర్భంగా 20 రోజులకు గాను హుండీల ద్వారా 1,20,09,389 రూపాయలు ఆదాయంగా లభించింది. అలాగే 12 గ్రాముల బంగారు, రెండు కిలోల 20 గ్రాముల వెండి ఆదాయంగా వచ్చింది. అలాగే గోసంరక్షణ హుండీ ద్వారా 5.409 రూపాయలు ఆదాయంగా వచ్చింది. దీనితో పాటు 6,405 అమెరికా డాలర్లు, 5 ఆస్ట్రేలియా డాలర్లు,20 ఇంగ్లాడ్స్ ఫౌండ్స్, 20 కెనడా డాలర్లు, 30 సింగపూర్ డాలర్లు ఆదాయంగా వచ్చింది. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో ఏఈఓలు ఎస్వీ.కృష్ణారెడ్డి, విద్యాసాగర్‌రెడ్డి, హరిమాధవరెడ్డి, రవీంద్రబాబు, సూపరెండెంట్‌లు రంగస్వామి, కోదండపాణి, శ్రీధర్‌బాబు, హుండీ ఇన్స్‌పెక్టర్ సుబ్బారెడ్డి, కాణిపాకం యూనియన్ బ్యాంకు, ఆలయ సిబ్బంది, సేవకులు పాల్గొన్నారు.

# దొంగ ఓట్ల నమోదులో కథ,స్క్రీన్‌ప్లే, డైరెక్షన్ సిఎందే

## - టిడిపి అధికార ప్రతినిధి నీలాయపాలెం విజయ్‌కుమార్ విమర్శ

**అమరావతి, నవంబర్ 14, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో 5నెలల్లో ఎన్నికలు రానున్న తరుణంలో దొంగ ఓట్లు అటు ప్రజల్ని, ఇటు రాజకీయ పార్టీలను కలవరపెడుతున్నాయని టిడిపి అధికార ప్రతినిధి నీలాయపాలెం విజయ్‌కుమార్ పేర్కొన్నారు.. సెప్టెంబర్ నాటికి రాష్ట్రవ్యాప్తంగా 10 మంది అంత కంటే ఎక్కువ కుటుంబ సభ్యులున్న ఇళ్ల సంఖ్య 1,57,939 ఉంటే, వాటిలో 24,61,676 మంది ఓటర్లు ఉన్నట్టు రాష్ట్ర ఎన్నికల కమిషన్ చెప్పిందని, వాటిలో 2,52,767 మంది ఓటర్ల ఇంటి నంబర్లు ఉండటం, మరికొన్ని, అర్థంకాని విధంగా ఉన్నాయని విజయ్‌కుమార్ పేర్కొన్నారు. మంగళవారం తెదేపాజాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. సెప్టెంబర్ నాటికి రాష్ట్రంలో ఉన్న దొంగ ఓట్లలో 20శాతం ఓట్లను సరిచేశామని ఎన్నికల కమిషన్ ప్రకటించిందని, మరిమిగిలిన వాటి సంగతేమిటన్నదే ఇపుడు భేతాళ ప్రశ్నగా మారిందన్నారు. 1,57,939 ఇళ్లలో20శాతం



సరిచేసినట్టు రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌చెబుతున్నారని, ప్రతిరోజూ రాష్ట్రంలో దొంగ ఓట్లు నమోదుకావటం, అధికారులు సస్పెండ కావటం అనేవి నిత్యం జరుగుతూనే ఉన్నాయన్నారు.. ఇంత పెద్ద సంఖ్యలో దొంగ ఓట్ల నమోదు గల కారణాలు ఏమిటా అని ఆలోచిస్తే విస్తుగొలిపే వాస్తవాలు వెలుగులోకి వస్తున్నాయని తెలిపారు. కొంతమంది వ్యక్తులు దొంగ ఓట్లు నమోదు వెనుక ఉన్నారని, ప్రభుత్వ డేటా వ్యక్తులకు చేరుతోందన్నారు.. ఒక్కమాటల్లో చెప్పాలంటే దొంగ ఓట్ల బాగోతంలో కథ, స్క్రీన్‌ప్లే, డైరెక్షన్ మొత్తం జగన్‌రెడ్డే అని అన్నారు.. ప్రభుత్వం , రాజకీయపార్టీ, ఎన్నికల కన్సల్టింగ్ సంస్థ కలిపి చేస్తున్న నిర్వాకాల ఫలితమే యధేచ్ఛగా జరుగుతున్న దొంగ ఓట్ల నమోదు అన్నారు. రామ్ ఇన్ఫో సంస్థ ముసుగులో ఐప్యాక్ సంస్తే వలంటీర్ల ద్వారా ప్రజల వ్యక్తిత సమాచారం సేకరించి దొంగ ఓట్ల తంతులో కీలకపాత్ర పోషిస్తోందని దుయ్యబట్టారు. ప్రజల వ్యక్తిగత సమాచారం మొత్తం గుప్పెట్లో పెట్టుకున్న ఐప్యాక్ సంస్థ, ఓట్ల నమోదు, తొలగింపు, దొంగ ఓట్లపై దృష్టిపెటి ్టందన్నారు. ప్రభుత్వ ఆదేశాలు అంటూ వలంటీర్లు ప్రజల స్వేచ్ఛ, హక్కులు హరించేలా పనిచేస్తామంటే టిడిపి సహించదని అన్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ తక్షణమే యుద్ధప్రాతిపదికన దొంగ ఓట్ల తొలగింపుపై దృష్టిపెట్టాలని, వలంటీర్లు, సచివాలయ సిబ్బందిని ఎన్నికల విధులకు దూరంగా ఉంచాలని డిమాండ్ చేశారు. తక్షణమే మొత్తం ఓటర్ల వివరాలతో శ్వేతపత్రం విడుదల చేయాలని కోరారు.

## మేడిగడ్డ పిల్లర్ కుంగిపోవడంపై కేంద్ర దర్యాప్తు సంస్థలు విచారణ జరపాలి

**టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు నిరంజన్**

**హైదరాబాద్, నవంబరు 14, ప్రభాతవార్త:** మేడిగడ్డ పిల్లర్ కుంగిపోయిన అంశంలో కేంద్ర జలవనరుల శాఖ నుంచి లోపాలపై ఒక లేఖ రాశారని, అందుకు ప్రతిగా ఇరిగేషన్ శాఖ కార్యదర్శి రజత్‌కుమార్ లేఖ రాశారని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు నిరంజన్ అన్నారు. మంగళవారం గాంధీ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మేడిగడ్డ పిల్లర్ కుంగిపోయిన ఘటనపై కేంద్ర దర్యాప్తు సంస్థలు విచారణ జరపాలన్నారు. ఈ విషయాలపై తాము ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశామ న్నారు. ఎన్నికల కమిషన్ చీఫ్ సెక్రటరీ మా లేఖను పంపి వివరణ అడిగారని, కానీ ఇంతవరకు సిఎస్ నుంచి ఎలాంటి జవాబు రాలేదన్నారు. మహదేవపూర్ పోలీసు స్టేషన్‌లో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ మేడిగడ్డ కుంగి పోయిన అంశంపై ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఎఫ్ఐఆర్ కూడా నమోదు అయిందన్నారు.

# కెసిఆర్ మాయమాటలకు మోసపోవొద్దు

**బిజెపి తెలంగాణ ఎన్నికల కమిటీ ఛైర్మన్ ఈటల**

**ఎద్దేవా చేసిన రాహుల్‌గాంధీకి తగిన బుద్ధిచెబుతాం**

**నరేంద్రమోడీ సర్కార్‌తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం**

**షాద్‌నగర్‌లో బిజెపి విజయ సంకల్పసభ విజయవంతం**

**షాద్‌నగర్, నవంబరు 14, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి కెసిఆర్ రాష్ట్ర ప్రజలను పదవి చేపట్టినప్పటి నమ్మించి మోసం చేస్తున్నారని, ఆయన మాయమాటలకు మోసపోవద్దని, వచ్చే ఎన్నికల్లో బిజెపి గెలుపునకు కృషి చేయాలని పార్టీ తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిటీ ఛైర్మన్ ఈటల రాజేందర్ ప్రజలకు పిలుపునిచ్చారు. షాద్‌నగర్ నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి అందె బాబయ్య గెలుపునకు మంగళవారం షాద్‌నగర్‌లో విజయ సంకల్ప సభ నిర్వహించారు. ఆయనకు మద్దతుగా ప్రచారం నిర్వహించడానికి షాద్‌నగర్ పట్టణానికి వచ్చిన ఈటలకు పార్టీకి చెందిన ఆడపడుచులు ఘన స్వాగతం పలికారు. విజయ సంకల్ప సభను ఉద్దేశించి ఈటల రాజేందర్‌ముదిరాజ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఎన్నో పోరాటాలు చేసి జైలు పాలు అయ్యానన్నారు. కెసిఆర్ వెంట నడిచి రెండు సార్లు మంత్రిగా పనిచేసి కరోనా కష్టకాలంలోనూ ప్రజలకు సేవచేస్తే ముఖ్యమంత్రి నిందలు మోపి నన్ను గెంటేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నాడు నాకు జరిగిన అన్యాయాన్ని జీర్ణించుకోలేక టీఆర్ఎస్ పార్టీకి సహితం అందెబాబయ్య రాజీనామా చేశారన్నారు. నేడు మీ బీసీ బిడ్డగా మీ అందరి ఆశీర్వాదాలతో షాద్‌నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే బరిలో నిలిచిన అందెబాబయ్యను బారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో ప్రతి గ్రామంలో మద్యం విచ్చలవిడిగా విక్రయించారన్నారు. బీజేపీ పార్టీ బీసీ ముఖ్యమంత్రిని ప్రకటిస్తే కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్‌గాంధీ బీసీల పట్ల చిన్నచూపు చూపిస్తు ఎద్దేవా చేస్తున్నారని రాబోయే ఎన్నికల్లో గెలిచి తమ చాటుతామని ఆయన విమర్శించారు. కార్యక్రమంలో బీజేపీ పార్టీ జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహ్మారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ డాక్టర్ టంగుటూరి విజయ్‌కుమార్, రాష్ట్ర నాయకుడు నెల్లి శ్రీవర్ధన్‌రెడ్డి, సీనియర్ నాయకులు వెంకటేశ్వర్‌గుప్త, భూపాలచారి, ఆశోక్‌గౌడ్, చెంది మహేందర్‌రెడ్డి, పాతపల్లి కృష్ణారెడ్డి, చెట్ల వెంకటేష్, ఋుషికేష్, శ్రీధర్‌వర్మ, అందె రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



సభలో మాట్లాడుతున్న ఈటల రాజేందర్

## ఓట్ల కోసం వచ్చే నాయకులను హక్కులపై ప్రశ్నించాలి

**ప్రొఫెసర్ జి.హరగోపాల్**

**హైదరాబాద్ (సైఫాబాద్), నవంబరు 14, ప్రభాతవార్త:** ఓట్ల కోసం వచ్చే రాజకీయ నాయకులను సమస్యలపై ప్రశ్నించాలని తెలంగాణ పౌర హక్కుల సంఘం ఓటర్లకు పిలుపునిచ్చింది. ఈ మేరకు బుధవారం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రొఫెసర్ జి.హరగోపాల్, సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, ఎన్.నారాయణరావు, విష్ణువర్ధన్ రావు తదితరులు ఇందుకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. గడిచిన దశాబ్ద కాలంగా పౌర ప్రజాస్వామిక హక్కుల అణిచివేతే ప్రధానంగా కొనసాగిందని, ప్రజా స్వామిక పాలన ప్రజలకు అందనంత దూరంలో ఉందని, జీవించే హక్కు అణిచివేతను పాలక వర్గాలు కొనసాగిస్తున్నాయని ఆరోపించారు. ప్రజలు ప్రాథమిక హక్కుల అమలుకై ఓట్లు కోసం వచ్చే రాజకీయ నాయకులను ప్రశ్నించాలని వారు కోరారు.

# ఎస్సీ ఉపకులాలకు అన్యాయం చేస్తే విశ్వరూపం చూపిస్తాం




సమావేశంలో మాట్లాడుతున్న బైరి వెంకటేశం మోచి తదితరులు

**సమస్య పక్కదారి పట్టించేందుకే ప్రధాని మోడీ 'కమిటీ' ప్రకటన**

**ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి**

**హైదరాబాద్, నవంబరు 14, ప్రభాతవార్త:** ఎస్సీ ఉపకులాలకు అన్యాయం చేస్తే 'విశ్వరూపం చూపి స్తాం ఇటీవల మాదిగల విశ్వరూప సభలో ప్రధాని మోడీ ఎస్సీ వర్గీకరణపై చేసిన 'కమిటీ' ప్రకటన సమస్యను పక్కదారి పట్టించ డానికేనని ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బైరి వెంకటేశం మోచి అన్నారు. ఈమేరకు మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 22లోల జనాభా కలిగిన ఎస్సీ ఉపకులాలకు ఎస్సీ రిజర్వేషన్ ఫలితాలు అందడం లేదన్నారు. వర్గీకరణ కేవలం 57 ఉపకులాలకు అవసరమని మాలమాదిగలకు వర్గీకరణ అవసరం లేదన్నారు. కావున ఎస్సీ వెంటనే వర్గీకరణ చేపట్టి 57దళిత ఉపకలాలను ఏకేటగిరీల్లో చేర్చి జనభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్ శాతాన్ని కేటాయించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఉపకులాల విద్యార్థులందరికీ ఎలాంటి ఎంట్రన్స్ పరీక్షలు లేకుండా ప్రభుత్వ గురుకులాల పాఠశాలల్లో ప్రవేశం కల్పించాలని వ్యవసాయంపై ఆధారపడిన ఉపకులాల ప్రజలకు కనీసం ఎకరం భూమి కేటాయించాలన్నారు. అంతేకాకుండా వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, నామినేటెడ్ పదవుల్లో మాల, మాదిగలతో సమానంగా ఉపకులాలకు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో రాష్ట్ర నాయకులు చంద్రగిరి సత్యనారాయణ, లక్ష్మీనారాయణ, తులసీదాస్, తిమ్మన మాదాసి కురువ, మటపతి నాగయ్యస్వామి, పస్తంకుమార్, పరమేశ్వర్, మాల్గె సంతోష్, ఎత్తెపు కేశవులు తదితరులు పాల్గొన్నారు.

## వాస్తవాలు దాచి.. ఇసుక దోపిడీని కప్పిపుచ్చే ప్రయత్నం

**- టిడిపి జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ ధ్వజం**

**అమరావతి, నవంబర్ 14, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ఇసుకమాఫియా సాగిస్తున్న దోపిడీపై టిడిపి న్యాయం పోరాటం చేస్తుందని టిడిపి జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్‌పేర్కొన్నారు.. మరోవైపు సిఎం కొత్త ఇసుక పాలసీపేరుతో టెండర్ల నిబంధనలు అన్నీమార్చేసి, తమ్ముడు అనిల్‌రెడ్డికి తన బినామీలకు ఎపిలోని ఇసుక రీచ్‌లు గంపగుత్తగా అప్పగించటానికి తెరవెనుక ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు.. మంగళవారం తెదేపా జాతీయ కార్యాలయంలో పట్టాభి మీడియాతో మాట్లాడారు.. మంత్రి పెద్దిరెడ్డి , డైరెక్టర్ ఆఫ్ మైన్స్ అండ్ జియాలజీ వెంకటరెడ్డి ఇప్పటికీ వాస్తవాలు దాచి, ప్రజల్ని నమ్మించే ప్రయత్నంచేస్తూ, జయప్రకాశ్ పవర్ వెంచర్స్ సంస్థే ఇసుక తవ్వకాలు జరుపుతోందని దోపిడీని కప్పిపుచ్చే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. ప్రభుత్వం పైకి జయప్రకాష్ పవర్ వెంచర్స్ పేరుచెబుతూ, యధేచ్ఛగా జిల్లాలవారీగా జగన్‌రెడ్డి కనుసన్నల్లో పనిచేస్తునన వైకాపా ఇసుక మాఫియా డాన్ల ద్వారానే ఇసుక తవ్వకాలు సాగిస్తోందని ధ్వజమెత్తారు.. వాస్తవాలు బయటపెడుతున్న ప్రతిపక్షాలు, మీడియాపై వంత్రులు, వెంకటరెడ్డి లాంటి అధికారులు తమ అక్కసు వెళ్లగక్కుతున్నారని అన్నారు.. జయప్రకాష్ పవర్ వెంచర్స్ జిఎస్టీ చెల్లింపుల వివరాలు, ప్రభుత్వం దొంగ వేబిల్లులు చూశాక రాష్ట్రంలో జరుగుతున్న ఇసుక తవ్వకాలకు, జయప్రకాష్ సంస్థకు ఎలాంటి సంబంధం లేదని, వెంకటరెడ్డి చెప్పేవన్నీ అబద్ధాలని తేలిపోయిందన్నారు. టిడిపి ప్రభుత్వం ఇసుకను ఉచితంగా ఇవ్వటం నేరమ ంటున్న సిఐడికి విచ్చలవిడిగా సాగుతున్న జగన్‌రెడ్డి అండ్‌కో ఇసుకదోపిడీ కన్పించటంలేదా? అని పశ్నించారు..

# ప్రారంభమైన లాసెట్ కౌన్సెలింగ్

**21 వరకు దరఖాస్తుల స్వీకరణ**

**28న సీట్ల కేటాయింపు**

**ఈ యేడాదిలో 8000 సీట్లు**

**హైదరాబాద్, నవంబరు 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని లా కోర్సుల్లో అడ్మిషన్ల కోసం నిర్వ హించిన లాసెట్-2023, పీజీ లాసెట్-2023కి సంబంధించిన కౌన్సెలింగ్ మంగళవారం ప్రారంభమైంది. దరఖాస్తులను ఈ నెల 21 వరకు స్వీకరించనున్నారు. 3 సంవత్సరాల లా కోర్సుతోపాటు, 5 సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ లా కోర్సులో చేరడం కోసం లాసెట్-2023ని.. పీజీ లా కోర్సుల్లో చేరడానికి పీజీ లాసెట్-2023 పరీక్షను నిర్వహించిన సంగతి తెలిసిందే. లా కోర్సుల్లో చేరడానికి గత ఏడాది కంటే ఈ ఏడాది సుమారు 700 సీట్లు అదనంగా వచ్చాయి. కొత్త కాలేజీలకు అనుమతులు ఇవ్వడంతోపాటు.. కొత్త కోర్సులను ప్రారంభించడం.. అదనంగా సీట్లు పెరగడంతో ఈ ఏడాది 700 వరకు సీట్లు పెరిగినట్టు అధికారులు చెబుతున్నారు. ఈ నెల 21 వరకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించారు. 22న అర్హత కలిగిన వారి లిస్టును ప్రకటిస్తారు. 23, 24న వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పించారు. 28న సీట్ల కేటాయింపు చేస్తారు. సీటు పొందిన వారు ఈ నెల 29 నుంచి డిసెంబర్ 2 వరకు ఆయా కాలేజీల్లో చేరాల్సి ఉంటుంది. రాష్ట్రంలో మూడు సంవత్సరాల లా కోర్సులో 22 కాలేజీల్లో 4790 సీట్లు.. 5 సంవత్సరాల కోర్సులో 19 కాలేజీల్లో 2280 సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఇక పీజీ లాసెట్‌లో రాష్ట్రంలో 17 కాలేజీల్లో 930 సీట్లు అందబాటులో ఉన్నాయి.

## 18 మద్యం డిస్టిలరీలపై ఎక్సైజ్ శాఖ నిఘా

**ఇసి ఆదేశాలతో రంగంలోకి అధికారులు**

**హైదరాబాద్, నవంబరు 14, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని 18 మద్యం డిస్టిలరీలపై ఎక్సైజ్ శాఖ నిఘా పెంచింది. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 10 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఒక్కో బృందానికి ఎక్సైజ్ సూపరింటెండెంట్‌ను బాధ్యులుగా నియమించినట్లు ఎక్సైజ్ శాఖ సంయుక్త కమిషనర్ సురేశ్ తెలిపారు. ఈసీ ఆదేశాల మేరకు రాష్ట్రంలోని 18 డిస్టిలరీలను అధికారుల బృందం మంగళవారం ఆకస్మికంగా పరిశీలించిందనీ, మద్యం ఉత్పత్తి, సరఫరా, సంబంధిత రిజిస్టర్లను పరిశీలించినట్లు చెప్పారు. రికార్డులన్నీ సక్రమంగా ఉన్నట్లు అధికారుల పరిశీలనలో తేలిందన్నారు. మద్యం డిస్టిలరీలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారన్నారు.

## ఆపరేషన్ కోసం ఆస్పత్రికి వచ్చిన మహిళ అదృశ్యం



శాంతమ్మ (ఫైల్)

**హైదరాబాద్ (చార్మినార్), నవంబరు 14, ప్రభాతవార్త :** పాతబస్తీ పెట్లాబుర్జు ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చిన ఓ మహిళ అదృశ్య మైన సంఘటన హుస్సేనీ ఆలం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్ఐ నవీన్ కధనం ప్రకారం...రంగారెడ్డి జిల్లా, పరిగి మండలం, ఖుదవనాపూర్ గ్రామానికి చెందిన ఎన్.శైలు భార్య శాంతమ్మ (40) గత నెల 27న పెట్లాబుర్జు ప్రభుత్వ ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చింది. పరీక్షలు నిర్వహించిన అనంతరం వైద్యులు శాంతమ్మకు ఆఫరేషన్ చేయవలసి ఉందని చెప్పారు. నవంబరు 4వ తేదీన శాంతమ్మకు వైద్యులు ఆప రేషన్ చేయవలసి ఉంది. ఆపరేషన్ కోసం ఆసుపత్రిలో చేరిన శాంతమ్మ మూడవ తేదీ తెల్లవారు జామున ఎవరికి చెప్పకుండ ఆసుపత్రి నుంచి వెల్లి పోయింది. శాంతమ్మ కోసం కుటుంబ సభ్యులు అన్ని చోట్ల వెతికినా ఫలితం లేక పోయింది. దీంతో భార్య శాంతమ్మ కనిపించటం లేదంటూ భర్త ఎన్.సైలు హుస్సేనీఆలం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆసుపత్రి నుంచి శాంతమ్మ వెల్లిన సమయంలో పింక్ కలర్ చీర, బ్లాక్ రంగు జాకెట్ ధరించి ఉంది. తెలుగు మాత్రమే శాంతమ్మ మాట్లా డగలదు. ఈ కేసును హుస్సేనీఆలం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# కాంగ్రెస్ సునామీ కెసిఆర్ పార్టీని తుడిచేస్తుంది

- ఖమ్మం జిల్లాలో 10 స్థానాలు గెలుస్తాం
- కేంద్ర మాజీమంత్రి రేణుకాచౌదరి

**హైదరాబాద్, నవంబరు 14, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా వస్తున్న కాంగ్రెస్ సునామి కెసిఆర్ పార్టీని కడిగేస్తుందని కేంద్ర మాజీ మంత్రి రేణుకా చౌదరి అన్నారు.

మంగళవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లా డారు. పువ్వాడ అజయ్ ఓటమి భయంతో మా కార్యకర్తలపై దాడుల చేస్తున్నారన్నారు. మా ఖమ్మం కార్పొరేటర్ రాఫీనా బేగంపైనే బైండోవర్ కేసులు వేవారన్నారు.

ఎంఐఎం, బిఆర్ఎస్ కలిసి ఇబ్బందులు పెడు తున్నా్రన్నారు. చట్టా నికి విరుద్ధంగా పోలీ సులు వ్యవహ రి స్తున్నారన్నారు. కాం గ్రెస్ కార్యకర్తలను ఇబ్బంది పెడితే ఖబడ్దార్ అంటూ హెచ్చరిం చారన్నారు. మీ ఇంటికి వచ్చి సవాల్ చేస్తూ నువ్వు ఓడిపోయిన తక్షణ అక్కడి నుంచి పారిపోతావన్నారు.

కాంగ్రెస్‌లో గెలిచి పార్టీ మారిన పువ్వాడ అజయ్‌లాంటి వారిని దగ్గరకు తీసుకోవడం వల్లే కెసిఆర్ ఓడిపోతు న్నారన్నారు. పువ్వాడ అజయ్ పాముకు పాలుపోస్తే కాటువేసే రకం అన్నారు. పువ్వాడ అజయ్ కాంగ్రెస్ కార్య కర్తలను ఎంత ఇబ్బంది పెడితే అంత బలంగా ముందుకు వస్తారన్నారు.

బిజెపి, బిఆర్ఎస్, ఎంఐఎం ఒకటే అన్నారు. మతతత్వ రాజకీయాలు చేస్తున్నారన్నారు. ఖమ్మం జిల్లాలో ప్రచారం చేస్తానని అన్నారు. మీరు ఐటి దాడులు చేస్తారని మేము పైసలు ఇంట్లో పెట్టుకుని కూర్చుంటామా అన్నారు. బిఆర్ఎస్ ఎంతమంది కోవర్టులు ఉన్నారో, మాకు తెలుసునన్నారు మాకు కోవర్టులు ఉన్నారన్నారు. ఖమ్మం జిల్లాలో 10కి 10 స్థానాలు గెలుస్తామన్నారు. పోలీసు కార్లలోనే డబ్బులు పెట్టుకుని తిరుగుతున్నారన్నారు.




మంగళవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాతున్న కేంద్ర మాజీ మంత్రి రేణుకాచౌదరి

# సామాజిక న్యాయంకోసమే బిసి సిఎం

**బిజెపి ప్రకటనపై ఒబిసి మోర్చా జాతీయ అధ్యక్షుడు డా.లక్ష్మణ్**



**హైదరాబాద్, నవంబరు 14, ప్రభాతవార్త:** సామాజిక న్యాయంలో భాగంగానే బిసిని సిఎం చేస్తామని బిజెపి చెబుతోందని ఆ పార్టీ ఒబిసి మోర్చా జాతీయ అధ్యక్షులు డా.లక్ష్మణ్ అన్నారు. మంగళవారం మీడియా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. బిజెపి అంటే సబ్ కా వికాస్, బిఆర్ఎస్ అంటే కెసిఆర్ ఫ్యామి లీ వికాస్, కాంగ్రెస్ అంటే రాహుల్ ఫ్యామిలీ వికాస్ అన్నారు. ఆ రెండు పార్టీలలో పనిచేస్తున్న వారు ఆ కుటుంబాలకు బానిసలుగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటి వరకు హామిలు అమలు చేయకుండా ఇప్పుడు ఎలక్షన్ కమిషన్ దగ్గరకు వెళ్లి అనుమతి ఇవ్వాలని బిఆర్ఎస్ డ్రామాలు ఆడుతుందని ద్వజమెత్తారు. ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు. ఇప్పుడు ఇస్తామని మాటలు చెబుతుందన్నారు. డిక్లరేషన్ గ్యారెంటీలు అంటూ కాంగ్రెస్ ప్రజలను మరోసారి మభ్యపెట్టే ప్రయత్నం చేస్తుందన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల డిఎన్ఎ ఒక్కటే అన్నారు. మైనార్టీ ఓట్ల కోసం ఆ రెండు పార్టీలు పోటీ పడుతున్నాయన్నారు. హిందువులను అవమానపరుస్తున్నారన్నారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో గ్యాస్ సిలిండర్ ధరలు తగ్గించలే దన్నారు. ఇప్పటి వరకు కెసిఆర్ ఇక్కడ పెట్రోల్ ధరలు, గ్యాస్ ధరలు తగ్గించలేదన్నారు. బిసి సిఎం అంటే బిసిల కోసం కాదదని, సమాజంలోని అన్ని వర్గాల కోసం అన్నారు. కెసిఆర్ లేస్తే మనిషికాదని అంటాడు, కానీ లేవడు, కాపలా కుక్కల ఉంటానని అన్ని కెసిఆర్ గుంటల నక్కల వ్యవహరిస్తున్నారంటూ మండిపడ్డారు. రేవం త్‌రెడ్డి, అసుదుద్దీన్ ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటున్నారని అన్నారు. నువ్వు కొట్టినట్లు చేయి, నేను ఏడ్చినట్లు చేయి అన్నట్లుగా వారి వ్యవహారం ఉందన్నారు. ఎంఐఎం కాంగ్రెస్ ఒక్కటే అన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీతో ఉందని, బిజెపి మేనిఫెస్టో ఓట్ల కోసం కాదని, అమలుకు నోచుకోని హామిలు ఇవ్వమన్నారు. ఓవైసి, రేవం త్‌రెడ్డిలు ఎవరి కోసం పనిచేస్తున్నారో అందరికి విషయం తెలుసునన్నారు. బిసి, ఎస్సీలతో పాటు అన్ని వర్గాలు బిజెపికి మద్దతు తెలుపుతున్నారని, బిజెపి విజయం ఖాయం అన్నారు.

## రిటైల్ మార్కెట్లో ఉల్లి సగటు ధర కిలో రూ.59.09

**హైదరాబాద్, నవంబరు 14, ప్రభాతవార్త:** దేశీయ రిటైల్ మార్కెట్‌లో ఉల్లి ధర కిలోకు 59.09 రూపాయలుగా ఉన్నట్లు భారత ప్రభుత్వ వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ పేర్కొంది. దేశంలో ఉల్లి ధర అత్యధికంగా కిలోకు 90 రూపాయలు కాగా, అదే అత్యల్ప ధర 20 రూపాయలుగా ఉన్నట్లు వెల్లడించింది. ఈ మేరకు తాజాగా ఒక ప్రకటనలో వాటి వివరాలను తెలియచేసింది. పెరుగుతున్న ఉల్లి ధరలను నియంత్రించేందుకు ఇప్పటికే వాటి ఎగుమతిపై టన్నుకు 800 డాలర్ల (66,591.60 రూపాయలు) చొప్పున కనీస ఎగుమతి ధరను నిర్ణయించింది. ఇది డిసెంబరు 31వ తేదీ వరకూ అమల్లో ఉంటుందని వివరించింది. ఇప్పటికే సేకరించిన 5 లక్షల టన్నులకు పోను అదనంగా 2 లక్షల టన్నుల ఉల్లిని కొనుగోలు చేస్తున్నట్లు ప్రకటించింది. దీంతో దేశీయంగా ఉల్లి సరఫరా మెరుగుపడి ధరలు తగ్గే అవకాశం ఉన్నట్లు స్పష్టం చేసింది. ప్రస్తుత 2023-24 ఆర్థిక సంవత్సరం అక్టోబరు 20 వరకూ దాదాపు 15 లక్షల టన్నుల ఉల్లిని ఎగుమతి చేసింది. కాగా అక్టోబరు నుండి దేశంలో క్రమంగా ఉల్లి ధరలు పెరగడం మొదలయ్యింది. ప్రధానంగా దేశ రాజధాని ఢిల్లీలో అక్టోబరు 25న ఉల్లి ధర కిలోకు 40 రూపాయలు ఉండగా, అదే నెల 29వ తేదీకి ఈ ధర రెండింతలు పెరిగి కిలోకు 80 రూపాయలకు చేరింది. ప్రస్తుతం సగటు ధర 60 రూపాయలుగా ఉంది.

# బిసి సిఎం ఓకే.. పార్లమెంట్‌లో బిసి బిల్లు పెట్టాల్సిందే

**రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య**

**హైదరాబాద్, నవంబరు 14, ప్రభాతవార్త:** బిజెపి పార్టీ అధికారంలోకి వస్తే ముఖ్యమంత్రి పదవి బిసిలకు చేస్తామని చెప్పడం తాము స్వాగిస్తున్నామని కానీ పార్లమెంట్‌లో బిసిబిల్లు సాధించడమే తమ అంతిమ లక్ష్యమని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపి ఆర్.కృష్ణయ్య అన్నారు. ఈ మేరకు మంగళవారం కాచిగూడలో జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన మీడియా సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ బిజెపి పార్టీ బిసిలకు ముఖ్యమంత్రి పదవి ప్రకటించడంతోనే సరిపెట్టడం కాదని అంతకంటే ముఖ్యమైన బిసిబిల్లు పార్లమెంట్‌లో పెట్టాలన్నారు. పార్లమెంట్‌లో బిసిబిల్లు పెడితే చట్టసభల్లో బిసిలకు 50శాతం అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాలు రిజర్వ్ అవుతాయని దాంతో బిసిలూ అన్నిరంగాల్లో అగ్రస్థానంలో ఉంటారన్నారు.

గత 35ఏళ్లుగా బిసిబిల్లు కోసం ఉద్యమాలు నిర్వహించడంతోపాటు ప్రధాన మంత్రులు, కేంద్రమంత్రులు, ప్రతిపక్ష నేతలను కలిసి చర్చలు జరిపామమని అయినప్పటికీ ఇంతవరకు కేంద్ర ప్రభుత్వం తగిన రీతిలో స్పందించడం లేదన్నారు. కావున బిసిల పట్ల సాను కూలంగా ఉన్న బిజెపి ప్రభుత్వం ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే బిసిబిల్లు పెట్టేవిధంగా ప్రధాని నరేంద్రమోదీ చర్యలు తీసుకోవాలని కృష్ణయ్య పేర్కొన్నారు. ఈ సమావేశంలో కోట్ల శ్రీనివాస్, సి.రాజేందర్, నందగోపాల్, వేముల రామకృష్ణ, జయంతి, దీపిక, స్వరూప, బలరాం తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య, గుజ్జ కృష్ణ తదితరులు

## 8 మంది బిఎస్‌పి అభ్యర్థుల నామినేషన్ల తిరస్కృతి

**హైదరాబాద్, నవంబరు 14, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో బహుజన సమాజ్ పార్టీ(బీఎస్పీ) అభ్యర్థుల్లో 8 మంది నామినేషన్లు తిరస్కరణకు గురైనట్టు పార్టీ కార్యాలయం ప్రకటించింది. మొత్తం 119 స్థానాల నుంచి నామినేషన్లు దాఖలు చేయగా.. అందులో 8 మంది నామినేషన్లు తిరస్కరణకు గురి కావడంతో రాష్ట్రంలో 111 స్థానాల్లో బీఎస్పీ పోటీలో ఉందని పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు.

తాము స్టేషన్ ఘన్‌పూర్(ఎస్సీ), పాలకుర్తి, భువనగిరి, మిర్యాలగూడ, ఆలేరు, మధిర(ఎస్సీ), బహదూర్‌పుర, గోషామహల్ నుంచి పోటీలో లేమని.. మిగిలిన 111 స్థానాల్లో తాము పోటీ చేస్తున్నట్టు ప్రకటించారు.

రాష్ట్రంలోని 111 స్థానాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను ఓడించి బీఎస్పీ అభ్యర్థులను గెలిపించాలని ప్రవీణ్ కుమార్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజలకు అధికార భాగస్వామ్యం కావాలంటే బీఎస్పీని గెలిపించాలని పిలుపునిచ్చారు.

# భారత్‌లో దివాలీ సంబరాలు..చైనాకు లక్ష కోట్లు నష్టం!

చైనా, నవంబరు 14: భారత్‌లో దీపావళి సంబురాలతో చైనాకు లక్ష కోట్ల ఆదాయం తగ్గింది. అదెలా అంటే మన దేశంలో ప్రతి యేడాది రక్షా బంధన్‌తో ప్రారంభమైన ఫెస్టివల్ సీజన్ న్యూ ఇయర్ వరకు ఇలా ఐదు నెలల పాటు కొనసాగుతోంది. ఈ సమయంలో వ్యాపారస్థులు, ఎగుమతిదారులు పండుగ సమయాల్లో ప్రజలకు అవసరమయ్యే నిత్యావసర వస్తువుల్ని చైనా నుంచి భారత్‌కు తెస్తుంటారు. ఆ మొత్తం విలువ సుమారు రూ.80 వేల కోట్లు. అయితే 2020 జూన్ 15న తూర్పు లద్దాఖ్ వద్ద గల్వాన్ నది లోయలో భారత సైనికులు వివిధ అవసరాలకు ఉపయోగిస్తున్న ఓ తాత్కాలిక వంతెనను డ్రాగన్ సైన్యం తొలగించేందుకు ప్రయత్నించింది. ఇది రెండు దేశాల సైనికుల మధ్య హింసాత్మక ఘర్షణకు దారితీసింది. నాటి ఘటనలో భారత్‌కు చెందిన 20 మంది సైనికులు అమరులయ్యారు. అప్పటికి వంతెనపై ఉన్న కనీసం 38 మంది చైనా సైనికులను చైనా కోల్పోయింది. ఈ హింసాత్మక ఘటన తర్వాత భారత్, చైనాను అన్ని విధాలుగా నిలువరించే ప్రయత్నాలు ప్రారంభించింది. అప్పుడే ప్రధాని మోడీ 'వోకల్ ఫర్ లోకల్' పేరుతో ప్రజలు దేశీయ ఉత్పత్తులకు మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. అలా దేశంలోచైనా ఉత్పత్తులపై మొదలైన బాయ్‌కాట్ ఉద్యమం ప్రతి సంవత్సరం చైనాను కోలుకోలేని దెబ్బతీస్తుంది. ఫలితంగా ఈ యేడాదిలో దీపావళి వరకు జరిగిన పండుగల్లో దేశవ్యాప్తంగా రికార్డు స్థాయిలో రూ.3.75 లక్షల కోట్ల విలువైన వ్యాపార లావాదేవీలు జరిగాయని వ్యాపార సంస్థల సంఘం కాన్ఫిడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ట్రేడర్స్ (సిఎఐటి) పేర్కొంది. నవంబరు 14 నుంచి ప్రారంభమయ్యే గోవర్ధన్ పూజ, భాయా దూజ్, నవంబరు 19 ఛాత్ పూజ, నవంబర్ 24న జరిగే తులసీ వివాహ్ వంటి పర్వదినాల నేపథ్యంలో మరో రూ.50 వేల కోట్ల విలువైన వ్యాపారం జరిగే అవకాశం ఉందని కెయిట్ సెక్రటరీ జనరల్ ప్రవీణ్ ఖండేల్వాల్ తెలిపారు. ఇక నాలుగు రోజుల పాటు జరిగిన దీపావళి ఫెస్టివల్ సీజన్‌లో దేశవ్యాప్తంగా స్థానిక ఉత్పత్తుల అమ్మకాలతో చైనాకు రూ.లక్ష కోట్ల ఆదాయం తగ్గిందని వెల్లడించారు. 'ఇంతకు ముందు దేశవ్యాప్తంగా దీపావళి సందర్భంగా దాదాపు 70 శాతం చైనా ఉత్పత్తులే అమ్ముడయ్యేవి. కానీ ప్రధాని నరేంద్ర మోడీ అభ్యర్థన మేరకు వ్యాపారులు స్థానిక ఉత్పత్తులపై విక్రయించారు.



# ఐపిఒకు 'ఐఆర్ఇడిఎ'




న్యూఢిల్లీ, నవంబరు 14: ప్రభుత్వ రంగ 'ఇండియన్ రెన్యువబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ ఏజెన్సీ' ఐపిఒ నవంబర్ 21, ప్రారంభం కానుంది. నవంబరు 23న ముగుస్తుంది. ఒక్కో షేరు ధరల శ్రేణిని కంపెనీ రూ.30-32గా నిర్ణయించింది. గరిష్ట ధర వద్ద రూ.2,150 కోట్లు సమీకరించాలని సంస్థ లక్ష్యంగా పెట్టుకుంది. యాంకర్ ఇన్వెస్టర్లకు నవంబరు 20న ఐపిఒ ప్రారంభమవుతుంది. గత యేడాది మే నెలలో ఎల్ఐసి ఐపిఒకి వచ్చిన విషయం విదితమే. ఆ తర్వాత పబ్లిక్ ఇష్యూకు వస్తున్న ప్రభుత్వ రంగ సంస్థ ఐఆర్ఇడిఎనే. కొత్తగా 40.31 కోట్ల షేర్లను జారీచేస్తోంది. దీంతో రూ.1,290 కోట్ల సమీకరణ జరగనుంది. మరో రూ.860 కోట్లు విలువ చేసే 26.88 కోట్ల షేర్లను 'ఆఫర్ ఫర్ సేల్' కింద అందుబాటులో ఉంచనుంది. ఐపిఒ ద్వారా సమీకరించిన నిధులను కంపెనీ భవిష్యత్ మూలధన అవసరాలు, రుణ మంజూరుకు వినియోగించనుంది. ఇష్యూలో అందుబాటులో ఉన్న షేర్లలో దాదాపు సగం 'అర్హత గల సంస్థాగత ఇన్వెస్టర్ల'కు కేటాయించారు. మరో 35 శాతం రిటైల్ ఇన్వెస్టర్లు, 15శాతం 'సంస్థాగతయేతర ఇన్వెస్టర్ల'కు రిజర్వ్ చేశారు. ఇన్వెస్టర్లు కనీసం 460 షేర్లకు బిడ్లు దాఖలు చేయాల్సి ఉంటుంది. ఈ లెక్కన గరిష్ట ధర వద్ద కనీసం రూ.14,720 పెట్టుబడిగా పెట్టాలి. ఐఆర్ఇడిఎ నూతన, పునరుత్పాదక ఇంధన మంత్రిత్వ శాఖ కింద పనిచేస్తున్న మినీరత్న కంపెనీ. వివిధ దశల్లో ఉన్న పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులకు ఈ సంస్థ ఆర్థిక సహకారం అందచేస్తుంటుంది. ఈ క్రమంలో అనేక ఫండ్, నాన్-ఫండ్ ఆధారిత ఫైనాన్షియల్ ప్రోడక్ట్‌లను అందిస్తోంది. బిఒబి కేపిటల్ మార్కెట్స్, ఎస్‌బిఐ కేపిటల్ మార్కెట్స్, ఐడిబిఐ కేపిటల్ మార్కెట్స్ అండ్ సెక్యూరిటీస్ ఈ ఐపిఒకి బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నాయి.

# 2 దశాబ్దాల తర్వాత టాటా ఐపిఒ

న్యూఢిల్లీ, నవంబరు 14: టాటా గ్రూప్ నుంచి చాలా రోజుల తర్వాత ఐపిఒ వస్తోంది. ఇన్వెస్టర్లు ఎంతగానో ఎదురుచూస్తున్న టాటా టెక్నాలజీస్ ఐపిఒ నవంబరు 22న ప్రారంభం కాబోతోంది. నవంబరు 24తో సబ్‌స్క్రిప్షన్ ముగియనుంది. టాటా గ్రూప్ నుంచి చివరిగా టిసిఎస్ ఐపిఒకు వచ్చింది. మళ్లీ దాదాపు 2 దశాబ్దాల తర్వాత టాటా గ్రూప్ నుంచి వస్తున్న ఐపిఒ ఇదే కావడం విశేషం. దీంతో ఇన్వెస్టర్లలో ఆసక్తి నెలకొంది. టాటా మోటార్స్‌కు చెందిన టాటా టెక్నాలజీస్ ఇంజినీరింగ్, ప్రొడక్ట్ డెవలప్‌మెంట్ డిజిటల్ సర్వీసెస్ సంస్థ. టాటా మోటార్స్, జాగ్వార్ ల్యాండ్‌రోవర్ సహా టాటా గ్రూప్‌లోని ఇతర సంస్థలకు ఇది ప్రధానంగా సేవలందిస్తోంది. అలాగే ఇతర ప్రైవేట్ ఈక్విటీ సంస్థలైన ఆల్ఫా టిసి హోల్డింగ్ 2.4శాతం, టాటాకేపిటల్ గ్రోత్ ఫండ్ 1.2శాతం చొప్పున తమ వాటాలను విక్రయించనున్నాయి. ఐపిఒలో భాగంగా టాటా టెక్నాలజీస్, టాటా మోటార్స్ ఉద్యోగులకు 10శాతం షేర్లను రిజర్వ్ చేశారు. టాటా టెక్నాలజీస్ ఐపిఒకు జెఎం ఫైనాన్షియల్ లిమిటెడ్, సిటీ గ్రూప్ గ్లోబల్ మార్కెట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, బోఫా సెక్యూరిటీస్ ఇండియా లిమిటెడ్ బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా వ్యవహరించనున్నాయి. అయితే ఐపిఒ సైజ్, ధరల శ్రేణి వంటి వివరాలను ఇంకా తెలియరాలేదు.




## టాటా స్టీల్‌లో 800 ఉద్యోగులకు ఉద్వాసన

క్రమంగా కర్బనరహిత తయారీ విధానాలను అమలు చేస్తున్న టాటా స్టీల్ కీలక నిర్ణయం తీసుకుంది. నెదర్లాండ్స్‌లోని తమ కంపెనీ విభాగంలో దాదాపు 800 మంది ఉద్యోగులను తొలగిస్తున్నట్లు ప్రకటించింది. మరింత సుస్థిర తయారీ విధానాలను అవలంబిస్తున్న నేపథ్యంలో కంపెనీ లాభదాయకతను పెంచేందుకుగానూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. ప్రస్తుతం నెదర్లాండ్స్ టాటా స్టీల్ విభాగంలో 9,200 మంది పనిచేస్తున్నారు. ఇప్పటికే పలు వ్యయ నియంత్రణ చర్యలను చేపట్టినట్లు కంపెనీ తెలిపింది. అయినా మరిన్ని చర్యలను తీసుకోక తప్పడం లేదని పేర్కొంది. తాజాగా తొలగిస్తున్న వారిలో ఎక్కువ మంది మేనేజర్ స్థాయి, సపోర్ట్ స్టాఫ్ ఉన్నారని వెల్లడించింది. మరోవైపు కంపెనీని కర్బనరహితంగా మార్చడంలో భాగంగా రానున్న రోజుల్లో భారీఎత్తున పెట్టుబడులు పెట్టనున్నట్లు తెలిపింది. నెదర్లాండ్స్‌లో వెలువడుతున్న మొత్తం కార్బన్‌డయాక్సైడ్ ఉద్గారాల్లో ఏడు శాతం టాటా స్టీల్‌దేనని అంచనా. ఈ నేపథ్యంలో బొగ్గు, ఇనుప ఖనిజం ఆధారంగా జరుగుతున్న ఉత్పత్తిని రానున్న రోజుల్లో లోహాల తుక్కు, హైడ్రోజన్‌తో రీప్లేస్ చేస్తామని కంపెనీ తెలిపింది. 2030 నాటికి కొత్త తయారీ విధానాలను అమలు చేస్తామని ప్రకటించింది.

# కేంద్ర మంత్రికి మస్క్ క్షమాపణలు

కాలిఫోర్నియా, నవంబరు 14: విద్యుత్ కార్ల తయారీ దిగ్గజం టెస్లా ప్లాంట్‌ను కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ సందర్శించారు. మంగళవారం కాలిఫోర్నియాలోని ఫ్రెమోంట్‌లో ఉన్న ఈ కేంద్రంలో విద్యుత్ కార్ల తయారీని పరిశీలించారు. ఈ సందర్భన గురించి ఆయన ట్విట్టరర్ వేదికగా వెల్లడించారు. అయితే ఆ సమయంలో టెస్లా అధినేత ఎలాన్ మస్క్ మంత్రి వెంట కనిపించలేదు. దీనిపై గోయల్‌కు మస్క్ క్షమాపణలు తెలియచేశారు. 'ఫ్రెమోంట్‌లోని టెస్లా తయారీ కేంద్రాన్ని సందర్శించాపను. ఈ కేంద్రంలో సీనియర్ హోదాలో పనిచేస్తోన్న భారత ఇంజినీర్లు, ఆర్థిక నిపుణులను చూడడం చాలా ఆనందాన్ని కలిగించింది. టెస్లా అద్భుత ప్రయాణంలో వారు అందిస్తోన్న సహకారం అమోఘం. టెస్లా సప్లయ్ చైన్‌లో భారత్ నుంచి విడి పరికరాల సరఫరాకు ప్రాముఖ్యత పెరుగుతుండడం గర్వంగా ఉంది. ఈ పర్యటనలో మస్క్‌ను మిస్ అవుతున్నాను. ఆయన త్వరగా కోలుకోవాలి' అని తన పర్యటన చిత్రాలను పీయూష్ గోయల్ పోస్టు చేశారు. మంత్రి ట్వీట్‌పై మస్క్ నుంచి స్పందన వచ్చింది. 'మీరు టెస్లాను సందర్శించడం మాకు గొప్ప గౌరవం. ఈ రోజు కాలిఫోర్నియాలకు రాలేకపోయినందుకు క్షమాపణలు తెలియచేస్తున్నాను. త్వరలో మీతో భేటీకి ఎదురుచూస్తున్నాను' అని ఈ టెక్ దిగ్గజం సోషల్ మీడియాలో రాసుకొచ్చారు.



# వాణిజ్యం

# ఒబెరాయ్ గ్రూప్ ఛైర్మన్ పిఆర్ఎస్ ఒబెరాయ్ ఇకలేరు

న్యూఢిల్లీ, నవంబరు 14: భారత ఆతిథ్య రంగ అభివృద్ధికి విశేష కృషి చేసిన ఒబెరాయ్ గ్రూప్ ఛైర్మన్ పృథ్వీ రాజ్ సింగ్ ఒబెరాయ్ ఇకలేరు. మంగళవారం ఉదయం ఆయన తుదిశ్వాస విడిచినట్లు కంపెనీ ఓ ప్రకటనలో తెలిపింది. హాస్పిటాలిటీ పరిశ్రమలో ఒబెరాయ్ సాధించిన కీర్తి సరిహద్దులను దాటిందని పేర్కొంది. ఆయన సేవలు ఈ రంగంలో చెరగని ముద్ర వేశాయని కొనియాడింది. భారత పర్యాటకం, ఆతిథ్య రంగ అభివృద్ధికి పిఆర్ఎస్ ఒబెరాయ్ చేసిన కృషికి గానూ ప్రభుత్వం ఆయనను పద్మ విభూషణ్‌తో సత్కరించింది. ఆయన ఐఎల్‌టిఎం జీవిత సాఫల్య పురస్కారాన్ని కూడా అందుకున్నారు. యుఎస్ఎ హోటల్స్ మ్యాగజైన్ 'కార్పొరేట్ హోటలియర్ ఆఫ్ ది వరల్డ్' అవార్డుతో గౌరవించింది. బెర్లిన్‌లో జరిగిన ఇంటర్నేషనల్ హోటల్స్ ఇన్వెస్ట్‌మెంట్ ఫోరంలోనూ జీవిత సాఫల్య పురస్కారాన్ని అందుకున్నారు. వీటితో పాటు వివిధ వ్యాపార, వాణిజ్య సంస్థలు ఆయనను పలు సత్కారాలతో గౌరవించాయి. రాబోయే రోజుల్లో ఆయనకు గుర్తుగా పలు కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఒబెరాయ్ గ్రూప్ వెల్లడించింది. వాటి వివరాలను త్వరలో ప్రకటిస్తామని పేర్కొంది. ఢిల్లీలోని కాప్సహేడా ప్రాంతంలో ఉన్న భగవంతి ఒబెరాయ్ ఛారిటబుల్ ట్రస్ట్‌కు చెందిన ఒబెరాయ్ ఫామ్‌లో ఆయన అంతిమ సంస్కారాలు నిర్వహిస్తామని వెల్లడించింది. 1929లో ఢిల్లీలో జన్మించిన పిఆర్ఎస్ ఒబెరాయ్ బికీ పేరుతో బాగా ప్రసిద్ధి. ఆయన తండ్రి ఒబెరాయ్ గ్రూప్ వ్యవస్థాపకుడు దివంగత రాయ్ బహదూర్ ఎంఎస్ ఒబెరాయ్. ఇఐహెచ్ లిమిటెడ్‌కు పిఆర్ఎస్ ఒబెరాయ్ సుదీర్ఘకాలం ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గా వ్యవహరించారు. ఆయన హయాంలోనే ఈ సంస్థ ఓ వెలుగు వెలిగింది.



# థ్రెడ్స్‌లో రెండు కొత్త అప్‌డేట్లు!

వాషింగ్టన్, నవంబరు 14: బిలియనీర్ ఎలాన్ మస్క్‌కు చెందిన సామాజిక మాధ్యమ దిగ్గజం 'ఎక్స్'కు పోటీగా మెటా తీసుకొచ్చిన థ్రెడ్స్ తక్కువ సమయంలోనే ఎంతో ఆదరణ పొందింది. ఇన్‌స్టాగ్రామ్ అనుసంధానంతో పనిచేసే ఈ యాప్ ఇంకా ప్రాథమిక దశలోనే ఉంది. ఇంకా చాలా ఫీచన్లను ప్రవేశపెట్టాల్సి ఉంది. తాజాగా ఇన్‌స్టాగ్రామ్ హెడ్ ఆడమ్ మోస్సేరి, థ్రెడ్స్‌కు సంబంధించిన రెండు కీలక అప్‌డేట్లను వెల్లడించారు. జులైలో అందుబాటులోకి వచ్చిన థ్రెడ్స్‌లోకొన్ని ఫీచర్ల విషయంలో యూజర్లు తొలి నుంచీ అసంతృప్తి వ్యక్తం చేస్తూ వస్తున్నారు. ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్‌ను డిలీట్ చేయ కుండా థ్రెడ్స్ ప్రొఫైల్‌ను తొలగించలేకపోవడం అందులో ఒకటి. అయితే తాత్కాలికంగా డీయాక్టివేట్ చేసే ఆప్షన్‌ను మాత్రం ఇచ్చారు. తాజాగా దీనిలో మార్పులు చేసినట్లు ఆడమ్ వెల్లడించారు. ఇకపై థ్రెడ్స్ ప్రొఫైల్‌ను డిలీట్ చేయాలంటే దానితో అనుసంధానమై ఉన్న ఇన్‌స్టా అకౌంట్‌ను తొలగించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. సెట్టింగ్స్‌లోకి వెళ్లి అకౌంట్‌ను సెలెక్ట్ చేసుకుంటే డిలీట్ లేదా డీయాక్టివేట్ ఆప్షన్లు కనిపిస్తాయని వెల్లడించారు. థ్రెడ్స్ పోస్టులను ఎవరు చూడాలో నియంత్రించుకునే అవకాశం ఇవ్వడం తాజాగా వచ్చిన రెండో అప్‌డేట్. ప్రస్తుతం థ్రెడ్స్‌లో చేసే పోస్టులు మెటాకు చెందిన ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ ఫీడ్‌లలోనూ కనిపిస్తాయి. తమ కొత్త ప్లాట్‌ఫ్లామ్‌పై ఎంగేజ్‌మెంట్‌లను పెంచడం కోసమే మెటా ఇలా చేసింది. అయితే దీనిపై యూజర్ల నుంచి నెగెటివ్ ఫీడ్‌బ్యాక్ వచ్చింది. తమ పోస్టులు ఎక్కడ కనిపించాలో నిర్ణయించుకునే ప్రైవసీ తమకు ఉండాలని చాలా మంది అభిప్రాయ పడ్డారు.







# నేడే కీలక సమరం

## భారత్, న్యూజిలాండ్ మధ్య తొలి సెమీ ఫైనల్

### సెమీ, ఫైనల్ మ్యాచ్‌లకు రిజర్వ్ కేటాయింపు

హైదరాబాద్, నవంబరు 14, ప్రభాతవార్త: వన్డే ప్రపంచ కప్ మ్యాచ్ సెమీ ఫైనల్‌కు రంగం సిద్ధమైంది. తొలి సెమీఫైనల్ ఈ నెల 15వ తేదీన భారత్, న్యూజిలాండ్ మధ్య జరుగనుంది. అలాగే ఈ నెల 16వ తేదీన జరిగే రెండో సెమీఫైనల్‌లో దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా జట్లు తలపడనున్నాయి. ఇక ఫైనల్ మ్యాచ్ అహ్మదాబాద్ వేదికగా ఈ నెల 19వ తేదీన జరగనుంది. వన్డే వరల్డ్ కప్‌లో అజయంగా దూసుకెళుతున్న భారత క్రికెట్ జట్టు ఇక కీలక సమరానికి సన్నద్ధమైంది. లీగ్ దశలో 9కి 9 మ్యాచ్‌లు గెలిచిన రోహిత్ నేతృత్వంలోని భారత్ సేన బుధవారం న్యూజిలాండ్‌తో అమీతుమీ తేల్చుకోనుంది. ఫైనల్ బెర్తుపై కన్నేసిన భారత్ ముంబైలోని వాఖండే స్టేడియంలో మధ్యాహ్నం జరిగే తొలి సెమీ ఫైనల్లోన కివీస్‌ను మరోసారి ఓడించాలనే పట్టుదలతో ఉంది. 2019 ఎడిషన్ సెమీస్‌లో పరాభవానికి ప్రతీకారంగా కివీస్‌ను ఇంటికి పంపాలని రోహిత్ సేన పట్టుదలతో ఉంది. భారీ అంచనాలతో సాగే సెమీస్ ఫైట్‌ను చూసేందుకు విశిష్ట అతిథిగా ఇంగ్లండ్ మాజీ ఫుట్‌బాలర్ డేవిడ్ బెక్‌హామ్ రానున్నాడు. యూనిసెఫ్ గుడ్‌విల్ అంబాసిడర్‌గా ఉన్న బక్‌హామ్ మూడు రోజుల పర్యటనలో భాగంగా భారత్‌కు రానున్నాడు. స్వతహాగా ఫుట్‌బాలర్ అయిన బెక్‌హామ్‌కు క్రికెట్ అంటే ఇష్టం. పైగా వరల్డ్ కప్ మెగా టోర్నీని బాగా ఫాలో అవుతున్నాడు. కాగా క్రికెట్ అభిమానులకు ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ శుభవార్త చెప్పింది. వరల్డ్ కప్ సెమీ ఫైనల్, ఫైనల్ మ్యాచ్‌లకు రిజర్వ్ డేని ఏర్పాటు చేసింది. షెడ్యూల్ ప్రకారం మ్యాచ్‌లు జరగకపోయినట్లయితే మరుసటి రోజు రిజర్వ్ డే న జరగనుంది. ఈ లెక్కన సెమీ ఫైనల్ లేదా ఫైనల్ మ్యాచ్ ఒక్క రోజులో పూర్తికాకపోయినట్లయితే మళ్లీ మరుసటి రోజు తొలి రోజు ఆగిపోయిన చోటు నుంచే ఆటను కొనసాగిస్తారు. రిజర్వ్ రోజున కూడా సెమీ ఫైనల్స్ పూర్తి కాకపోయినట్లయితే పాయింట్ల పట్టికలో అగ్ర స్థానంలో ఉన్న జట్టు ఫైనల్‌కు చేరుకుంటుంది. అంటే భారత్, న్యూజిలాండ్ సెమీ ఫైనల్ వర్షం కారణంగా రద్దయినట్లయితే భారత జట్టు ఫైనల్‌కు చేరుకుంటుంది. ఎందుకంటే పాయింట్ల పట్టికలో భారత్ మొదటి స్థానంలో నిలవడంతో ఇది ఫైనల్‌కు చేరుకుంటుంది. అదేవిధంగా దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా మధ్య జరిగే సెమీ ఫైనల్ వాష్ అవుట్ అయితే పాయింట్ల పట్టికలో నంబర్ టులో ఉన్న దక్షిణాఫ్రజకా ఫైనల్‌కు చేరుకుంటుంది. అయితే ఫైనల్ మ్యాచ్‌లో పాయింట్ల పట్టిక ఆధారంగా విజేతను నిర్ణయించడం జరగదు. ఈ నెల 19న అహ్మదాబాద్‌లో జరిగే ఫైనల్ మ్యాచ్ రోజున వర్షం పడినట్లయితే రిజర్వ్ డే ప్రకారం మరుసటి రోజు 20వ తేదీన మ్యాచ్ జరగుతుంది. ఈ రిజర్వ్ రోజున కూడా అంతరాయం ఏర్పడి ఫలితం రాకపోయినట్లయితే ఫైనల్‌లో తలపడే రెండు జట్లూ వరల్డ్ కప్ ట్రోఫీని పంచుకుంటాయి.

## భారత్, న్యూజిలాండ్ సెమీస్‌కు అంపైర్ల ఎంపిక

హైదరాబాద్, నవంబరు 14, ప్రభాతవార్త: వన్డే వరల్డ్ కప్‌లో సెమీ ఫైనల్స్ సమరానికి రంగం సిద్ధమైంది. ఈ మెగా టోర్నీ తొలి సెమీ ఫైనల్లో ఈ నెల 15వ తేదీన ముంబై వేదికగా భారత్, న్యూజిలాండ్ తాడోపేడో తేల్చుకోనున్నాయి. అనంతరం ఈడెన్ గార్డెన్స్ వేదికగా ఈ నెల 16వ తేదీన రెండో సెమీ ఫైనల్లో దక్షి మామాణాఫ్రికా, ఆస్ట్రేలియా జట్లు తలపడనున్నాయి. ఈ సెమీ ఫైనల్స్ పోరుకు అంపైర్ల జాబితాను అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ ప్రకటించింది. భారత్, న్యూజిలాండ్ మధ్య జరగనున్న తొలి సెమీ ఫైనల్‌కు ఆన్ ఫీల్డ్ అంపైర్‌లుగా ఇంగ్లండ్‌కు చెందిన రిచర్డ్ ఇల్లింగ్ వర్త్, ఆస్ట్రేలియాకు చెందిన రాడ్ టక్కర్ వ్యవహరించనున్నారు. అదేవిధంగా థర్డ్ అంపైర్‌గా జోయెల్ విల్సన్, ఫోర్త్ అంపైర్‌గా అడ్రియన్ హోల్డ్‌స్టాక్ విధులను నిర్వర్తించనున్నారు. మ్యాచ్ రిఫరీగా ఆండీ పైక్రాఫ్ట్‌ని నియమించింది.

కాగా ఈ మ్యాచ్‌రాడ్ టక్కర్‌కు అంపైర్‌గా 100 అంతర్జాతీయ మ్యాచ్ కావడం విశేషం. మరోవైపు వన్డే ప్రపంచ కప్-2019లో భారత్, న్యూజిలాండ్ మధ్య జరిగిన సెమీ ఫైనల్లో కూడా రిచర్డ్ ఇల్లింగ్‌వర్త్ ఫీల్డ్ అంపైర్‌గా వ్యవహరించాడు. ఆ మ్యాచ్‌లో కివీస్ చేతిలో భారత్ ఓటమి పాలైంది. ఇక ఆసీస్, దక్షిణాఫ్రికా మధ్య జరగనున్న రెండో సెమీ ఫైనల్‌కు రిచర్డ్ కెటిల్‌బరో, నితిన్ మీనన్ ఫీల్డ్ అంపైర్‌లుగా ఎంపికయ్యారు. థర్డ్ అంపైర్‌గా క్రిస్ గఫానీ, ఫోర్త్ అంపైర్‌గా మైఖేల్ గోఫ్ వ్యవహరించనున్నారు. అలాగే మ్యాచ్ రిఫరీగా జావగల్ శ్రీనాథ్ ఉండనున్నారు.

## వరల్డ్ కప్ తర్వాత ఆస్ట్రేలియాతో భారత్ టీ 20 సీరీస్

హైదరాబాద్, నవంబరు 14, ప్రభాతవార్త: వన్డే వరల్డ్ కప్ తర్వాత భారత్ టీ 20 సీరీస్‌లో పాల్గొనబోతోంది. వరల్డ్ కప్ తర్వాత మూడు రోజుల విరామం తదుపరి ఆస్ట్రేలియాను ఢీ కొట్టనుంది. ఈ రెండు జట్ల మధ్యన 5 మ్యాచ్‌ల టీ 20 సీరీస్ జరగనుంది. మొదటి మ్యాచ్ నవంబరు 23వ తేదీన విశాఖపట్నం వేదికగా జరుగుతుంది. రెండవ మ్యాచ్ ఈ నెల 26న త్రివేంద్రంలోను, 28న మూడవ మ్యాచ్ గౌహతిలో ఆడనున్నారు. ఇక మిగిలిన ఆఖరి రెండు మ్యాచ్‌లను వరుసగా డిసెంబరు 1వ తేదీన నాగపూర్‌లోను, 3వ తేదీన హైదరాబాద్ వేదికగా జరిపేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే ఈ మ్యాచ్‌లకు భారత్, ఆ స్ట్రేలియా నుండి కీలక ప్లేయర్లు పాల్గోవడం లేదు.






Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14